ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
fb.com/vaartha

ప్రైవేటు రాకెట్ 'అగ్నిబాణ్' ప్రయోగం మళ్లీ వాయిదా 9లో

రిజర్వేషన్లపై 50% పరిమితులు ఎత్తేస్తాం: రాహుల్

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

29-5-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 119 పేజీలు: 12 వెల: 6.50

# జూన్ 6 దాకా పిన్నెల్లిపై చర్యలు చేపట్టొద్దు



## ముందస్తు బెయిలుపై హైకోర్టు తీర్పువెల్లడి

### కౌంటింగ్ కేంద్రానికి ఆయన వెళ్లొచ్చు

**విజయవాడ, మే28,ప్రభాతవార్తప్రతినిధి:** మాచర్ల ఎమ్మెల్యే వైకాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి పిన్నెల్లి రామ కృష్ణారెడ్డి దాఖలు చేసిన హత్యాయత్నం కేసుతో సహా మరో కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్‌లపై ఏపీ హైకోర్టు మంగళవారం తీర్పు వెల్లడించింది. జూన్ 6వ తేది వరకు పిన్నెల్లిపై ఎలాంటి చర్యలు చేపట్టొద్దని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. అంతేకాకుండా ఆయన కౌంటింగ్‌కు వెళ్ళేందుకు అనుమతించింది .ఈవీఎం ధ్వంసం కేసులో జూన్ 6వరకు పిన్నెల్లిని అరెస్ట్ చేయొద్దంటూ ఇప్పటికే హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. మాచర్ల హింసలో పోలీసులు నమోదు చేసిన ఇతర కేసుల్లో ఆ తేది వరకు చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది తదుపరి విచారణను జూన్ 6వరకు వాయిదా వేసింది. ఈ కేసులో నిన్న తీర్పురిజర్వు చేసింది. మంగళవారం తీర్పును వెలువరించింది. ఈ కేసుపై నిన్న హైకోర్టులో కీలకంగానే వాదనలు >>2

# పల్నాడు కౌంటింగ్ కీలకం!

## ఏర్పాట్లు పరిశీలించిన సిఇఒ మీనా, డిజిపి హరీష్ గుప్తా

### ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పూర్తిస్థాయి బందోబస్తు

### మూడంచెల భద్రత, భారీగా సిసి కెమెరాలు

### శాంతి భద్రతలను సమీక్షించిన సిఇఒ, డిజిపి



మంగళవారం నరసరావుపేటలో కౌంటింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న సిఇఒ మీనా, డిపిజి గుప్తా తదితరులు

**నరసరావుపేట, మే 28 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాకు సంబంధించి జరగనున్న ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లును రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా, డిజిపి హరిష్ కుమార్ గుప్తా మంగళవారం పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రాలను సందర్శించి వారు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. తొలుత స్దానిక కలెక్టరేట్‌లో జిల్లా ఎన్నికల అధికారులతో సమీక్ష నిర్వహించారు. వారు మాట్లాడుతూ పల్నాడు వంటి సమస్యాత్మక జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పూర్తి స్దాయిలో బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఈసీ ఐ నిబంధనల మేరకు ఓట్ల లెక్కింపునకు చేసిన ఏర్పాట్ల పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేసారు. లెకి ్కంపు అధికారులు, సిబ్బందికి నాణ్యమైన శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లత్కర్ వివరించారు. అదే విధంగా భద్రతా ఏర్పాట్లను ఎస్‌పి మల్లిక గార్గ్ సమావేశంలో వివరించారు. ఎంపీ స్దానంతో పాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి జూన్4న చేపట్టనున్న కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రతా ఏర్పాట్లు వారు పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రంలో అంతర్గత మూవ్‌మెంట్‌ను నియంత్రించాలని, సిసి కెమెరాలకు సంబంధించి కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా సూచించారు. డిజిపి హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ జూన్ 3,4,5 తేదిలలో మద్యం అమ్మకాలు నిషేదించటం జరిగిందన్నారు. రాష్ట్రానికి 20 కంపెనీల కేంద్ర బలగాలు కేటాయించారని పేర్కొన్నారు. పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి 18 టేబుల్స్ ఏర్పాటు చేసామన్నారు. >>2



## కన్యాకుమారిలో ప్రధాని ధ్యానం

### 3రోజులు పూర్తిగా ఆధ్యాత్మికం

**న్యూఢిల్లీ, మే 28 :** లోక్‌సభ ఎన్నికల ప్రచారం ముగిసిన వెంటనే ప్రధాని మోడీ తమిళనాడులోని కన్యాకుమారి వెళ్లనున్నారు. జూన్ 1న జరగనున్న ఏడవ, తుది విడత ఎన్నికల ప్రచారానికి మే 30వ తేదీ సాయంత్రంతో గడువు ముగుస్తుంది. ప్రచా రం ముగించుకుని 30న ప్రధాని కన్యా కుమారి చేరుకుంటారు. జూన్ 1 వరకు 3 రోజుల పాటు ఆయన కన్యాకుమారిలోనే ఉంటారు. ఈ పర్యటనలో భాగంగా సము ద్రం ఒడ్డున ఉన్న వివేకానంద రాక్ మోమోరియల్ వద్ద ప్రధాని ధ్యానం చేయనున్నారు. ఇదే స్థలంలో స్వామి వివేకానంద ఒకప్పుడు మూడు రోజులపాటు ధ్యానంచేశారు. ఈ పర్యటనలో ప్రధాని కేవలం అధ్యాత్మిక కార్యక్ర మాలకే సమయం కేటాయించనున్నారు. ఎలాటి రాజకీయ కార్యక్రమాల్లో ఆయన పాల్గొనరు. 2019 లోనూ ఎన్నికల ప్రచారం ముగిసిన తర్వాత కేదార్‌నాథ్‌కు ధ్యానం చేసేందుకు వెళ్లారు.

# అవి ఆస్పత్రులేనా?

### ఆపరేషన్ల పేరిట నయవంచన!

### పెరిగిన బలవంతపు సిజేరియన్లు

### కార్పొరేట్ మెటర్నిటీ ఆస్పత్రులపై వైద్య ఆరోగ్యశాఖ అసహనం

### 112 ఆస్పత్రులకు నోటీసులు

### పలు హాస్పిటల్స్‌లో తనిఖీలు

**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** నిండు గర్భిణీ స్త్రీలకు సుఖఃప్రసవానికి అవకాశం ఉన్నా బెదిరించి సీజెరియన్ ఆపరేషన్లు చేస్తున్న ప్రైవేటు, కార్పోరేట్, ప్రసూతి ఆస్పత్రులపై ఏపీ వైద్య ఆరోగ్యశాఖ తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. అవసరం లేకున్నా ఎందుకు సీజెరియన్లు నిర్వహించారంటూ 104 కార్పోరేట్ ఆస్పత్రులకు, 8 మెటర్నిటీ హస్పిటళ్ళకు నోటీసులు జారీ చేసింది. ఆయా ఆస్పత్రులకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్వయంగా నోటీసులు ఇవ్వడమే కాకుండా ఆకస్మిక తనిఖీలను మంగళవారం నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా కీలకంగా ఎన్టీఆర్ జిల్లా విజయవాడనగరం, గుంటూరు, కృష్ణా జిల్లా, ఏలూరు, కర్నూలు, కడప జిల్లాల్లోను రాజమండ్రి, భీమివరం తదితర ప్రాంతాల్లోని ఆస్పత్రులో వైద్యఆరోగ్యశాఖ అధికారులు తనిఖీలు చేసారు. అవసరం లేకున్నా ఈ ఆస్పత్రుల్లో శస్త్ర చికిత్స ల ద్వారా ప్రసవాలు చేసినట్లు గుర్తించారు, నెలలు నిండిన గర్భిణులకు ఆస్పత్రుల్లో శస్త్ర చికిత్స లేకుండా కాన్పు సునాయాసంగా జరగడానికి అనేక విధానాలు అందుబాటులో ఉన్నాయి. కీలకంగా ప్రభుత్వాస్పత్రుల్లో అయితే పలు ఆధునీక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. అయితే ఎక్కువ మంది గర్భిణీలను కార్పోరేట్ ఆస్పత్రులకు, ప్రత్యేకంగా ఉండే ప్రైవేటు ఆస్పత్రులకు తీసుకుని వెళ్తుంటారు. నిజానికి బిడ్డకు జన్మను ఇవ్వడం అంటే తల్లికి పునర్జన్మతో సమానం, అందుకే నోప్పులు సమయంలో వారు చాలా ఇబ్బంది పడుతుంటారు. కాన్పు విషయంలో వారికి అనేక ఇబ్బందులుంటాయి. ఈ పరిస్ది తులను ఆసరాగా తీసుకుని కార్పోరేట్ ఆస్పత్రులు భారీగా ఫీజులు కోసం శస్త్రచికిత్స (సిజెరియన్) చేస్తున్నారు. గ్రిప్ పెట్టడం, అవసరమైతే పోర్‌సిప్ చేయడం ద్వారా నార్మల్ డెలివరి చేసే అవకాశం ఉన్నా డాక్టర్లు వారిని శస్త్రచికిత్స కు మొగ్గు చూపాలని భయపెడుతుంటారు. డాక్టర్లు ఇలా ఉండే కొందరు బిడ్డ పుట్టిన నక్షత్రం, గ్రహాలు తదితరంశాల ఆధారంగా సాధారణ కాన్పుకు అవకాశం ఉన్నా సిజెరియన్ చేయమని తమకు తాము వైద్యులను కోరుతుంటారు. ఈ సందర్భంలో ఆస్పత్రి స్దాయిని బట్టి సిజెరియన్‌కు రూ.1,50లక్షల నుంచి రూ.2.50 లక్షల వరకు వసూలు చేస్తున్న పరిస్దితులున్నాయి. ఈ విషయాలన్నింటిపైన దృష్టిపెట్టిన వైద్యఆరోగ్యశాఖ ఎందుకు అవపరం లేకున్నా శస్త్ర చికిత్స ల ద్వారా కాన్పులు చేస్తున్నారో తెలపాలంటూ నోటీసులు జారీ చేసింది. దీంతో పలు ఆస్పత్రుల యాజమాన్యాలు ఆందోళనకు గురవుతున్నాయి.



# ఇసి విధానాలు అనుమానాస్పదం

### కొన్ని ఇవిఎంల ధ్వంసంపై నోరుమెదపని ఇసి

### సిఇఒ సైతం బాధ్యతారహితంగా జవాబులు: సజ్జల ఆరోపణ



**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** మాచర్ల నియోజకవర్గంలో ఈవీఎంల వివాదానికి సంబంధించి ఇసి అనుసరిస్తున్న విధానాలు పలు అనుమానాలు కలిగిస్తున్నాయని ఏపీ ప్రభుత్వ సలహదారులు, వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి సంచలన ఆరోపణలు చేసారు. ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ పాల్వాయిగేట్ పోలింగ్ కేంద్రంలో ఈవీఎంల ధ్వంసం వీడియోపై ఎందుకు ఇసి బదులు చెప్పడం లేదన్నారు, వెబ్ కాస్టింగ్ ద్వారా ఇక్కడి ఘటనలను పరిశీలిం చాలంటూనే ఆ వివరాల విషయంలో ఇసి మాట్లాడుతున్న తీరు సందేహస్పదంగా ఉంద న్నారు. వీడియో తాము విచారణ చేస్తుండగా బయటకు వెళ్ళి ఉండవచ్చునని ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ వ్యాఖ్యానించారన్నారు. ఇది పూర్తిగా బాధ్యతారహిత్యం కాదా? అని ప్రశ్నించారు. ఇక్కడ ఈవీఎంను బయట పెట్టిన ఇసి తొమ్మిది చోట్ల ఈవీఎంలు ధ్వంసం చేసారని తెలిపారు, మరి అవి ఎందుకు బయట పెట్టలేదన్నారు. ఇసి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సూచనలతో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందన్నారు. ఆ క్రమంలోనే అన్యాయం జరిగి ఉండవచ్చు కాబట్టి రీపోలింగ్ అడిగా మన్నారు. టీడీపీ ఎందుకు రీపోలింగ్ అడగలే దన్నారు. మా కార్యకర్తలపై జరిగిన దాడులపై ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఎన్నికల కమీషన్ బాబు వైరస్‌తో ఇన్ఫెక్ట్ అయింది. బాధితులకు పార్టీ తరపున అండగా నిలుస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత కచ్చితంగా ఆదుకుంటామన్నారు. వ్యవస్దలను మేనేజ్ చేసేందుకే కేంద్రంలో ఉన్నపార్టీతో చంద్రబాబు >>2

## విజయనగరం జిల్లాలో విషాదం

# గోస్తని నదిలో స్నానానికి వెళ్లి ముగ్గురు యువకులు మృతి

**విజయనగరం, మే 28, ప్రభాతవార్త ప్రతినిధి :** విజయనగరం జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. జిల్లాలోని జామి మండలం జాగరం సమీపంలోని గోస్తనీనది వాటర్ ఫాల్ స్‌లో స్నానానికి దిగిన ముగ్గురు యువకులు నీటిలో మునిగి మృతి చెందారు. ఈ సంఘటన మంగళవారం ఉదయం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయనగరం కంటోన్మెంట్ ప్రాంతానికి చెందిన ముస్లింయువకులు మొత్తం ఆరుగురు మంగళవారం ఉదయం ఎనిమిది గంటలకు వాటర్ ఫాల్స్ లో స్నానానికి దిగారు. నది ప్రవాహం ఎక్కువగా ఉండడంతో వారిలో మహ్మద్ రజాక్ (14), మహ్మద్ షాహిద్‌ఖాన్(17), మహ్మద్ ఆశ్రీఫ (17)తొలుత గల్లంతయారు. పోలీసులు హుటాహుటిన ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలను రప్పించి వారితో గాలించడంతో చివరకు ముగ్గురు మృతదేహాలు లభ్యమయ్యాయి. ఒకే సంఘటనలో ముగ్గురు యువకులు మృతి >>2

# విజయవాడలో కలుషిత నీటి కల్లోలం!

### ముగ్గురు మృతి, పలువురికి తీవ్ర అస్వస్థత

### ఆస్పత్రుల్లో 30 మందికి చికిత్స

**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ మొగల్రాజపురంలో కలుషిత నీటిని తాగి పలువురు అస్వస్దతకు గురయ్యారు. దాదాపు 30మంది ఆస్పత్రి పాలయ్యారు. వాంతులు, విరోచనాలు, తీవ్ర జ్వరాలతో వారు ఇబ్బంది పడుతున్నారు. ముగ్గురు మృత్యువాత పడ్డారు. మొగల్రాజపురంలోని సీఆర్‌నగర్, పటమట వారి వీధి, శివగిరి, సున్నపు బట్టీలు, సమాధుల దగ్గర నివాశితుల్లో ఈ సమస్య అధికంగా ఉంది. కొద్ది రోజులుగా ఈ ప్రాంతానికి వస్తున్న మంచినీరు రంగుమారి ఉంటుంది. ఈ విషయాన్ని గమనించి నగర పాలక సంస్ద ప్రజారోగ్యశాఖాధికారులు ఫిర్యాదు చేసారు. అయితే వారు స్పందించకపోవడం నీటి సరఫరా యధావిధిగా కొనసాగింది. ఈ క్రమంలో సీఆర్‌నగర్‌కు చెందిన ఇందిర అనే మహిళ ఉన్నల్లుండి వాంతులు, విరోచనాల సమస్య గురైంది. ఆమె ఆస్పత్రికి తరలించినా ఫలితం లేకపోయింది. ఆమె మరణంతో జనం ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. ప్రతి వీధిలో ఈ సమస్య మంచినీటి కుళాయిపై ఆధారపడిన వారి ఇళ్ళలో చోటు చేసుకుంది. దాదాపు 30మంది ఆస్పత్రి పాలయ్యారు. ఈ తెల్లవారు జామున దుర్గారావు అనే వ్యక్తి మరణించాడు. ఇందిర అనే పేరుతో ఉన్న మరో మహిళా తీవ్ర జ్వరానికి గురై మరణించింది. ఈ క్రమంలో వామపక్షాలకు చెందిన నాయకులు నగర ప్రజారోగ్యశాఖ కార్యాలయం ఎదుట ఆందోళనకు ఉపక్రమించారు. దాంతో ఆ శాఖ సిబ్బంది మొగల్రాజపురం చేరుకుని నీటి శాంపిల్స్ తీసింది. నగర పాలక సంస్ద చీఫ్ మెడికల్ ఆఫీసర్ రత్నావళి ఆధ్వర్యంలో ఏడవ డివిజన్‌లోని ఆయుర్వేద డిస్పెనరీ కేంద్రంగా చికిత్సలు ప్రారంభించారు. జిల్లా వైద్యఆరోగ్యశాఖ వైద్యుల బృందం ప్రత్యేక మొబైల్ వాహనంలో అక్కడి వచ్చి వైద్యసేవలు అందిస్తున్నారు. మొగల్రాజపురంలో మంచినీటి శాంపిల్స్ తీయించామని జిల్లా వైద్య శాఖాధికారి సుహసిని తెలిపారు. కలుషిత నీరు తాగి ముగ్గురు మరణించినట్లు చెప్పడం నిజం కాదన్నారు. ఇదే ప్రాంతానికి చెందిన ఇందిర అనే ఆవిడ వేరే అనారోగ్యకారణాలతో 10రోజుల కితం మరణించారని వివరించారు. దుర్గారావుకు ఇతర ఆరోగ్యసమస్యలున్నాయని, వాటితో దీర్ఘకాలి కంగా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. మరొకరు మరణించినట్లు నివాశితులు చెబుతు న్నారని ఆమె వివరాలు తెలియాల్సి ఉందన్నారు.

## సిఎం జగన్‌పై దాడి కేసు

# నిందితునికి బెయిలు

**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్‌పై 'మేమంతా సిద్ధం' బస్సుయాత్ర సందర్భంలో రాయితో దాడి చేసిన ఘటనలో కీలక నిందితుడు వేముల సతీష్ అలియాస్ సత్తికి విజయవాడ 8వ అదనపు జిల్లా న్యాయస్దానంలో షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. నిందితుడు ప్రతి శని, ఆదివారాల్లో నిందితునిపై కేసు నమోదు చేసిన పోలీసు స్టేషన్‌కు హాజరు కావాల్సి ఉంటుంది. సీఎంపై రాయిదాడి కేసులో నిందితుడు వేముల సతీష్‌దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విజయవాడ 8వ అదనపు జిల్లా న్యాయస్దానంలో నిన్న విచారణ జరిగింది. సతీష్ తరపున న్యాయవాది కోర్టులో వాదనలు విన్పించారు. సతీష్‌ను పోలీసులు అక్రమంగా కేసులో ఇరికించారని కోర్టు దృష్టికి తీసుకువెళ్ళారు. ఈ కేసులో కోర్టు తీర్పును రిజర్వు చేసినట్లు ప్రకటించింది. నిందితుడు సతీష్ మరి కొందరి ప్రోత్సాహంతో గతనెలలో సీఎం జగన్‌పై రాయి విసిరాడని, ఈ దెబ్బకు ఆయనకు కంటికిపైన నుదిటికి నెత్తుటిగాయం తగిలిందని పోలీసులు న్యాయస్దానానికి తమ న్యాయవాది ద్వారా వివరించారు, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ కూడా ఈ దాడిలో గాయపడ్డారని వివరించారు. ఈ కేసు విషయంలో అన్ని సాక్ష్యాధారాలతో నిందితునిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు. ఇరు పక్షాల వాదనలను విన్న అనంతరం తీర్పు రిజర్వుచేసి, నేడు బెయిల్ మంజూరు చేసింది. నింది తునిపై హత్యాయత్నం కేసు నమోదైంది పరి ధిలోనే కోర్టు నిందితునికి పడే శిక్ష, తదితరంశాలను పరిగణనలోకి తీసుకుని బెయిల్ మంజూరు చేసింది.

# అందరి చూపు.. కుప్పం వైపు!



### భారీ మెజార్టీ తథ్యమని తెలుగుదేశం శ్రేణుల అంచనా

### ఓటమి ఖాయమని వైఎస్సార్సీ విస్తృతంగా ప్రచారం

### ఎక్కడ చూసినా ఇదే చర్చ



**చిత్తూరు, మే28 ప్రభాతవార్త:** జాతీయ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గం ప్రస్తుతం అందరి దృష్టి ఆకర్షిస్తోంది. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గంలో మొదటి రెండు రౌండ్ల ఓట్ల లెక్కింపులో తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు వెనుకంజలో వుండటం, 2024 ఎన్నికల్లో ఏకంగా ఇక్కడి నుండి పోటీ చేస్తున్న తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడును ఓడించి తీరుతామని కళాశాల రాజకీయం నుండి ఆయనకు ప్రత్యర్థిగా వుంటున్న జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొనడంతో ఇప్పుడు రాష్ట్ర రాజకీయ నాయకుల మొత్తం చూపు కుప్పం నియోజకవర్గంలో జరిగే ఓట్ల లెక్కింపుపై పడింది. 2024ఎన్నికల్లో కుప్పం నుండిపోటీ చేసిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు విజయం సాధించడంతో పాటు రాష్ట్రంలో తెలుగుదేశం మెజార్టీ స్థానాలు కైవసం చేసుకొని ప్రభుత్వం ఏర్పాటు చేయనుందని జూన్ 9వ తేదీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు అమరావతిలో ప్రమాణ స్వీకారం చేపట్టనున్నారని తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు నిక్కచ్చిగా పేర్కొంటున్నారు. మరోవైపు కుప్పంలో చంద్రబాబు నాయుడు పనైపోయిందని ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడించామని, ప్రస్తుతం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సైతం చంద్రబాబునాయుడును ఓడించి తీరుతామని వైకాపానేతలు స్పష్టం చేస్తున్నారు. 1989 ఎన్నికల నుండి కుప్పంలో పాగా వేసిన తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడును అక్కడ ఓడించడానికి గతంలో కాంగ్రెస్‌పార్టీ పలుమార్లు ప్రయత్నించి విఫలం అయ్యింది. 1989నుండి ఇప్పటి వరకు ఏడు సార్లు ఎన్నికలు జరిగితే ఏడు సార్లు ఇక్కడి నుండి నారా చంద్రబాబునాయుడు భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా ఎన్నికవుతూ వచ్చారు. 2019 ఎన్నికల్లో కుప్పం నుండి పోటీ చేసిన నారా చంద్రబాబు నాయుడు ఓట్ల లెక్కింపులో మొదటి రెండు రౌండ్ల వెనుకబడటంతో కుప్పంపై పక్కాగా దృష్టి సారిస్తే చంద్రబాబునాయుడును ఓడించడం పెద్ద విషయంకాదని అప్పుడే చంద్రబాబునాయుడు కళాశాల రాజకీయాలనుండి ప్రత్యర్థిగా వున్న ప్రస్తుత జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఒక అంచనాకు వచ్చారు. ప్రస్తుతం >>2



మంగళవారం రెమాల్ తుఫాను ప్రభావం తీవ్రం కావడంతో బ్రహ్మపుత్రనదిలో నిలిచిపోయిన పడవలు

# ఎసిబి వలలో 'ఆర్టీవ'

**తెలంగాణ ఉమ్మడి పదిజిల్లాల్లోని చెక్‌పోస్టుల్లో తనిఖీలు**

**పెద్దమొత్తంలో నగదు సీజ్**

**లారీ డ్రైవర్లుగా మారువేషంతో ఆపరేషన్**

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీఏ కార్యాలయాల్లో ఏసీబీ డెకాయ్ ఆపరేషన్ చేపట్టింది. మంగళవారం ఏసీబీ అధికారులు మారువేషాల్లో వెళ్లి తనిఖీలు నిర్వహించారు. లారీ డ్రైవర్లుగా వేషం మార్చుకుని చెక్‌పోస్టుల దగ్గర తనిఖీలు చేపట్టారు. వాహనదారుల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు. ఏక కాలంలో ఉమ్మడి పది జిల్లాల పరిధిలోని చెక్ పోస్టుల్లో తనిఖీలు నిర్వహించారు. నకిలీ ఇన్సూరెన్స్‌లు, ప్రైవేట్ వ్యక్తుల వసూళ్లపై ఫిర్యాదులు అందుతున్న క్రమంలో ఏసీబీ డీఎస్పీ ప్రత్యేక బృందాల ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. హైదరాబాద్‌లోని మలక్‌పేట, పాతబస్తీ బండ్లగూడ, టోలీచౌకి, నాగోల్, అత్తాపూర్, సిద్దిపేట, నల్గొండ జిల్లా కేంద్రంలో ఉన్న ఆర్టీఏ కార్యాలయాలను తనిఖీ చేశారు. ఈ క్రమంలో పోలీసులు దరఖాస్తుదారులను నిలిపివేశారు. మహబూబ్‌నగర్‌లోని ఆర్టీఏ ఆఫీసులో తనిఖీలు నిర్వహించిన అధికారులు ఐదుగురు ఏజెంట్లను అదుపులోకి తీసుకున్నారు. ఖమ్మం జిల్లా అశ్వారావుపేట చెక్ పోస్టు దగ్గర ఏసీబీ అధికారులు సీక్రెట్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ క్రమంలో లారీ డ్రైవర్ల వేషంలో వెళ్లిన ఏసీబీ అధికారులను ఆర్టీఏ చెక్‌పోస్ట్ సిబ్బంది లంచం డిమాండ్ చేశారు. ఒక్కో వాహనం నుంచి అనధికారికంగా వందల రూపాయలు వసూలు చేస్తున్నట్లు గుర్తించారు. ఆర్టీఏ కార్యాలయంలో సిబ్బంది వద్ద అక్రమంగా ఉన్న రూ.35 వేలు స్వాధీనం చేసుకున్నారు. చెక్ పోస్ట్‌లో అనధికారికంగా విధుల్లో ఉన్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. తెలంగాణ ఏపీ సరిహద్దు ప్రధాన చెక్ పోస్ట్ కావడంతో అశ్వారావుపేట చెక్ పోస్ట్ ఎప్పుడూ రద్దీగా ఉంటుంది. వచ్చిన ప్రతీ వాహనం నుంచి ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తున్నట్లుగా ఏసీబీ అధికారులు గుర్తించారు. అలాగే, ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం బోరజ్ చెక్ పోస్ట్ దగ్గర భారీ మొత్తంలో లెక్కల్లో లేని నగదును ఏసీబీ అధికారులు సీజ్ చేశారు. పలువురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం బోరజ్ చెక్ పోస్ట్ దగ్గర భారీ మొత్తంలో లెక్కల్లో లేని నగదును సీజ్ చేశారు. అలాగే, మహబూబాబాద్‌లోని ఆర్టీఏ కార్యాలయంలో ఆర్టీవో గౌస్‌పాషా డ్రైవర్ సుబ్బారావు వద్ద రూ.16,500 నగదు, ఫిట్‌నెస్ పత్రాలు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అలాగే, ఆరుగురు ఏజెంట్లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద రూ.4,500, నూతన లైసెన్స్‌లు, ఫిట్‌నెస్ యంత్రాలు గుర్తించారు. కొండల్లోని ఉద్యోగుల వద్ద కూడా లెక్కలు చూపని నగదు లభ్యమైనట్లు అధికారులు వెల్లడించారు. అలాగే, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని పలు ఆర్టీఏ కార్యాలయాలపై ఆకస్మిక దాడులు నిర్వహించిన ఏసీబీ అధికారులు ఆర్టీఏ ఏజెంట్లను, ఆధికారులను విచారించారు.

# జూన్ 6 దాకా పిన్నెల్లిపై చర్యలు చేపట్టొద్దు

>> సాగాయి. పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై నమోదైనవి తీవ్ర కేసులని, అరెస్ట్ నుంచి రక్షణ కల్పిస్తూ మధ్యంతర ముందస్తు బెయిల్ ఇవ్వొద్దని ఫిర్యాదుదారులు నంబూరి శేషగిరిరావు,.చెరుకూరి నాగశిరోమణి తరపున సీనియర్ న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు ఇంప్లీడ్ పిటిషన్ వేసి హైకోర్టులో వాదనలు వినిపించారు.పిన్నెల్లి పూర్వచరిత్రను పరిగణలోకి తీసుకోవాలన్నారు.పోలింగ్ రోజున అరాచకాలకు పాల్పడ్డారని, అలాంటి వ్యక్తిని లెక్కింపు రోజు కౌంటింగ్ కేంద్రానికి వెళ్లేలా అనుమతించడం శ్రేయస్కరం కాదని కోర్టు దృష్టికి తెచ్చారు. ఈవీఎంను ధ్వంసం చేసిన కేసుకు,ప్రస్తుత కేసులు పూర్తిగా భిన్నమైనవి వివరించారు. బెయిలిస్తే ఆయన సాక్షులను బెదిరించడం, సాక్ష్యాధారాలను తారుమారు చేయడం, నేరపు ఘటనలు పునరావృతం చేస్తారని చెప్పారు. పోలీసుల తరపున పీపీ వై.నాగిరెడ్డి వాదనలు వినిపిస్తూ..ఓట్ల లెక్కింపు రోజున పిన్నెల్లి నేర ఘటనలను పునరావృతం చేసే అవకాశం ఉందన్నారు.ఎన్నికల రోజు ఈవీఎంను ధ్వంసం చేయడమే కాకుండా మరుసటి రోజు అనుచరులతో ర్యాలీ తీసి, ప్రతిపక్ష నేతలను బెదిరించారని గుర్తు చేశారు.పోలీసులను గాయపరిచి తీవ్ర నేరాలకు పాల్పడ్డారన్నారు.,ఇప్పటి వరకు 9 కేసుల్లో పిన్నెల్లి నిందితుడిగా ఉన్నారని వివరించారు. పోలీసుల నిఘాకు అందుబాటులో ఉండకుండా కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించారని చెప్పారు. ఇరువైపుల న్యాయవాదుల వాదనలు ముగిసిన దశలో హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది.ఈ రోజు పిన్నెల్లిపై ఈ నెల 6వ తేదీ వరకు చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది.

# పోస్టల్ బ్యాలట్ లెక్కింపులో సవరణలు నిబంధనలకు విరుద్ధం

**మంత్రి మెరుగు నాగార్జున, మాజీ మంత్రి పేర్నినాని**

**ఇసిని కలిసిన వైఎస్సార్సీ నాయకులు**



**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు విధానంలో ఏపీ సీఈవో జారీ చేసిన మార్గదర్శకాలు ఆశ్చర్యం కలిగించే రీతిలో ఉన్నాయని మంత్రి మేరుగ నాగార్జున, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) వ్యాఖ్యానించారు.ఎన్నికల సంఘం అధికారులను మంగళవారం మంత్రి నాగార్జున,నాని ఇతర వైఎస్సార్ సీపీ ప్రతినిధులు మంగళవారం కలుసుకున్నారు..పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు విషయంలో సీఈవో గైడ్ లైన్స్‌పై పునరాలోచన చేయాలన్నారు.ఈ మేరకు అనుపు సీఈవోకు వినతి పత్రం అందజేసారు.అనంతరం నాగార్జున, నాని మీడియాతో మాట్లాడుతూ అన్ని రాష్ట్రాలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుపై గతంలో నిబంధనలు పంపారన్నారు.ఈ నిబంధనలకు విరుద్ధంగా ఏపీ ఇసి విధానాలు ఉన్నాయన్నారు.బ్యాలెట్‌పై గెజిటెడ్ అధికారి అటెస్ట్ చేసిన తరువాత కచ్చితంగా స్టాంప్/ సీల్ వేయాలని గతంలో చెప్పారన్నారు.స్టాంప్ లేకపోయినా,చేతితో రాసినా ఆమోదించాలని గతంలో ఆదేశించారని తెలిపారన్నారు. ఇప్పుడేమో కొత్తగా స్టాంప్ వేయకపోయినా, చేతితో రాయకపోయినా సర్వే ఆమోదించాలని అన్నారని చెప్పారు. ఏ రాష్ట్రంలోను లేని నిబంధన ఇక్కడ ఎందుకు తీసుకుని వచ్చారని ప్రశ్నించారు. ఏ రాష్ట్రంలోను లేని నిబంధన ఇక్కడ ఎందుకు తీసుకొచ్చారని పేర్ని నాని అడిగారు.ఇసి నిబంధనలు వలన ఓటు రహస్యం ఉండదని చెప్పారు.ఒక వేళ కౌంటింగ్ ఏజెంట్లు అభ్యంతరం తెలిపితే ఘర్షణలకు దారి తీస్తుందని తెలిపారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ఎన్నికల వేళ అలజడులు సృష్టించారని చెప్పారు.పేదలపై టీడీపీ నేతలు దాడులు చేస్తే ఎన్నికల కమీషన్,టీడీపీ నేతలు చర్యలు తీసుకోలేదన్నారు.పోస్టల్ బ్యాలెటు లెక్కింపు విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనలకు విరుద్ధంగా సీఈవో ఆదేశాలు ఇవ్వడం ఏంటని నిలదీసారు.వెంటనే ఆ నిబంధనలను ఉపసంహరించుకోవాలన్నారు.



మంగళవారం నరసరావుపేట కలెక్టరేట్‌లో కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్షిస్తున్న సిఇఒ మీనా, డిజిపి హరీష్ కుమార్ గుప్తా

# పల్నాడు కౌంటింగ్ కీలకం!

>> కౌంటింగ్ కేంద్రం వద్ద 155 సిసి కెమెరాలు ఉన్నాయని డిజిపి హరీష్ కుమార్ వివరించారు. జిల్లా వ్యాప్తంగా 1196 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశామని ఎస్పీ మల్లిక గర్గ్ తెలిపారు. జిల్లాలో 7ఈవీఎం కేసులలో 59 మందిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. పోలింగ్ తర్వాత 24 కేసులలో203 అరెస్ట్ చేశామని పేర్కొన్నారు. అవాంఛనీయ సంఘటనల నిరోధించేందుకు ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు ఎస్పీ మల్లికా గార్గ్ వివరించారు.

కార్యక్రమంలో డిఐజి గోపినాథ్, జజిలు సర్మత్తేషి త్రిపాఠి, శ్రీకాంత్, జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్‌లు పాల్గొన్నారు.


# ఇసి విధానాలు అనుమానాస్పదం

>> పొత్తు పెట్టుకున్నట్లున్నారు.సీఎస్‌ను తప్పించాలని టార్గెట్‌తో రెండు నెలలుగా ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఉగ్రవాదిగా మారిదిగా సీఎస్‌పై దాడి చేస్తున్నారు. ఏజెన్సీలు లాలా సీఎస్‌పై దాడి చేస్తున్నారు. భయపెట్టి కళ్ళు బెదిరించి తెచ్చుకోవాలని ప్రయత్నిస్తున్నారు.పది రోజుల్లో వందల ఎకరాలు తీసుకోవడం సాధ్యమా?. కారణాలు లేకుండా సీఎస్‌ను తప్పించాలని ఫిర్యాదు చేస్తున్నారు. వారం తరువాత రాష్ట్రాని టీడీపీ మీద విరగడ అవుతుంది.ఎన్నికల ఫలితాలు వచ్చే ముందు తాత్కాలిక ఆనందాలకు మేము వెళ్లడం లేదన్నారు.బెట్టింగ్ కోసం,సామాజిక మాధ్యమాల్లో ప్రచారం కోసం మేము ప్రయత్నాలు చేయడం లేదన్నారు.నార్లోట్ ఓటర్లను ప్రభావితం చేసేందుకు టిక్కెట్లను ఎక్కువ సీట్లు వస్తాయని బిజెపినేతలు ప్రచారం చేస్తున్నారన్నారు. అమిత్‌షా వ్యాఖ్యలు కూడా ఇదే ఉద్దేశంతో మాట్లాడి ఉండవచ్చన్నారు. ఉద్యోగులంతా తమ వెనకనే ఉన్నారన్నారు.టీడీపీ పోస్టల్ బ్యాలెట్‌కు లేనిపోని నిబంధనలు అడుగుతున్నారన్నారు. సీఈవో నిబంధనలు విరుద్ధంగా పోస్టల్ బ్యాలెట్ నిబంధనలు చేసారన్నారు.బీజేపీతో చంద్రబాబు పొత్తు తరువాత బాబుకు అనుకూలంగానే ఇసి వ్యవహరిస్తోందన్నారు.

# కంబోడియాలో చిక్కుకున్న తెలుగు యువకులను తీసుకొచ్చేలా చర్యలు

**సిఎస్‌ను కోరుతూ చంద్రబాబు లేఖ**

**అమరావతి, మే 28, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపికి చెందిన వందలాది మంది యువకులు కంబోడియాలో చిక్కుకుని ఇబ్బందులు పడుతున్నారని టిడిపి అధ్యక్షుడు చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మంగళవారం లేఖ రాశారు. ఉపాధి అవకాశాలు కల్పిస్తామని,నకిలీ ఏజెన్సీలు యువతను మోసం చేశాయని,, ఈ వ్యవహారం ఎన్ఐఎ విచారణలో బయటపడిందని పేర్కొన్నారు. బాధిత యువతను రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవటం శోచనీయమని పేర్కొన్నారు. కాంబోడియా, లావోస్, ఇతర ప్రాంతాల నుంచి అనేక ఇబ్బం దులు ఎదుర్కొంటూ బాధిత యువత గమ్య స్థానాలకు చేరుకుంటోందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి వీలైనంత త్వరగా బాధి తులను తిరిగి రాష్ట్రానికి తీసుకొచ్చేలా ఏర్పాట్లు చేయాలని చంద్రబాబు సిఎస్‌కు రాసిన లేఖలో కోరారు.



## విదేశాల నుంచి నేడు చంద్రబాబు రాక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే28:** ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపుకోసం తీవ్రంగా అలుపు ఎరగకుండా పనిచేసిన టిడిపి అధినేత,మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు పోలింగ్ తర్వాత అమెరికా తదితర దేశాల పర్యటనకు వెళ్లారు. ఇదే సమయంలో ఆయన తన కంటికి చికిత్స కూడా చేయించుకున్నారని సమాచారం.కాగా, తన విదేశీ యాత్రను ముగించుకుని బుధవారం ఉదయం 8-30 గంటలకు శంషాబాద్‌లోని విమానాశ్రయానికి చేరుకుంటు న్నారు.రెండు, మూడురోజులపాటు హైదరాబాద్‌లోని తన నివాసంలో ఉండి జూన్ 1వ తేదీలోగా మళ్లీ ఏపికి వెడుతారని సమాచారం. కూటమి గెలుస్తుందని ధీమాతో ఉన్న ఆయన ప్రభుత్వం ఏర్పాట్లపై సమీక్షించనున్నట్లు తెలుస్తోంది.

# ముగ్గురు యువకులు మృతి

>> చెందడంతో ఆ ప్రాంతం అంతా బంధువుల రోదనలతో మునిగిపోయింది. విజయనగరంలో వారి స్వస్థలంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఇప్పుడే వస్తామని ఇంటి వద్ద చెప్పి తిరిగి రాని లోకాలకు వెళ్లిపోయారంటూ వారి తల్లిదండ్రులు, బంధువులు రోదిస్తున్నారు. సంఘటనా స్థలానికి శృంగవరపు కోట రూరల్ సిఐ హెచ్.ఉపేంద్రరావు, జామి ఎస్ఐ వీరబాబు చేరుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అందరి చూపు.. కుప్పం వైపు!

>> రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం వుండటంతో ఈ సారి ఎలాగైనా కుప్పం నుండి చంద్రబాబు నాయుడును ఓడించాలని గట్టిగా భావించిన మంత్రి పెద్దిరెడ్డి 2020 సంవత్సరం నుండి కుప్పం నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. కుప్పం నియోజకవర్గంలో జరిగిన ప్రతి ఎన్నికల్లో వైకాపా అభ్యర్థులను పోటీకి పెట్టడం, అదే సమయంలో తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను బరిలో నిలపక పోవడంతో ఇక్కడ అధికార వైకాపాకు ప్లస్ అయ్యింది.కుప్పం నియోజకవర్గ పరిధిలో జరిగిన ఎంపిటిసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో అధికార వైకాపా విజయం సాధించగా, పంచాయతీ ఎన్నికల్లో సైతం మెజార్టీ పంచాయతీలు వైకాపా తన గుప్పిట్లో పెట్టుకొంది. ఆపై సిఎం వైఎస్ జగన్ కుప్పంను మున్సిపాల్టీ చేయడం, మున్సిపాల్టీని సైతం వైకాపా చేజిక్కించుకోవడంతో ఇక్కడ వైకాపా మరింత పట్టు బిగిసింది. తన నియో జకవర్గం కుప్పంలో వైకాపా పట్టుబిగించడం చూసిన తెలుగుదేశంపార్టీ అధినేత నియోజకవర్గంలో పార్టీని చికిత్స చేయడానికి సిద్ధమయ్యారు. ఈ పాతిక, ముప్పై సంవత్సరాలుగా చంద్రబాబునాయుడు కుప్పంలో తనకు కుడి, ఎడమ భుజాలుగా వున్న నాయకులను పక్కన పెట్టి ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్‌ను కుప్పం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. ఇది వరకు జరిగిన ఎన్నికల్లో నిమనేషన్ వేయడానికి సైతం కుప్పంకు రాలేని చంద్రబాబునాయుడు కుప్పంలో వైకాపా తిష్ట వేయడం చూసి దారి మార్చుకున్నారు. ఈ ఐదేళ్ళలో ప్రతి మూడు నెలలకు ఒకసారి కుప్పంకు రావడం, ప్రజలను కలుసుకోవడం చేయడం ప్రారంభించారు. జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సైతం తండ్రి నియోజకవర్గం కుప్పంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. నారా లోకేష్ యువగళం యాత్రను కుప్పం నుండి ప్రారంభించి కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులకు దిశా నిర్ధేశం చేశారు. మరోవైపు నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరీ సైతం కుప్పం నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఆమె సైతం ప్రతి రెండు మూడు నెలలకు ఒకసారి కుప్పంకు వచ్చి నాయకులు, కార్యకర్తలను కలిసి వెళ్ళే పరిస్థితిని వైకాపా నాయకులు తీసుకువచ్చారు. వైకాపా నాయకులు కుప్పంలో ఇల్లు సైతం నిర్మించుకోని వ్యక్తి ఇక్కడి ప్రజల సమస్యలను ఏమి పరిష్కరిస్తారనే అంశంపై తెరపైకి తీసుకురావడంతో నారా చంద్రబాబునాయుడు కుప్పంలో ఇంటి నిర్మాణం చేపట్టడానికి సైతం సిద్ధం అయ్యారు. ఇదంతా నడుస్తున్న క్రమంలో సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ ఖరారు అయ్యింది. అప్పటికే కుప్పంలో చంద్రబాబునాయుడు ఓడిపోతారని వైకాపా విస్తృతంగా ప్రచారం చేయడంతో తెలుగుదేశం అధినేత కుప్పం నియోజకవర్గంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనాల్సిన పరిస్థితి ఏర్పడింది. చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరీ సైతం కొద్ది రోజులపాటు కుప్పంలో మకాం వేసి చంద్రబాబునాయుడుకు మద్దతుగా ప్రచారం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో ఎన్నడు లేని విధంగా నారా చంద్రబాబునాయుడు సైతం ఇంటింటి ప్రచారం చేసుకొనే పరిస్థితి వచ్చింది. ప్రస్తుతం ఎన్నికల పోలింగ్ పూర్తయి ఫలితాలు ఇవిఎం బాక్సుల్లో నిక్షిప్తం అయి వుండటంతో కుప్పం నియోజకవర్గం నుండి ఈ సారి ఎన్నికల్లో ఎవరు విజయం సాధిస్తారనే విషయంపై రాష్ట్ర వ్యాప్తంగా చర్చ విస్తృతంగా జరుగుతుంది. సోషల్ మీడియాలో అయితే కుప్పంలో చంద్రబాబునాయుడు ఓటమి గ్యారంటీ అనే విధంగా కథనాలు వచ్చేస్తున్నాయి. మరోవైపు వైకాపా సైతం కుప్పంలో చంద్రబాబు నాయుడును ఈ సారి ఎన్నికల్లో సమర్థవంతంగా ఢీకొందని ప్రచారం జోరుగా జరుగుతుంది. ఇక్కడి నుండి వైకాపా అభ్యర్థిగా పోటీ చేసిన భరత్ మొదటి దశలోనే దేశ రాజకీయాల్లోనే సీనియర్‌గా వున్న చంద్రబాబునాయుడును ఓడిస్తే రికార్డు అవుతుందని ఈ ఎన్నికల్లో గెలవడానికి సిన్సియర్‌గా కష్టపడినట్లు చెప్పున్నారు. ఈ పరిస్థితుల్లో కళాశాల రాజకీయల నుండి ప్రత్యర్థులుగా వున్న తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఈ ఎన్నికల్లో విజయం సాధించి తనను ఎవ్వరేం చేయలేరని చాటి చెప్తారా! కుప్పంలో చంద్ర బాబు నాయుడును ఓడించడం కష్టం కాదని ఆయన ప్రత్యర్థి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రుజువు చేస్తారా! ఓట్ల లెక్కింపు ప్రక్రియ ముగిసిన అనంతరం తేలనుంది.

## వారం - వర్జ్యం

తేది : 29-05-2024, బుధవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
షష్ఠి, మ.1.40
శ్రవణం, ఉ.8.38,
వర్జ్యం మ.12.26-1.58,
దు.ఉ.11.47-12.39
శుభసమయం ఉ.9.00-9.20
సా.5.30-5.55
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** పనుల్లో విజయంసాధిస్తారు. ఇంటాబయటా సమస్యలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు.

**వృషభం :** మీలోని ప్రతిభ వెలుగులోకి వస్తుంది. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**మిథునం:** చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. భూలాభాలు పొందుతారు.

**కర్కాటకం :** శ్రమపెరిగినా ఫలితం నిదానంగా దక్కుతుంది. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**సింహం :** సోదరుల నుండి ధనవస్తు, లాభాలు పొందుతారు. పనులలో మిత్రుల సహాయంతో పూర్తి చేస్తారు.

**కన్య :** శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. సోదరులతో ఏర్పడిన ఆస్తి వివాదాలు పరిష్కరించుకుంటారు.

**తుల :** పనులలో విజయం సాధిస్తారు. ఉద్యోగాలలో ఏదైనా ఆటంకాలు తొలగుతాయి.

**వృశ్చికం:** నూతన పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ఆర్థిక విషయాలు సంతృప్తికరంగా వుంటాయి.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది. నూతన పెట్టుబడులకు అనుకూలమైనకాలం.

**మకరం:** సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ముఖ్యమైన వ్యవహారాలలో పురోగతి సాధిస్తారు.

**కుంభం :** విద్య, ఉద్యోగావకాశాలు లాభిస్తాయి. పనులు చకచకా సాగుతాయి. నూతన విద్యలపై ఆసక్తిచూపుతారు.

**మీనం :** పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. ఉద్యోగాలు, వివాహయత్నాలు సాగిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:28/05/24

**DAY - SINGAM SERIES Dr No:241**
1st Prize Rs.100000/- 277804
2nd Prize Rs.7000/- 93705
3rd Prize Rs.3500/-
10669 25160 26712 43050 58369
60129 76455 78282 84461 96707
4th Prize Rs.200/-
0147 0922 1409 2060 3511 4704 5579
7102 8861 9162
5th Prize Rs.100/-
2232 2630 3959 4040 6070 6986 7739
8507 8586 8973
6th Prize Rs.50/-
0145 1238 2949 4365 6516 7624 9018
0269 1263 2980 4375 6585 7686 9049
0285 1337 2995 4377 6714 7721 9370
0399 1416 3315 4466 6715 7741 9516
0465 1475 3368 4477 6815 7808 9544
0565 1583 3406 4505 6859 7877 9649
0582 1594 3500 4724 6928 7980 9697
0709 1819 3656 4776 6950 8084 9865
0731 1934 3678 5322 7186 8146 9869
0866 2190 3735 5739 7270 8206 9882
0937 2234 3755 5801 7331 8417
0941 2463 3868 6040 7403 8731
1226 2640 4068 6075 7451 8811
1228 2699 4113 6085 7555 8821
1232 2852 4281 6312 7576 8892

**DAY - KUIL SERIES Dr No:241**
1st Prize Rs.100000/- 598497
2nd Prize Rs.7000/- 47244
3rd Prize Rs.3500/-
44918 46019 46503 47416 55920
62748 71493 72698 78839 98753
4th Prize Rs.200/-
1582 1761 1849 2614 2886 3866 4360
7411 7827 8405
5th Prize Rs.100/-
0205 0206 0298 1909 2004 4237 5369
6347 6718 9512
6th Prize Rs.50/-
0028 1831 3437 4301 6130 7502 8985
0406 2082 3453 4511 6185 7563 9017
0608 2119 3467 4757 6273 7661 9202
0678 2241 3604 4935 6371 7966 9224
0912 2271 3624 4980 6391 8018 9563
1024 2542 3651 5063 6420 8067 9572
1025 2670 3683 5125 6508 8224 9789
1028 2686 3691 5177 6598 8272 9811
1132 2713 3806 5306 6709 8279 9823
1229 3060 3821 5333 6856 8302 9883
1288 3084 3972 5774 7003 8404
1430 3210 3981 5801 7017 8528
1548 3289 4093 5855 7125 8663
1724 3306 4101 5912 7315 8899
1780 3416 4251 5985 7334 8930

## ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:28/05/24

**DAY - ROSA SERIES Dr No:241**
1st Prize Rs.100000/- 145146
2nd Prize Rs.7000/- 54590
3rd Prize Rs.3500/-
01448 09133 17643 20936 21173
22782 29436 50022 63660 86800
4th Prize Rs.200/-
0318 2828 3003 3512 4791 5194 5266
7563 8144 8781
5th Prize Rs.100/-
1674 4919 4966 5371 6606 7013 8837
9211 9552 9683
6th Prize Rs.50/-
0013 0720 1810 3344 5361 7063 9314
0088 0791 1900 3354 5602 7162 9423
0141 0811 1904 3420 5707 7406 9428
0226 0861 1932 3530 5931 7585 9472
0301 0896 2093 3570 6232 7593 9481
0383 1121 2317 3607 6357 7960 9572
0399 1139 2356 3999 6419 8059 9694
0409 1180 2521 4141 6585 8229 9699
0421 1336 2543 4194 6636 8260 9762
0454 1436 2648 4376 6746 8459 9977
0522 1555 2690 4790 6759 8650
0548 1563 2691 4802 6782 9065
0635 1668 2826 4804 6925 9168
0692 1706 2986 5067 6936 9205
0702 1776 3225 5232 7040 9300

**DAY - DEAR SERIES Dr No:241**
1st Prize Rs.100000/- 679612
2nd Prize Rs.7000/- 19404
3rd Prize Rs.3500/-
04274 22283 23641 30620 35360
39284 48242 62800 74326 78553
4th Prize Rs.200/-
0130 2784 3883 3975 4028 4313 4977
5103 6971 8699
5th Prize Rs.100/-
0917 1239 1621 2381 5598 6796 7451
7487 9112 9836
6th Prize Rs.50/-
0377 2003 2735 4148 5428 6389 8374
0445 2005 2753 4174 5505 6404 8377
0539 2080 2804 4382 5565 6440 8883
0836 2188 2923 4441 5569 6530 8930
1038 2221 3214 4448 5643 6531 9010
1087 2409 3262 4643 5712 6631 9281
1135 2437 3397 4871 5752 6736 9313
1172 2459 3402 4909 5788 6766 9564
1189 2475 3412 5001 5867 7055 9565
1332 2499 3628 5029 5908 7106 9820
1592 2511 3773 5217 6113 7145
1659 2588 3832 5223 6284 7257
1720 2628 3849 5291 6290 7288
1751 2661 3985 5347 6315 7657
1872 2670 4095 5384 6356 7691

## THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:28/05/24

**DAY - THANGAM SERIES Dr No:241**
1st Prize Rs.100000/- 556710
2nd Prize Rs.7000/- 96736
3rd Prize Rs.3500/-
04435 06595 09844 48788 61731
69168 74872 77183 77550 96291
4th Prize Rs.200/-
0028 0422 1081 1990 3378 4553 4821
5620 6874 8116
5th Prize Rs.100/-
0367 0391 1101 3056 3301 5268 7844
8983 9365 9740
6th Prize Rs.50/-
0085 2106 3204 4711 6383 8022 8995
0123 2152 3310 4882 6451 8037 9192
0326 2213 3452 4896 6470 8060 9446
0478 2318 3576 5005 6581 8072 9469
0633 2431 3600 5083 6645 8241 9516
0806 2523 3670 5090 6867 8257 9557
0900 2602 3822 5274 6941 8401 9691
1070 2627 3861 5783 7131 8479 9787
1144 2634 3900 5911 7287 8541 9807
1161 2769 3993 5974 7405 8651 9839
1283 2836 4453 6074 7410 8695
1360 2867 4612 6109 7586 8841
1590 2912 4635 6119 7737 8874
1879 3062 4645 6147 7807 8891
2069 3185 4677 6282 7893 8973

**DAY - VAIRAM SERIES Dr No:100**
1st Prize Rs.50000/- 859277
2nd Prize Rs.7000/- 03193
3rd Prize Rs.3500/-
01071 08297 23933 30125 44801
48579 49350 62541 80564 98400
4th Prize Rs.200/-
0053 0136 0539 0982 2741 3194 4335
4601 7218 8008
5th Prize Rs.100/-
2817 2898 3919 4036 4847 6389 8900
9374 9498 9507
6th Prize Rs.50/-
0134 2041 2807 3653 6112 7802 9017
0140 2122 2827 3735 6171 7841 9128
0212 2164 2854 4265 6343 7877 9245
0401 2199 2867 4301 6360 7886 9575
0489 2243 3040 4360 6518 7903 9585
0702 2247 3131 4466 6559 7940 9670
0760 2430 3209 4469 6754 7983 9682
0782 2478 3268 4519 6834 8295 9743
0788 2485 3303 4720 7049 8307 9900
0900 2535 3352 5049 7264 8403 9912
1073 2557 3463 5647 7294 8541
1503 2628 3478 5769 7417 8637
1753 2682 3481 5789 7508 8712
1914 2712 3519 5797 7524 8783
1986 2739 3573 6045 7587 8930

## NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:28/05/24

**DAY - NALLANERAM SERIES Dr No:241**
1st Prize Rs.50000/- 219254
2nd Prize Rs.7000/- 24889
3rd Prize Rs.3500/-
15405 26975 27469 39034 39175
59263 62557 67938 74425 87144
4th Prize Rs.200/-
1064 1779 2592 4213 4256 6276 7081
7741 8005 9900
5th Prize Rs.100/-
0650 0691 1090 4871 4985 6039 6443
7291 8092 9088
6th Prize Rs.50/-
0089 1420 3116 4569 5859 7306 9007
0363 1430 3199 4583 5869 7397 9408
0402 1575 3217 4858 5911 7509 9465
0410 1683 3327 4879 6025 7510 9467
0723 1797 3354 5140 6195 7706 9489
0782 1823 3748 5284 6227 7801 9497
0902 1852 3859 5332 6250 7912 9537
0916 1913 4020 5395 6327 7922 9708
1010 2063 4028 5397 6361 7978 9724
1030 2154 4086 5505 6590 8061 9962
1044 2174 4177 5521 6701 8079
1268 2502 4302 5604 6866 8109
1354 2556 4414 5708 6899 8202
1379 2962 4503 5723 6914 8547
1401 3047 4535 5856 7087 8957

**DAY - MANI SERIES Dr No:100**
1st Prize Rs.50000/- 672429
2nd Prize Rs.7000/- 28924
3rd Prize Rs.3500/-
00804 00986 37974 47210 59656
67297 81245 87409 88312 92967
4th Prize Rs.200/-
1756 1939 5234 5262 5301 5561 5936
5986 8820 9425
5th Prize Rs.100/-
2511 4745 4951 5041 5289 6378 6582
6726 8799 9606
6th Prize Rs.50/-
0299 1624 2944 4783 5528 6898 8501
0303 1635 2955 4846 5544 7035 8529
0394 1643 2958 4923 5623 7086 8600
0421 2013 2968 4957 5655 7197 8797
0443 2018 3015 5054 5662 7229 9087
0502 2051 3129 5086 5731 7550 9226
0739 2066 3401 5110 5957 7592 9413
0838 2150 3405 5172 6058 7748 9517
0859 2191 3721 5315 6302 7835 9677
0899 2283 3731 5372 6343 7877 9950
0946 2377 4015 5381 6449 8011
1122 2388 4233 5390 6655 8025
1174 2528 4292 5401 6806 8356
1434 2774 4479 5412 6840 8373
1503 2809 4767 5502 6870 8408

## KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:28/05/24

**DAY - KUMARAN SERIES Dr No:241**
1st Prize Rs.50000/- 622362
2nd Prize Rs.7000/- 36899
3rd Prize Rs.3500/-
14575 21154 28132 50591 55864
67212 82924 92712 93531 99158
4th Prize Rs.200/-
1008 1062 1460 4345 4419 5011 5869
5881 6144 9058
5th Prize Rs.100/-
0592 1831 4484 5325 5412 6224 7283
8005 8063 9127
6th Prize Rs.50/-
0074 2191 3439 5180 6426 8328 9248
0098 2308 3500 5224 6442 8337 9297
0502 2406 3568 5225 6532 8433 9435
0758 2457 3632 5233 6587 8565 9453
0833 2489 3658 5373 6628 8634 9508
0837 2564 3691 5374 6634 8675 9610
1424 2618 3908 5786 6676 8700 9621
1507 2700 3934 5913 7028 8822 9647
1543 2749 4229 6007 7186 8877 9698
1717 2886 4319 6022 7285 8949 9999
1870 2888 4495 6082 7381 9046
1908 3033 4676 6114 7382 9068
2025 3109 4883 6170 7494 9084
2080 3151 4917 6198 7949 9150
2082 3403 5131 6203 8167 9191

**DAY - VISHNU SERIES Dr No:241**
1st Prize Rs.50000/- 358815
2nd Prize Rs.7000/- 47601
3rd Prize Rs.3500/-
01342 03893 05924 06350 29035
42518 45392 73716 78185 95535
4th Prize Rs.200/-
2442 2709 3021 3182 3520 4569 4812
5156 6702 9346
5th Prize Rs.100/-
0519 1256 2504 3365 5182 5914 7605
7942 8777 8991
6th Prize Rs.50/-
0047 1226 3388 4398 5728 7405 8623
0096 1244 3623 4461 5734 7413 8766
0206 1268 3625 4601 5739 7416 9082
0448 1334 3659 4702 5896 7496 9121
0483 1363 3703 4958 5941 7563 9209
0607 1432 3722 5044 6075 7730 9278
0634 1807 3750 5181 6077 7748 9362
0722 1880 3780 5242 6178 7799 9642
0815 1997 3792 5277 6278 7959 9659
0867 2148 4152 5296 6829 7973 9839
0885 2175 4197 5329 6845 8045
1050 2263 4244 5397 7093 8199
1095 2393 4302 5436 7248 8241
1171 2733 4333 5475 7325 8395
1214 2754 4390 5698 7392 8443

## SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:28/05/24

**SWARNALAXMI SERIES Dr No:241**
1st Prize Rs.50000/- 262141
2nd Prize Rs.7000/- 73825
3rd Prize Rs.3500/-
16307 27401 27831 49301 51463
62783 73230 84310 95123 95807
4th Prize Rs.200/-
1692 2905 3378 3459 4062 4171 7194
7825 8569 9302
5th Prize Rs.100/-
0105 2089 2918 3163 3945 4067 5133
5939 6971 9582
6th Prize Rs.50/-
0002 1444 3135 5118 6975 8302 9157
0480 1673 3161 5131 7007 8358 9185
0579 1733 3216 5215 7264 8445 9229
0636 1741 3332 5290 7275 8507 9310
0662 1831 3433 5503 7307 8519 9469
0810 1839 3575 5515 7341 8582 9519
0891 2098 3629 5595 7391 8655 9539
0929 2225 3658 6041 7414 8737 9661
0969 2275 3725 6164 7494 8790 9854
1111 2281 3809 6313 7875 8791 9952
1147 2307 4242 6455 7888 8818
1197 2333 4257 6472 8177 8830
1211 2659 4680 6678 8180 8860
1228 2930 4721 6743 8225 8904
1314 3000 5080 6915 8266 9081

**DAY - LION SERIES Dr No:100**
1st Prize Rs.50000/- 859899
2nd Prize Rs.7000/- 94971
3rd Prize Rs.3500/-
15337 15519 26896 37638 48954
59153 61757 72732 83715 94382
4th Prize Rs.200/-
0494 0858 2365 2531 3075 4444 4974
6283 8173 9070
5th Prize Rs.100/-
1740 3184 3652 4133 4982 6002 7014
8677 8990 9435
6th Prize Rs.50/-
0157 1123 2960 4223 5412 7546 9388
0386 1130 3109 4254 5413 7569 9406
0533 1135 3128 4264 5532 7641 9626
0588 1143 3168 4292 5737 7705 9642
0613 1165 3283 4453 5895 7720 9813
0625 1751 3402 4477 6148 7725 9821
0628 1814 3434 4811 6273 7851 9832
0633 1883 3603 4857 6334 8036 9906
0699 1936 3721 4871 6350 8129 9921
0846 2183 3801 4888 6551 8207 9986
0851 2618 3851 5004 6576 8251
0900 2780 4018 5006 6621 8310
0935 2790 4078 5054 6780 8714
0981 2821 4108 5133 6879 8773
1094 2919 4165 5400 7469 8784

29-5Pg3exHMNWJQE-f.qxd:29-5Pg3exHMNWJQE-f.qxd 01/01/01 6:40 AM Page 1





# ఎన్టీఆర్ దార్శనికతగల నాయకుడు

**- ఎక్స్‌వేదికగా ప్రధాని నరేంద్రమోడీ నివాళి**

**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఎంతో దార్శనికత గల నాయకుడని ప్రధాని నరేంద్రమోడీ వ్యాఖ్యానించారు. మంగళవారం ఎక్స్(ట్వీటరు) వేదుకగా ఎన్టీఆర్ 101 జయంతి సందర్భంగా ప్రధాన మంత్రి మోడీ ఆయనను స్మరించుకున్నారు.ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆ మహనీయున్ని స్మరించుకుంటున్నాం. తెలుగు చలన చిత్ర రంగంలో విశిష్ట నటుడైన ఆయన ఎంతో ముందు చూపు గల నాయకుడు. చలనచిత్ర, రాజకీయ రంగాలకు ఎన్టీఆర్ చేసిన సేవలు తరతరాలకు స్ఫూర్తినిస్తునే ఉంటాయన్నారు. తెరపై ధరించిన పాత్రలను, ఆయన నాయకత్వ పటిమను ప్రజలు ఇప్పటికి తలచుకుంటారు. నిష్కళ్మషంగా ఆయన పేదల ప్రయోజనాలకు ప్రాధాన్యతను ఇచ్చారన్నారు.సాధారణ జీవవిధానంలో మంచి మార్పులు తీసుకుని రావడంలో ఆయన మంచి పాత్రను పోషించారన్నారు. జాతీయ స్థాయిలో మంచి గుర్తింపును పొందిందన్నారు.తమ ప్రభుత్వం ఆయన జ్ఞాపకార్థం రూ.100ల నాణెం ముద్రించామన్నారు. ఆయన తెలుగు ప్రజల సంక్షేమానికి ఎంతో కృషి చేసామన్నారు.ఎన్టీఆర్ కలలుగన్న సమాజం కోసం మేము నిరంతరం పని చేస్తాం అని మోడీ పేర్కొన్నారు.కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా సామాజిక మాధ్యమం ద్వారా ఆయనకు నివాళిని అర్పించారు.ఎన్టీఆర్ నిరంతరం పేద ప్రజల సంక్షేమం గురించి ఆలోచించారన్నారు. దేశరాజకీయాల్లోను క్రియాశీలకంగా వ్యవహరించారన్నారు.

## సినీ,రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్ శైలి అజరామరం: పవన్‌కళ్యాణ్



**అమరావతి, మే 28:** తెలుగు నుడికారానికి, తెలుగు నేలకు, తెలుగు జాతికి మరింత సొబగులు అద్దినవారిలో మనం ఎన్టీఆర్‌కు పిలుచుకునే నందమూరి తారకరామారావు ఒకరని తెలుగువారు ఒకింత గర్వంగా చెప్పకోవచ్చని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ వంటి గొప్ప వ్యక్తి జయంతి సందర్భంగా అంజలి ఘటిస్తున్నానని తెలిపారు.. సినీ రంగంలోనూ, రాజకీయ రంగంలోనూ ఆయనదైన శైలి అజరామరం అని తెలిపారు. రెవెన్యూ వ్యవస్థలో ఎన్టీఆర్ తీసుకొచ్చిన సంస్కరణలు, రూ.2లకే కిలో బియ్యం వంటి పథకాలు చిరస్థాయిగా నిలిచిపోయాయని తెలిపారు. ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని తన పక్షాన, జనసేనపార్టీ పక్షాన ఆయనకు నివాళులర్పిస్తున్నానని పవన్ పేర్కొన్నారు.

## పార్లమెంట్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు



మంగళవారం పార్లమెంట్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎంపి కనకమేడల తదితరులు

**అమరావతి, మే 28:** టిడిపి వ్యవస్థాపకుడు, మాజీ సిఎం ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా మంగళవారం పార్లమెంట్ భవనంలోని ఎన్టీఆర్ విగ్రహానికి నేతలు ఘనంగా నివాళులర్పించారు. పార్టీ ఎన్నికల సమన్వయకర్త, రాజ్యసభ మాజీ సభ్యుడు కనకమేడల రవీంద్రకుమార్ పార్లమెంట్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ కార్యాలయ కార్యదర్శి నౌపడ సత్యనారాయణ తదితరులున్నారు.

# టిడిపి కేంద్ర కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి

**అమరావతి, మే 28:** టిడిపి ప్రధాన కార్యాలయంలో ఎన్టీఆర్ 101 జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి వేడుకలను ప్రారంభించారు.. ఈసందర్భంగా పలువురు నేతలు ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులర్పించారు.. అనంతరం భారీ కేక్‌ను కట్ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు మాట్లాడుతూ, తెలుగుకు వెలుగుతెచ్చింది ఎన్టీఆర్ అని కొనియాడారు.. 1983లో టిడిపి ప్రభంజనంతో ఢిల్లీకికి వణుకుపుట్టించి ఢిల్లీలో తెలుగు ఖ్యాతి చాటారన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు. వేదికపై పార్థసారధి, దేవినేని, కన్నా తదితరులు

ఆడవారికి ఆస్తిహక్కు, పేదలకు కూడు, గూడు, గుడ్డ ఇచ్చింది ఎన్టీఆరే అని అన్నారు. ఆయన వేసిన తెలుగుదేశం అనే చెట్టు నేడు మహావృక్షమైందన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయకేతనం ఎగురవేయనుందని, కాబోయే సిఎం చంద్రబాబునాయుడే అని అన్నారు.. మాజీ మంత్రి దేవినేని ఉమ మాట్లాడుతూ, ప్రపంచంలోని ప్రతి తెలుగువారు ఎన్టీఆర్‌ను గుర్తుతెచ్చుకుంటున్నారని, క్రమశిక్షణ, అంకితభావం, పట్టుదల, నీతి, నిజాయితీ, నిర్భీతికి ఎన్టీఆర్ మారుపేరని పేర్కొన్నారు. సినీ రంగానికి ఆయనే రాజు, రారాజు అని తెలిపారు. మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు మాట్లాడుతూ, పార్టీ స్థాపించి 42 ఏళ్ల అయ్యిందని, ప్రజలకు సేవచేయటానికే పార్టీ పెట్టిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా చంద్రబాబునాయుడు పార్టీని నడిపించారన్నారు. రాబోయే రోజుల్లో లోకేష్ పార్టీని ముందుకు తీసుకెళతారన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి కన్నా లక్ష్మీ నారాయణ, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, కొలుసు పార్థసారధి, శాసన మండలి సభ్యుడు దువ్వారపు రామారావు, మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, తెలుగు రైతు అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, పార్టీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు, బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఆనంద సూర్య, మాజీ ఎమ్మెల్సీ ఎఎస్ రామకృష్ణ, గుంటూరు మిర్చియార్డు మాజీ చైర్మన్ మాట్లాడారు.

# 'సిట్' నివేదిక పై సర్వత్రా సంశయం!

## - తిరుపతిలో విధ్వంసం ఘటనలో లోపాలు

**తిరుపతి,మే 28ప్రభాతవార్తప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ముగిసిన తరువాత తిరుపతి జిల్లాలో తిరుపతి, చంద్రగిరి నియోజకవర్గాల్లో చోటుచేసుకున్న పరిణామాలు, శాంతిభద్రతల పరిరక్షణలో విఫలం అంశాలపై సిట్ బృందంలోని పోలీసు అధికారుల దర్యాప్తులో ఏం తేలనుందనేది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. పోలింగ్ జరిగిన ఈనెల 13తేదీ సోమవారం రోజు తిరుపతి జిల్లాలోని రామచంద్రాపురం, చంద్రగిరి, పాకాల మండలాల్లోని గ్రామాల్లో వైసిపి, టిడిపి నేతల గొడవలు, దాడులు పర్యవసానంగా మరుసటిరోజు 14వతేదీ తిరుపతి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో టిడిపి అభ్యర్థి పులివర్తి నానిపై దాడి ఘటన, వాహనాలు ధ్వంసం పై సమగ్ర దర్యాప్తుకు ఏసిబి డిఎస్పీ రవిమనోహరాచారి, సిఐ ప్రభాకర్ సిట్ బృందం గత ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు రంగంలో దిగింది. ఈ ఘటనలపై నమోదైన ఎఫ్ఐఆర్‌లు, పోలీసు కేసులను నిశితంగా పరిశీలించారు. ఇప్పటికే ఘటనల తరువాత నిందితుల అరెస్టులో అనుసరించిన తీరు, పోలీసు అధికారుల వ్యవహారంపై కూడా అనుమానాలు వ్యక్తమవడంతో సిట్ క్షుణ్ణంగా గ్రామస్థులను, ప్రత్యక్షసాక్షులను, పోలీసు అధికారులను కలసి విచారణ చేసింది. తిరుపతిలో ఘటనపై ఎస్వీయూ పోలీసుస్టేషన్‌లో కేసులు నమోదు,ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా స్వయంగా పద్మావతి వర్సిటీలో ఘటన జరిగిన ప్రాంతాన్ని కూడా పరిశీలించారు. ఇక్కడ భద్రతలో ఉన్న పోలీసు అధికారులనుండి పులివర్తినానిపై దాడి జరిగిన తీరు, ఆ తరువాత మారణాయుదాలతో విధ్వంసం చేయడం కొన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆ రెండు రోజుల ఘటనలు, దాడులు అనంతరం పోలీసుశాఖ పరంగా తిరుపతి జిల్లాలో ఇద్దరు డిఎస్పీలు సురేంద్రరెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఇద్దరు సిఐలు రాజశేఖర్, రామచంద్రారెడ్డి వ్యవహారంపై కూడా విచారణ చేసి నివేదిక సమర్పించారు. పోలీసులు నమోదు చేసిన కేసుల సిడిఫైల్, ఎఫ్ఐఆర్ రికార్డులను పరిశీలించి ఎంతవరకు దాడులను నియంత్రించలేకపోయారనేది సమాచారం సేకరించారు. పలు గ్రామాల్లో గ్రామస్థులను విచారణ చేశారు. క్షేత్రస్థాయిలో పర్యటించి సేకరించిన వివరాలు, తిరుపతిలో పోలీసు అధికారుల విధి నిర్వహణలో, ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదులో లోపాలు నివేదిక రూపంలో ఎన్నికల సంఘానికి అందజేశారు. ఈసికి సమర్పించిన ఈ నివేదిక ఆధారంగా ఏమి జరగనుందనేది పోలీసు వర్గాల్లో గుప్పుమంటోంది. అయితే ఓట్ల లెక్కింపు తరువాత చర్యలు తీసుకునే అవకాశం లేకపోలేదని చర్చ జోరుగా సాగుతోంది. ఇప్పటికే మరోపదిమంది నిందితులను పోలీసులు అరెస్టుచేశారు.

## తెలుగు ప్రజల ఆత్మబంధువు ఎన్టీఆర్: చంద్రబాబు

**అమరావతి, మే 28:** తెలుగు ప్రజల ఆత్మబంధువు ఎన్టీఆర్ అని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఎన్టీఆర్ జయంతి పురస్కరించుకుని మంగళవారం చంద్రబాబు నివాళులర్పించారు. తెలుగు వెలుగు, తెలుగుజాతికి స్ఫూర్తి, కీర్తి ఎన్టీఆర్ అని తెలిపారు.. ఆ మహనీయుడి 101వ జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుందామని పిలుపునిచ్చారు. క్రమశిక్షణ, పట్టుదల, చిత్తశుద్ధి, ప్రజలకు మంచి చేయాలనే తపనే ఒక సామాన్య రైతుబిడ్డ అయిన తారక రాముడిని మహానాయకునిగా తీర్చిదిద్దాయన్నారు. సమాజమే దేవాలయం. ప్రజలే దేవుళ్లు అని త్రికరణ శుద్ధిగా నమ్మిన ఎన్టీఆర్.. తెలుగుదేశం పార్టీ స్థాపనతో దేశంలోనే మొదటిసారిగా సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారన్నారు. పేదవారికి కూడు, గూడు, గుడ్డ ఇవ్వటమే అధికారానికి అర్థం అని చెప్పి, ఆచరించి చూపారని చంద్రబాబు పేర్కొన్నారు. సంక్షేమంతో పాటే అభివృద్ధికి, పాలనా సంస్కరణలకు కూడ



బాటలు వేశారన్నారు., ప్రజల వద్దకు పాలనతో పాలకుడు అంటే ప్రజలకు సేవకుడు అని చాటి చెప్పారని అన్నారు. ప్రజల అభ్యున్నతే ఏకైక లక్ష్యంగా పనిచేసిన ఎన్టీఆర్ అన్నివర్గాల ప్రజల ఆత్మ బంధువు అయ్యా రన్నారు. పేద రికం లేని రాష్ట్రం కోసం , తెలుగు జాతి వైభవం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం .. ఆయన జయంతి సందర్భంగా ప్రతి అడుగూ ప్రజల కోసం.. అనే సంకల్పం తీసుకుందామని పేర్కొంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

## ఎన్టీఆరే నాకు నిత్యస్ఫూర్తి: నారా లోకేష్

**అమరావతి, మే 28:** తెలుగుజాతి కీర్తి కిరీటం, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారకరామారావు అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నివాళులర్పించారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన్ని స్మరిస్తూ ఘననివాళులర్పిస్తున్నానని పేర్కొన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవం, ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి విశేష కృషి చేసిన మహానాయకుడు ఎన్టీఆర్ అని తెలిపారు. తెలుగు ప్రేక్షకుల ఆరాధ్య కథానాయకుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ఆశయ



సాధనే తెలుగుదేశం పార్టీ అజెండా అని తెలిపారు. ఎన్టీఆరే తనకు నిత్యస్ఫూర్తి అని లోకేష్ తెలిపారు.

## చెంగల్వరాయ స్వామికి ప్రత్యేకాభిషేకాలు

### సుబ్రమణ్యం స్వామి ఆలయాల్లో భక్తుల రద్దీ

**శ్రీకాళహస్తి,మే 28 ప్రభాతవార్త** శ్రీకాళహస్తిలోని పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాల్లో మంగళవారం ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు.పట్టణంలోని పలు ప్రాంతాలతో పాటు ఆలయంలో సుబ్రమణ్యం స్వామి ఆలయాలు వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వళ్ళి దేవసేన సమేత చెంగల్వరాయస్వామి ఆలయం ఉంది. ఇక్కడ మంగళవారం స్వామి అమ్మవార్లకు ప్రత్యేకాభిషేకాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరుని మూల విరాట్టు దర్శనానికి వెళ్ళటానికి కంచుగడప నుంచి ప్రవేశించిన తరువాత మొదట ఆకాశ వినాయకుని దర్శించుకుంటాము.తరువాత మూక తీర్థం ఎదురుగా వెలసిన వల్లి దేవ సేన సమేత 'చెంగల్వరాయ స్వామి' నిలువెత్తు విగ్రహాలు భక్తులకు దర్శనమిస్తుంది. సాధారణ క్యూలో వెళ్ళే భక్తులు తప్పని సరిగా దర్శించుకుంటారు.ఇక్కడ మంగళవారం ప్రత్యేక అభిషేకాలు అలంకారాలు నిర్వహించారు. బిక్షాల గాలిగోపురం నుంచి ప్రవేశించిన వెంటనే రంగుల గోపురం వద్ద వళ్ళి దేవసేన సమేత సుబ్రమణ్యం స్వామి ఆలయం ఉంది. అలాగే ప్రత్యేకంగా కుమారస్వామి తిప్పపై సుబ్రమణ్యం స్వామి వెలసి ఉన్నారు.ఈ ఆలయానికి సంబంధించి ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. కుంభాభిషేకం జరిపించారు. ఇక్కడ ధ్వజస్థంభం ఏర్పాటు చేసారు.ఆలయాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోని పలు చోట్ల సుబ్రమణ్యం స్వామి ఆలయాలు ఉన్నాయి. ఈనేపధ్యంలో తేరువీధిలో షణ్ముఖ స్వామి ఆలయం వెలసి ఉంది.ఇక్కడ ప్రతి మంగళవారం స్వామికి విశేష అభిషేకాలు నిర్వహిస్తారు. షోడషాభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో వందలాది లీటర్ల పాలతో అభిషేకం జరపటం జరుగుతుంది. పట్టణంలోని నలుమూలల నుంచి భక్తులు మంగళవారం వేకువ జాము నుంచి భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకుంటున్నారు.ఈ నేపధ్యంలో మంగళవారం స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు.కొందరు భక్తులు ఆలయానికి వచ్చే భక్తులకు ఉచిత ప్రసాదాలను అందించారు. సాయంత్రం స్వామికి కన్నులు మిరుమిట్లు కొల్పునట్లు అలంకారాలు నిర్వహించారు. ఉదయం నిర్వహించిన చందనాలంకారం భక్తులకు ఇట్టే ఆకట్టుకుంది.

## తెలుగు రాష్ట్రాల మీదుగా చత్తీస్‌గఢ్‌కు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, మే 28 ప్రభాతవార్త :** తెలుగు రాష్ట్రాల మీదుగా ఛత్తీష్‌ఘడ్‌లోని బిలాస్‌పూర్ నుంచి యశ్వంత్‌పూర్‌ల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బిలాస్‌పూర్ నుంచి యశ్వంత్‌పూర్ వెళ్లే నెంబర్ 08291 బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ జూన్ 01 ను ంచి 15 వరకు ప్రతి శని, మంగళశారాల్లో బిలాస్‌పూర్ నుంచి రాత్రి 8:00 గంటలకు బయల్దేరి సోమ, బుధవారాల్లో తెల్లవారుజామున 12:30 గంటలకు యశ వ్ంత్‌పూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంత్‌పూర్ నుంచి బిలాస్‌పూర్ వెళ్లే నెంబర్ 08292 బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ జూన్ 03 నుంచి 15 వరకు ప్రతి సోమ, గురువారాల్లో యశ్వంతపూర్ నుంచి తెల్లవారుజామున 4:30 గంటలకు బయల్దేరి బిలాస్‌పూర్‌కు బుధ, శుక్రవారాల్లో ఉదయం 9:00 గంటలకు బిలాస్‌పూర్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మద్యంలో భట్టపుత్ర, రాయ్‌పూర్, దుర్గ్, రాజ్ నందగావ్, డోంగర్ ఘర్, గొండియ, బల్హార్షా, సిర్పూర్‌కాగజ్‌నగర్, మంచిరార్యల, పెద్దపల్లి, ఖాజీపేట, సికింద్రాబాద్, లింగంపల్లి, వికారాబాద్, రాయచూరు, ఆధోని, గుంతకల్లు, ధర్మవరం, యలహంక స్టేషన్‌లో నిలుస్తాయి.

## మాణిక్యరావుపై ఎస్ఐ వివక్ష

**- చర్యలు తీసుకోవాలని డిజిపికి వర్ల రామయ్య లేఖ**



**అమరావతి, మే 28:** దళితుడైన నోముల మాణిక్యరావును, ఆయన కుటుంబంపై జరిగిన దాడిపై ఫిర్యాదు చేసినా ఎస్ఐ వివక్షపూరితంగా వ్యవహరించారని ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర డిజిపికి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య లేఖ రాశారు.. మాణిక్యరావు మంగళగిరి రూరల్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా, సబ్‌ఇన్‌స్పెక్టర్ ఎఫ్ఐఆర్ నమోదు చేయటానికి తొలుత నిరాకరించారని పేర్కొన్నారు. కేవలం టిడిపి తరపున ఎన్నికల ఏజెంట్‌గా మాణిక్యరావు కూర్చున్నందుకే నిందితుడు అతన్ని హత్య చేసేందుకు దాడిచేశారని తెలిపారు. మాణిక్యరావుపై దాడి ఘటన, పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదుకు నిరాక రించటం, ఎఫ్ఐఆర్‌లో సెక్షన్ 307ను చేర్చకపోవటం, ఎస్ఐకు వైఎస్సార్సీ వారితోఉన్న సంబంధాలను స్పష్టంగా తెలియజేస్తున్నాయని వర్ల రామయ్య పేర్కొన్నారు. మంగళగిరి రూరల్ పోలీసులు ఎఫ్ఐఆర్‌లో ఐపిసి-307 సెక్షన్ చేర్చేలా అదేశాలు జారీ చేయాలని కోరారు. దళితుడైన మాణిక్యరావుపై వివక్షపూరితంగా వ్యవహరిస్తున్న ఎస్ఐపై తగుచర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# తిరుమల సమాచారం

## జూన్ 2న ధర్మగిరిలో సుందరకాండ అఖండపారాయణం



**తిరుమల,మే 28ప్రభాతవార్తప్రతినిధి:** వైశాఖ మాసంలో జూన్ 1వతేదీ నుండి 5వతేదీ వరకు ఐదురోజులపాటు కలియుగవైకుంతం తిరుమలలోని ఆకాశగంగ అంజనాద్రిపై హనుమజ్జయంతి ఉత్సవాలు జరగనున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా జూన్ 2వతేదీ ఆదివారం ఉదయం 6గంటలనుండి 18 గంటలపాటు సంపూర్ణ సుందరకాండ అఖండ పారాయణం నిర్వహిస్తున్నారు. హను మంతుడు సీతాన్వేషణ కోసం లంకకు వెళ్లి సీతమ్మజాడ తెలుసుకుని శ్రీరామచంద్రునికి తెలియజేసి పూర్తి ఘట్టంలోని 2,872 శ్లోకాలను పండితులు పారాయణం చేస్తారు. హనుమంతుడు విశ్రాంతి లేకుండా రామకార్యం కోసం వెళ్ళిన విధంగా పండితులు నిరంత రాయంగా సంపూర్ణ సుందరకాండపారాయణం చేస్తారు.

## హనుజ్జయంతికి అంజనాద్రి ఏర్పాట్లు!

**- జూన్ 1నుండి హనుమజ్జయంతి ఉత్సవాలు**



**తిరుమల,మే 28ప్రభాతవార్త ప్రతినిధి:** శేషాచలంకొండల్లోని తిరుమల ఆకాశగంగ ప్రాంతంలో మరో దివ్యపుణ్య క్షేత్రం బాలాంజనేయస్వామికి జూన్ 1వతేదీ నుండి 5వరకు ఐదురోజులపాటు హనుమజ్జయంతి ఉత్సవాలు జరగనున్నాయి. బాల ఆంజనేయ స్వామి పుట్టుక ఆకాశగంగ ప్రాంతంలోనే అని చారిత్రక ఆధారాలతో ,పురాణాల్లో పేర్కొనబడింది. తిరుమల తిరుపతి దేవస్థానం కూడా బాల ఆంజనేయస్వామి జన్మస్థలం గుర్తించి నాలుగు సంవత్సరాలుగా ఇక్కడే జయంతి ఉత్సవాలు నిర్వహిస్తోంది. ఈ ఏడాది జూన్ 1వతేదీ నుండి 5వరకు పలు రకాల విశేష ఉత్సవాలు, ప్రత్యేక అభిషేకాలు జరిపించనున్నారు. అంజనాద్రిలోని ఆకాశగంగ ఆలయం, జపాలి తీర్థంలోని హనుమాన్ జయంతి వేడుకలు జరగనున్నాయి. ఆకాశగంగలోని అంజనాద్రి ఆలయంలో జూన్ 1న హనుమజ్జయంతి సందర్భంగా అంజనాదేవి,బాలాంజనేయస్వామికి ఐదురోజులు ఉదయం 8.30గంటల నుండి 10గంటల వరకు అభిషేకం చేయనున్నారు. మొదటిరోజు జూన్ 1న మల్లెపూలు, 2న తమలపాకులు, 3న ఎర్రగన్నేరు,కనకాంబరాలు, 4న చామంతి పూలు, జూన్ 5వతేదీ బుధవారం సింధూరంతో అభిషేకం చేస్తారు. వేదపండితులు ఆంజనేయసహస్రనామార్చన, మంత్రోచ్ఛరణల మధ్య స్వామివారికి, అంజనాదేవికి అభిషేకం నిర్వహిస్తారు. ఉదయం 10గంటలకు ఆకాశగంగ వద్ద ఆంజనేయ జన్మవృత్తాంతంపై ప్రవచన కార్యక్రమం ఉంటుంది. అలాగే జపాలిలో ఐదురోజులు పాటు మధ్యాహ్నం 2గంటల నుండి 3గంటల మధ్య దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా సామూహిక పారాయణం, జూన్ 1న హరికథ, 2న అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల సంకీర్తనలు, 3న దాస సంకీర్తనలు, 4,5,తేదీల్లో హరికథ గానం ఉంటుంది. నాదనీరాజనం వేదికపై ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇందుకుగాను అంజనాద్రిని టిటిడి సర్వాంగసుందరంగా ముస్తాబుచేస్తోంది.

## తిరుమలలో దారుణం

### అత్తామామలను అనాధలను చేసిన కోడలు

**తిరుమల,మే 28ప్రభాతవార్తప్రతినిధి:** సహజంగానే తిరుమల స్థానికులు అంటేనే ఏదో ఒకవ్యాపారం చేసుకునే రీతిలో సొంతంగా దుకాణాలు కలిగిఉంటారనే పేరుంది. తిరుమలలోనివాసముంటున్న శ్రీనివాసులురెడ్డి, గుర్రమ్మలకు ఒక కుమారుడు. అనారోగ్యంతో కుమారుడు మృతి చెందాడు. ఆ తరువాత అత్త మామలకు ఉన్న దుకాణాన్ని కోడలు తన పేరుమీద రాసుకుని ఇద్దరు వృద్ధులను పట్టించుకోవాల్సింది పోయి అనాధలుగానే వదలి వెళ్ళింది.

ఉన్న ఇల్లు, దుకాణం పోవడంతో వృద్ధాప్యంలో రోడ్డుపైనే కాలం వెల్లదీస్తున్నారు. సరైన తిండి లేక శ్రీనివాసరెడ్డి మృతిచెందాడు. తిరుమల స్థానికులు దహనక్రియలు జరిపించారు.

## ఎట్టకేలకు సోమిరెడ్డిపై కేసు నమోదు

**పొదలకూరు, మే 28, ప్రభాతవార్త** ఎన్నికల ప్రచారంలో సర్వేపల్లి టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మహిళలకు నేరుగా నగదు పంపిణి చేసిన విషయంలో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. ఎన్నికల ప్రచారం సమయంలో పొదలకూరు మండలంలో చెర్లోపల్లి గిరిజన కాలనీలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నేరుగా నగదు పంపిణీ చేసిన విషయం అప్పట్లో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యింది. జరిగిన విషయాన్ని మంత్రి గోవర్ధన్ రెడ్డి ఎన్నికల అధికారులకు ఆదారాలతో ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదని మళ్ళి మళ్ళి కాకాణి నిలదీయడంతో ఈ విషయంపై విచారణ చేపడుతున్నామని అధికారులు నాంచుడు ధోరణి అవలంభించారని అప్పట్లో వైసిపి నాయకులు ఎన్నికల సంఘం అధికారుల పని తీరును దుయ్యబట్టారు. ఈ సంఘటనకు సంబంధించి టిడిపి అభ్యర్థి సోమిరెడ్డి మానవతా దృక్పథంతో తాను గిరిజనులకు నగదు సాయం చేసానని ఇది పరిగణలోకి తీసుకునే విషయం కాదని ఆయన పోస్ట్ చేసారు. పక్కాగా నగదు నోట్లు పంపిణీ చేస్తున్నా ఆధారాలు చూపించి చర్యలు చేపట్టాలని కాకాణి అధికారులపై మండిపడ్డారు. జిల్లా అధికారుల నుండి ఎటువంటి స్పందన రాకపోవడంతో కాకాణి గోవర్ధన్ రెడ్డి మీడియా సమావేశాన్ని నిర్వహించి న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని ప్రకటించారు. దీంతో ఎట్టకేలకు ఎన్నికల అధికార యంత్రాంగంలో స్పందన వచ్చింది. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై కేసు నమోదు చేయాల్సిందిగా సర్వేపల్లి రిటర్నింగ్ అధికారి చిన ఓబులేసు పొదలకూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా వెంటనే కేసు నమోదైంది. సోమిరెడ్డిపై ఐపిసి 173 - ఈ, ఆర్‌టి యాక్ట్ 123/-1 సెక్షన్స్ కింద పోలీసులు సోమిరెడ్డిపై కేసును నమోదు చేసారు.

## భక్తుల సౌకర్యాలపై ఇఒ ఆకస్మిక తనిఖీ

**ఇంద్రకీలాద్రి, మే 27, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ దర్శనార్థం వచ్చే భక్తులకందించే సౌకర్యాల కల్పనలో అమలు చేస్తున్న విధానాలను శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావు ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించారు. ప్రసాదాల విక్రయం, శానిటేషన్, కేశఖండనశాల, వసతులు, విభాగాలన్నింటిని పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. దుర్గమ్మ ఆలయంలో జరిగే ధర్మపథంలో భాగంగా మంగళవారం కదిరికి చెందిన సంజయ్ నాట్య కళాక్షేత్రం టి బాలసుబ్రహ్మణ్యం నేతృత వ్ంలో శిష్యబృందం మూషికవాహన, ముద్దుగారే యశోద, మహేశ్వరి, మహాకాళి, అష్టలక్ష్మి, మహాగణపతి, బాల గోపాల, స్వాగతం కృష్ణా వంటి గీతాలకు మనోహరంగా నృత్యాభినయం ప్రదర్శించి దుర్గమ్మకు నృత్య నీరాజనం సమర్పించారు.



తనిఖీల్లో సిబ్బంది వద్ద వివరాలు తెలుసుకుంటున్న ఇఒ

వార్త

ఏదో ఒక పనిలో నిరంతరం నిమగ్నమయిన వారికి కన్నీళ్లకు చోటు లేదు.

-బైరన్

# అవయవాల వ్యాపారం!

ఆశయం జీవితానికి విలువ నేర్పుతుంది. ఆశ ఆటపట్టిస్తుంది.అదే ఆశ మరో ఆడుగు ముందుకు వేసి అత్యాశగా మారి దురాశగా రూపాంతరం చెందితే సమాజంపై తీవ్రప్రభావం పడుతుంది. కష్టపడకుండా తెల్లవారేసరికి లక్ష్మీపుత్రులు కావాలనే దురాశతో కొందరు చేయరాని, చేయకూడని పనులు చేస్తున్నారు. ఈ డబ్బు సంపాదనలో మంచి, చెడు ఆలోచించడం లేదు. ఏమిచేసి అయినా డబ్బు సంపాదించాలనే ఆరాటం పెరిగిపోతున్నది.ఇది అది అనికాదు ఎక్కడ బడితే అక్కడ డబ్బుసంపాదనే ధ్యేయంగా కొందరు చేయరాని, చేయకూడని పనులు చేయడానికి వెనుకాడడం లేదు. మానవ అవయవాలు, జీవితాలతో వ్యాపారం చేసే దుస్సంప్రదాయానికి తెగపడుతున్నారు.ఈ డబ్బు సంపాదన ఆరాటంలో రకరకాల మార్గాలను అనుసరిస్తున్నారు. ఏకంగా ఇన్సూరెన్స్ చేయించి ఆ తర్వాత వ్యక్తులను హతమార్చి డబ్బు కాజేసే కార్యక్రమం గూర్చి వింటుంటే ఆశ్చర్యం కలగక తప్పదు. ఇలాంటి కేసుల్లో పోలీసులకు పట్టుబడుతున్నారు, కేసులు నమోదవుతున్నా ఇవేమీ వాటిని ఆపలేకపోతున్నాయి. ఆ మధ్య నిజామాబాద్ జిల్లాలో జరిగిన సంఘటన ఆశ్చర్యమేకాదు ఆవేదన కలిగించింది. రోజువారీ నిరుపేద అయిన వ్యక్తికి ఏకంగా నలభైఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చేయించారు. ఆ తర్వాత ప్రమాదంలో చనిపోయినట్లు రికార్డులు సృష్టించి ఇన్సూరెన్స్ డబ్బులను భోంచేసేందుకు రంగం సిద్ధంచేశారు. స్థానిక పోలీసులకు సందేహాలు తలెత్తడంతో మొత్తం కథ బయటపడింది. అక్కడే కాదు సొంత మనుషులను కూడా డబ్బుకోసం హత్యలు చేసిన సంఘటనలు తరచూగా చోటు చేసుకుంటున్నాయి. మనుషుల ప్రాణాలు అత్యంత కిరాతకంగా తీసి దాన్ని డబ్బుగా మార్చుకోవడం కంటే మరో దుర్మార్గం మరొకటి ఉండదేమో.ఇక మానవ అవయవాల వ్యాపారం కూడా తెలంగాణలోనూ అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ జరగనే జరుగుతున్నాయి. అప్పుడప్పుడు ఈ వ్యవహారం పోలీసుల దృష్టికి వచ్చినా నిర్దిష్టమైన చర్యలు తీసుకొని చరమగీతం పాడలేకపోతున్నారు. గుర్తుతెలియని మృతదేహాల నుండి అవయవాలను సేకరించి అమ్ముకునే ముఠా సంగతి గతంలో పోలీసు దృష్టికి వచ్చింది. కొందరు మెడికల్ కాలేజీల్లో విద్యార్థుల ప్రాక్టికల్స్ కోసం సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఎందరో అమాయకులు ముఖ్యంగా యువకులు బలైపోతున్నారు. శ్రీలంక రాజధాని కొలంబో కేంద్రంగా ఈ రాకెట్ కొనసాగుతున్న విషయం గతంలో బయటపడింది. విజయవాడ ప్రాంతంలో కూడా మరొక ముఠా పోలీసులు పట్టుకున్నారు. రోగికి అవసరమైన కిడ్నీఇచ్చే దాతలను రోగికి దగ్గర బంధువులు అంటూ నకిలీపత్రాలు సృష్టించి సంబంధిత అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి కిడ్నీలు అమ్మే ఇద్దరు వ్యక్తులను గతంలో పోలీసులు పట్టుకున్నారు. మారిన ఆహార అలవాట్లతో కిడ్నీ వ్యాధి దేశవ్యాప్తంగా తెలుగురాష్ట్రాల్లో బాగా పెరిగిపోయింది. కొన్ని సందర్భాల్లో కిడ్నీకి నలభై నుండియాభై లక్షలు చెల్లించేవారు ఉన్నారు. వ్యవసాయ రంగంలో పెరుగుతున్న క్రిమిసంహారక మందులు, రసాయనిక ఎరువులు, ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. దీనికితోడు వాతావరణకాలుష్యం,జీవన విధానంలో మార్పులు కారణంగా మూత్రపిండాలు, కాలేయ వ్యాధులు విస్తరిస్తున్నాయి. దేశవ్యాప్తంగా కోటి మందికిపైగా మూత్ర పిండాలకు సంబంధించిన దీర్ఘకాలిక ఆరోగ్యసమస్యలతో కొట్టుమిట్లాడుతున్నారు. దాదాపు పదిలక్షల వరకు మూత్ర పిండాల మార్పిడి చికిత్సచేయాల్సిన అవసరం ఉందంటున్నారు. అవసరం మేరకు మూత్రపిండాలు ఇచ్చే దాతలు ముందుకు రావడంలేదు.ఒక్క తెలుగురాష్ట్రాల్లోనే దాదాపు లక్షన్నర మందికిపైగా మూత్రపిండాలు పనిచేయక దయాల్సిస్‌తో జీవనం సాగిస్తున్నారు. వీరికి మార్పిడి చికిత్స ఒక్కటే పరిష్కారం. అయితే ఇందుకు నలభై, యాభై లక్షల రూపాయల వరకు వ్యయం చేయాల్సి ఉంటుంది. నిరుపేదలు అంతటి ఖర్చును పెట్టుకునే పరిస్థితుల్లోలేరు. మరొకపక్క ప్రభుత్వం నుండి ఈ విషయంలో పెద్దగా శ్రద్ధ కన్పించడం లేదు. ప్రమాదంలో బ్రెయిన్‌డెడ్ అయి కోమాలో ఉన్న వ్యక్తుల నుంచి అవయవాలు సేకరించి 'జీవన్‌ధార్' పథకం కింద ముందుగా నమోదు చేయించుకున్నవారికి సీనియార్టీ బట్టి మార్పిడి చికిత్స చేస్తున్నారు. అయితే దాత నుండి అవయవాలు వేరు చేసిన తర్వాత వీలైనంత త్వరగా రోగికి అమర్చాల్సి ఉంటుంది. హైదరాబాద్ వంటి నగరాల్లో తప్ప మిగిలిన ప్రాంతాల్లో ఈ మార్పిడి చికిత్స సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన డాక్టర్లు కానీ, పరికరాలు కానీ వసతులు కానీ లేవనే విషయం మొన్న కరోనా రక్కసి విజృంభణ సమయంలో బయటపడింది. సమయానికి ప్రాణవాయువు అందించలేకపోవడంతో ఎందరో కరోనా రోగుల ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిపోయాయి.ఇప్పటికీ పరిస్థితుల్లో మార్పు వచ్చినట్టు కన్పించడంలేదు. తెలంగాణలో, అటు ఆంధ్రప్రదేశ్‌లో దయాలసిస్ చేయించుకునే ఆర్థిక స్తోమత లేక మంచానికే పరిమితమై రోజురోజుకూ కృంగికృశించి అసువులు బాస్తున్న వేలాది కుటుంబాల వేదన వర్ణనాతీతంగా ఉంది. నరకయాతను అనుభవిస్తూ యమలోకానికి పయనం కడుతుంటే ఏమీ చేయలేని నిస్సహాయక స్థితిలో ఉన్న కుటుంబ సభ్యులు పడుతున్న వేదన అంతా ఇంతా కాదు. తెలంగాణలో గత ప్రభుత్వం ఈ డయాలసిస్ సెంటర్లు పెంచి పేదలకు ఉచితంగా చికిత్స అందించే ఏర్పాటుచేశారు. అది అవసరం మేరకు కిడ్నీ బాధితులందరికీ సరిపడే స్థాయిలో, అందుబాటులో లేవని చెప్పొచ్చు.పాలకులు ఈ విషయంలో శ్రద్ధ తీసుకొని అటు కిడ్నీల వ్యాపారానికి ఫుల్‌స్టాప్ పెట్టించడమేకాక ఇటుప్రభుత్వపరంగా చర్యలు తీసుకొని మార్పిడి చికిత్ససామాన్యులకు అందుబాటులోకి వచ్చేలా చేయాల్సిన అవసరం ఉంది.

ఒక గొప్ప జాతిగా మారాలనుకున్న దేశ ప్రజలకు సామూహిక క్రమశిక్షణ అన్నది అత్యావశ్యకమైన నిబంధన.


మహాత్మాగాంధీ

జీవితంలో ప్రతి నిముషాన్ని వ్యర్థం చేయక ఉపయోగించుకో. లేకుంటే నీవు వృధా చేసినట్టి కాలం భవిష్యత్తులో నీ అదృష్టాన్ని తారుమారు చేయగలదు.


నెపోలియన్

## ప్రజావాక్కు



### నకిలీలను అరికట్టాలి

ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రుతుపవనాలుఅనుకూలించడంతో రైతన్నలు గంపెడాశలతో ఉన్నారు. అయితే నకిలీ విత్తనాలు, ఎరువుల బెడద కంటిమీద కునుకులేకుండా చేస్తుంది. నారుమళ్లకు సమయం దగ్గర పడుతున్న కొద్దీ మరింత ఆందోళన చెందుతున్నారు. నకిలీలను అరికట్టడంలో ప్రభుత్వాధికారులు మీనమేషాలు లెక్కించడం బాధాకరం. రైతు భరోసా కేంద్రాలు ఉత్సవ విగ్రహాలను తలపిస్తున్నాయి. తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియని అయోమయంలో రైతన్నలు కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకొని నకిలీల బెడద నుండి రైతన్నలను ఆదుకోవాలి.

-యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

### జీవ ఇంధనాన్ని పెంచాలి

భారత్ జి20 సాక్షిగా మరో గొప్పముందు అడుగు వేసింది. అదే జీవ ఇంధన కూటమి. ప్రపంచంలో 85 శాతం జీవ ఇంధనం అమెరికా, బ్రెజిల్, భారత్ లాంటి దేశాల నుండి వస్తుంది. మామూలుగా జీవఇంధనం అనేది పంటల వ్యర్థాలానుండి మొక్కలవ్యర్థాల నుండి జంతువులవ్యర్థాల నుండి వస్తుంది.దీనివల్ల రైతుల ఆదాయం పెరిగే అవకాశం ఉంది. ఇథనాల్ ఉత్పత్తి ఊపందుకునే అవకాశంఉంది. అంత మాత్రమే కాదు. విదేశీ నిల్వలు కూడా ఆదా అయ్యే అవకాశం ఉంది.ఇటీవలకాలంలో ఇథనాల్‌ఉత్పత్తి 38మెట్రిక్ టన్నుల నుండి 438 మెట్రిక్ టన్నులకు పెరగడం గమనార్హం. ఇంటర్‌నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ కూడా జీవ ఇంధన ఉత్పత్తి 2030 నాటికి మూడు రెట్లు పెరగాలి.

-భారత అవినాష్, జనగామ

### పొదుపు పథకాలపై అవగాహన అవసరం

భారత తపాలా శాఖకు సుమారు రెండు శతాబ్దాల చరిత్ర ఉంది. అప్పడి నుండే ప్రజలకు పొదుపు అవశ్యకతను, విధానాన్ని మొదలుపెట్టింది.సామాన్య ప్రజలకు అందుబాటులో గ్రామాలలో కూడా అన్ని సదుపాయాలు ఉన్నాయి.పొదుపుకు రక్షణ,భరోసా, జవాబుదారీ గల అతిపెద్ద బ్యాంకు. వాటివిధానాలు చాలా పగడ్బందీగా ఉంటాయి. వడ్డీ మీద అతి ఆశతో చదువుకున్నవారు సైతం బినామీ రకరకాల పేర్లతో నడుస్తున్న స్కీమ్స్, చిట్స్, ప్లాన్స్ పూర్తి భద్రత విధానాల్ని చూడకుండా మోసపోతున్నారు.

-బొల్లోజు మేఘానాథం, విశాఖపట్నం

### అక్రమ కట్టడాలను నిర్మూలించాలి

తెలంగాణ రాష్ట్రంలోని మండల కేంద్రాలలో ఉన్న వివిధ రకాలైనకాలనీలలో ప్రభుత్వంపంచిన ఇండ్లస్థలాలలో కొంత మంది కొన్ని గజాలస్థలాలు దౌర్జన్యంగాఆక్రమించుకొని మరుగుదొడ్లు, స్నానం గదులను నిర్మించడం జరిగింది. ఇట్టి విషయమై పోలీసు స్టేషన్,రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా కూడా న్యాయంజరగడంలేదు. మధ్యదళారీలు, భూకబ్జాదారులు వారికున్న ఇంటి స్థలం కొలతలతో కన్నా పక్క ఇంటి వారి స్థలాన్ని ఆక్రమించడం జరుగుతుంది. దాదాపుగా 15 గజాల స్థలం ఆక్రమించడం జరుగుతుంది. కనుక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాలనీలలో ఉన్నఇంటి స్థలాలలో కొనుగోలుదారులు, అమ్మకందారుల ద్వారా తిరిగి ఫిర్యాదులు స్వీకరించాలి. ఇంటి స్థలాల సమస్యలను అక్రమకట్టడాలను నివారించాలి. కాలనీలలో ప్రభుత్వ రికార్డులప్రకారం ఎవరిస్థలంఎంత ఎవరు ఆక్రమిస్తున్నారు, అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారో చూసికూల్చివేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

### జనరల్ బోగీలను పెంచాలి

నిత్యం దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రయాణీకులు రైళ్ల ద్వారా రాకపోకలు సాగిస్తున్నారు.జనరల్‌బోగీల్లో ప్రయాణించే సామాన్యుల పరిస్థితి దయనీయంగాఉంది.సీట్లు తక్కువగా ఉండటం, స్థలం లేకపోవడం, తొక్కిసలాటలు,గాయాలు, కొన్ని సందర్భాల్లో ఊపిరాడక చిన్నారుల ప్రాణాలుపోయిన సందర్భాలున్నాయి. రెండో అతిపెద్ద రవాణా వ్యవస్థగా ఉన్న రైల్వేలు ప్రజలకు అందిస్తున్న సేవలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. అదే సమయంలో, దూరప్రాంత ప్రయాణాలకు అనువుగా ఉండే అనేకరైళ్లలో స్లీపర్‌క్లాస్ బోగీల కుదింపు వేగంగా జరుగుతోంది. స్లీపర్ బోగీలను క్రమంగా తగ్గిస్తూ వస్తున్నారు.ఫలితంగా సీటు లేదా బెర్త్ దొరక్క ప్రయాణికులు ఇబ్బందిపడుతున్నారు.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### పెరుగుతున్న ఆహార ద్రవ్యోల్బణం

సామాన్య ప్రజానీకం జీవన పరిస్థితులపై తీవ్ర ప్రభావం చూపే ఆహార ద్రవ్యోల్బణం నానాటికీ పైపైకే ఎగబాకుతుండడం తీవ్ర ఆందోళనకరం. కేంద్రప్రభుత్వం తాజాగా విడుదల చేసిన గణాంకాల ప్రకారం ఆహారద్రవ్యోల్బణం ఏప్రిల్ నెలలో 8.70 శాతానికి చేరుకుంది. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే పెరుగుదల నమోదైంది. గడిచిన నాలుగు నెలల కాలంలో ఈ స్థాయిలో ఆహార ద్రవ్యోల్బణం నమోదుకావడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ప్రైవేటు బడులలో ఫీజుల మోత!

**విద్య,వైద్యం పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోనే ప్రపంచంలోని అనేక అభివృద్ధి చెందిన దేశాల్లో ఉన్నాయి. అందరికీ ఉచితనాణ్యమైన విద్య అందేలాచూడాలి. తద్వారా ఎదగడానికి సమాన అవకాశాలు కల్పించబడాలి. విద్య వ్యక్తికి వ్యక్తిత్వాన్ని, జీవనోపాధిని కల్పించాలి. సంస్కారవంతంగా తీర్చిదిద్దబడాలి. ప్రభుత్వం ఉదాసీనత వీడనంత కాలం ఇది సాధ్యపడదు. పేదరికం దూరం చేయనంతవరకు విద్యారంగం ఆశించినంత అభివృద్ధిసాధించలేదు. ఈవిషయంలో నూతనంగా ఏర్పడినప్రభుత్వమైనా కఠినచర్యలతో విద్యను ఒకేగొడుకు కిందికి తెచ్చి' కామన్ స్కూల్‌విధానాన్ని ప్రవేశపెట్టాలి. ప్రైవేట్ విద్యను పూర్తిగా ప్రభుత్వాధీనంలోకి తీసుకోవాలి. అప్పుడే పేద, మధ్యతరగతి వాళ్లకు న్యాయం జరుగుతుంది.సమాన అవకాశాలు దొరుకుతాయి.**


మేకిరి దామోదర్

ప్రాథమిక విద్య బలంగా ఉంటే ఎంతటి ఉన్నత విద్యనైనా అలవోకగా అభ్యసించవచ్చు. ఇష్టపడి నేర్చుకున్న విషయం ఏనాటికి మరుపురాదు. విద్య బాల బాలికందరి హక్కు. విద్యతోనే బాలబాలికలకు విజ్ఞానం దక్కుతుంది. విశ్వ సౌభాగ్యానికి విద్యార్థి పట్టుకొమ్మ. మన దేశంలో విద్య ఉమ్మడి జాబితాలో ఉంది. నిధుల కేటాయింపు కూడా ఆ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెచ్చిస్తాయి. అలాగే విద్య ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ రంగాలచే అందించబడుతుంది. ప్రభుత్వ అజమాయిషీ కొరవడి రెంటికి చెడ్డ రేవడిలా రెండు రంగాల్లోనూ కునారిల్లిపోతుంది. రాజ్యాంగంలో పొందుపరిచిన ఉచిత నాణ్యమైన విద్య, సమాన అవకాశాలు అందని ద్రాక్షగా మారుతోంది.ప్రభుత్వ విద్యారంగంలో పాఠశాలల్లో ఉచిత విద్యతో పాటు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తులు, వర్కుబుక్కులు, తదితర సౌకర్యాలు అందింబడుతున్నాయి. అయినా ఏ యేడాదికి ఆయేడాది ప్రభుత్వరంగంలో చదువుతున్న విద్యార్థుల సంఖ్య పడిపోతున్నది. దీనిలో అనేక మేనేజ్మెంట్లలో కుల, మత, లింగ, బేధాలతో గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు ప్రభుత్వరంగంలోనే ఒక దానికి మరో సంస్థ పోటీగా ఏర్పడినవి. మౌలిక వసతులు, ఉపాధ్యాయులు, సిబ్బంది కొరతతో ప్రభుత్వ విద్య కొనసాగుతుంది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించాక ప్రధానంగా కేజి టు పీజీ వరకు ఉచిత నాణ్యమైన విద్య అందిస్తామని,అటెండర్ పిల్లలనుంచి కలెక్టర్ పిల్లలవరకు సర్పంచ్ పిల్లల నుండి సిఎం పిల్లల వరకు అంతా ఒకే బెంచీ (తరగతి గది)లో చదివేలా 'కామన్ స్కూల్' తీసుకొస్తామన్న మాటలు దశాబ్దకాలం గడిచినా అమలుకు నోచుకోలేదు. అంగన్‌వాడీలను సర్కారు బడుల్లో విలీనం చేయకపోగా, ఆరు సంవత్సరాలు నిండిన వారినే చేర్చుకోవాలన్న నిబంధనలు శాపంగా మారినాయి. ప్రభుత్వ విద్యను పరిరక్షించడంలో పాలకుల ఉదాసీనతతో ప్రైవేటు విద్యాసంస్థలకు వరంగా మారింది. తల్లిదండ్రులకు స్తోమత లేకపోయినా భారీగా ఫీజులు పెంచినా భరిస్తూ పంపుతున్నారు. ఇలా ప్రభుత్వాలు విద్యాపరిరక్షణకు నిధులు పెంచడంలో,ప్రజల్లో నమ్మకం కల్పించడంలో విఫలమయ్యారని విద్యావేత్తలు భావిస్తున్నారు. మన రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ బడుల్లో ఫీజుల మోత ఆకాశాన్ని అంటుతున్నది.ప్లేస్కూల్, ఎల్‌కెజి, యూకెజి మొదటి తరగతి నుంచి పదోతరగతి వరకు డొనేషన్లు, అభివృద్ధి ఛార్జీలతోపాటు పాఠ్యపుస్తకాలు, దుస్తులు, బూట్లు, బెల్టులు పేరిట తల్లిదండ్రుల జేబులకు భారీగా చిల్లులు పడుతున్నాయి. పాఠశాలకు ఉన్న డిమాండ్‌ను బట్టి ఫీజులను ఇష్టానుసారంగా పెంచేస్తున్నారు. ప్రభుత్వం రుసుములు పెంచడంపై నియంత్రణ పాటించకపోవడం వాటికి అనుకూలంగా మారింది. 2024-25 విద్యా సంవత్సరం నుంచి కొన్ని పాఠశాలలు ఏకంగా 25 శాతం వరకు ఫీజులను పెంచేశాయి. గ్రామీణ, పట్టణ ప్రాంతాలతోపాటు నగరాల్లో ఇదే పరిస్థితి ఉంది. నగరాల్లో పలు కార్పొరేట్ పాఠశాలలు 45 నుంచి 50 శాతం పెంచేస్తున్నాయి. ఇలా యేటా పాఠశాలల్లో రుసుములు పెంచడం ఆనవాయితీగా మారిపోయింది. దీనికంటూ నిర్ణీత ప్రాతిపదిక ఏమీ లేదు. మరోవైపు యూనిఫాంలు, పుస్తకాలు బ్యాగుల ధరలను పెంచేస్తున్నాయి. రూ. 200లకు లభించే చిన్నారుల బూట్లకు రూ. 500 నుంచి రూ.1000 వరకు, మూడు జతల యూనిఫామ్‌లకు రూ.3000,టై, బెల్టు రూ.300చొప్పున ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. తల్లిదండ్రులు వేడుకుంటున్నా వినడం లేదు. ప్రత్యేకంగా తయారు చేయించామని పాఠశాల చిహ్నం ఉన్నందున ఇక్కడే కొనుగోలు చేయాలని ఖరాఖండిగా చెప్తున్నారు. పుస్తకాలు సైతం బయటి మార్కెట్లో కొనడానికి ఒప్పుకోవడం లేదు. తాము చెప్పిన ముద్రణ సంస్థ పుస్తకాలనే కొనాలని అంటున్నాయి. ఇలా పెంచిన రుసుములు అదనపు బాదుడుతో సామాన్య, మధ్యతరగతుల ప్రజలపై పెను భారం పడుతుంది. కొందరు అప్పులు చేసి మరీ పిల్లల ఫీజు చెల్లిస్తున్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల పెంపుదలపై ఎలాంటి నియంత్రణ లేకపోవడం యాజమాన్యాలకు వరంగా మారింది. తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటున్నారు. పాఠశాలల ఫీజులు వసూలు నియంత్రణ చట్టాన్ని తేవాలని 2022 జనవరి 17వ తేదీన జరిగిన మంత్రి మండలి సమావేశంలో అప్పటి మంత్రులు 11 మందితో ఉపసంఘం ఏర్పరిచింది. ఆ సిఫారసులు అమలు కావడం లేదు. కొన్నిపాఠశాలల్లో ప్లేస్కూల్‌కు రూ. ఒక లక్ష, తరగతికి రూ. 2.5 లక్షలుగా ఆపై తరగతుల వారీగా పెంచుకుంటూపోతున్నారు. అందరికీ ఉచితంగా అందించవలసిన విద్యను వ్యాపారంగా మార్చారు. మరో వైపు ప్రైవేట్, కార్పొరేట్ బడులు గుర్తింపు, అనుమతి లేని పాఠశాలలు పుట్టగొడుగుల్లా పట్టుకొస్తున్నాయి. విద్యాసంవత్సరం ప్రారంభంలోనే వ్యాపారం మొదలు పెట్టినారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు ఏ ఒకటో రెండో బ్రాంచ్లకు అనుమతులు తీసుకొని వేరు వేరు చోట్ల అనేక బ్రాంచ్లను నిర్వహిస్తున్నారు. కనీస రక్షణ లేని బహుళ అంతస్తుల భవనాలలో తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు ఎస్టాబ్లిష్‌మెంట్ రికగ్నైజేషన్ అడ్మిషన్ అండ్ కంట్రోల్ ఆఫ్ స్కూల్ అండర్ ప్రైవేట్ మేనేజ్‌మెంట్ స్కూల్స్ యాక్ట్ 1993 ప్రకారం నివాసభవనాల్లో తరగుతులు నిర్వహించకూడదు. తరగతుల నిర్వహణకు అనుమతులు ఇవ్వకూడదు. ఈ నిబంధనలకు విరుద్ధంగా కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు ఫైర్ సేఫ్టీ అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు లేవు. ఆటస్థలం లేకపోవడంతో శారీరక వ్యాయామం, మానసిక వికాసం లేక మెజారిటీ పిల్లలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా సైన్స్ ప్రయోగశాలలు మచ్చుకైనా కనిపించవు. తాగునీరు సైతం విద్యార్థులే సమకూర్చుకోవాల్సి వస్తుంది. ఇక మరుగుదొడ్లు, మూత్రశాలలు కంపు కొడుతున్నాయి. ఇలాగుర్తింపు, సౌకర్యాలు లేని పాఠశాలను వెంటనే రద్దుచేయాలి.విద్యాసంవత్సరం ప్రారంభంలో విద్యాశాఖ అధికారులు హడావుడి చేసి మళ్లీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిపోతుంది. కావున ఈ ఫీజుల దోపిడీని ఆపేలా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలను వెంటనే కట్టడిచేయాల్సి ఉంది.ఇటు ప్రభుత్వ, అటు ప్రైవేట్, కార్పొరేట్ విద్య కూడా అరకొర సౌకర్యాలతోనే నడుస్తున్నది.కానీ ఫీజులు రాబట్టడంలో మాత్రం జలగల్లా పీక్కు తింటున్నారు.ప్రభుత్వం వెంటనే కట్టడి చేయాల్సి ఉంది. విద్య,వైద్యం పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోనే ప్రపంచంలోని అనేక అభివృద్ధి చెందిన దేశాల్లో ఉన్నాయి. అందరికీ ఉచితనాణ్యమైన విద్య అందేలాచూడాలి. తద్వారా ఎదగడానికి సమాన అవకాశాలు కల్పించబడాలి. విద్య వ్యక్తికి వ్యక్తిత్వాన్ని,జీవనోపాధిని కల్పించాలి. సంస్కారవంతంగా తీర్చిదిద్దబడాలి. ప్రభుత్వం ఉదాసీనత వీడనంత కాలం ఇది సాధ్యపడదు. పేదరికం దూరం చేయనంత వరకు విద్యారంగం ఆశించినంత అభివృద్ధిసాధించలేదు. ఈ విషయంలో నూతనంగా ఏర్పడినప్రభుత్వమైనా కఠిన చర్యలతో విద్యను ఒకేగొడుకు కిందికి తెచ్చి'కామన్‌స్కూల్' విధానాన్ని ప్రవేశపెట్టాలి. ప్రైవేట్ విద్యను పూర్తిగా ప్రభుత్వాధీనంలోకి తీసుకోవాలి. అప్పుడే పేద, మధ్యతరగతి వాళ్లకు న్యాయం జరుగుతుంది.సమాన అవకాశాలు దొరుకుతాయి. ●



# ఇసుక లారీలతో ప్రజల ప్రాణాలకు ముప్పు!

కామిడి సతీష్‌రెడ్డి

ఇసుక లారీలు ప్రజల పాలిట మృత్యు కుహరాలుగా మారుతూ ఉన్నాయి. పది రోజుల క్రితం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఇసుకలారీ అదుపుతప్పి రోడ్డు పక్కన నిల్చున్నవారి మీదికి రావడం వల్ల ముగ్గురు లారీకింద పడి మరణించారు. మరికొంత మంది క్షతగాత్రులు కావడం జరిగింది. కోట్లాది రూపాయలతో వేయించిన రోడ్లు లారీల ప్రయాణం వల్ల ధ్వంసం అవుతూ రోడ్డు ప్రమాదాలకు కేంద్ర బిందువుగా నిలుస్తూ ఉన్నాయి. నియమ నిబంధనలు ఉల్లంఘిస్తున్న లారీల డ్రైవర్లు మద్యం సేవించి లారీలు నడిపి అమాయకుల చావుకు కారణంగా నిలుస్తూ ఉన్నాయి.రోడ్ల మీద ప్రయాణించేవారు ప్రాణాలుఅరచేతిలో పెట్టుకుని ప్రయాణం చేస్తూ ఉన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ నేపథ్యంతోపాటు కొంత పారిశ్రామికంగా అభివృద్ధిలో ముందంజలో ఉన్న కొన్ని జిల్లాల్లో ఇసుక క్వారీలు ఉన్నాయి. ఇక్కడ నుండి వేలాది లారీలు, టిప్పర్ల ద్వారా ఇసుక నిత్యం వివిధ ప్రాంతాలతోపాటు మహారాష్ట్ర సరిహద్దురహదారులు అధికంగా ఉన్నాయి. ఇవన్నీ పలు ప్రాంతాలకు అనుసంధానమైన రహదారులు కావున నిత్యం రోడ్లు రద్దీగా ఉంటున్నాయి.జిల్లా కేంద్రానికి అతి సమీపంలో థర్మల్ విద్యుత్ కేంద్రం, సింగరేణి అదే విధంగా కాళేశ్వరం ప్రాజెక్టుల పనులనిమిత్తం వినియోగించబడే వివిధ వాహనాలతోపాటు ప్రజారవాణాకు సంబంధమైన వాహనాలు కూడా ఎక్కువగాఉండటంతో ప్రధాన రహదారులపై రద్దీ ప్రభావం ఎక్కువగా ఉంది. ముఖ్యంగా థర్మల్ విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగించే బొగ్గు లారీలు జిల్లారోడ్లపై విపరీతంగా నడుస్తున్నాయి.ఇవే కాకుండా వివిధ పట్టణాలకి ఇసుక రవాణాకై కూడా భారీ నుండి అతి భారీ లారీలను, వివిధ రకాల వాహనాలను వినియోగిస్తున్నారు. అధిక లోడ్‌తో కూడిన లారీలు, ఇతర భారీవాహనాలు ఇష్టానుసారంగా అడ్డూఅదుపు లేకుండా వేగంగా వెళ్లడం ద్వారా ప్రమాదాలు తరచుగా జరిగి నెలకు సుమారు ఇరవైకిపైగా ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్లపై మూగజీవులు సైతం వాహనాలు ఢీకొని మరణిస్తున్నా యి. పూర్తిస్థాయిలో అవగాహన లేకుండా ఎలాంటి పర్యవేక్షణ లేక నిర్లక్ష్యపు భావనతో సంబంధిత లారీడ్రైవర్లు హద్దుమీరిన పోకడలతో లారీలను నడుపుతుండడం వల్ల ఇలాంటి సంఘటనలు పదేపదే పునారావృతం అవుతున్నాయి. జిల్లాప్రజలు పలుమార్లు రోడ్డు, రవాణా సంబంధితశాఖ అధికారులకు ప్రజా ప్రతినిధులకు లారీప్రమాదాల సమస్యల గురించి విన్నపాలు చేసినా నామమాత్రపు చర్యలు తీసుకుంటున్నారేతప్ప పూర్తి స్థాయిలో పటిష్టమైన చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు. రహదారుల ఇరుపక్కలకు క్రాసింగ్‌లవద్ద హెచ్చరికల బోర్డులు, రోడ్డుభద్రతా నియమాలు,ట్రాఫిక్ విధానాలకు సంబంధించిన సూచికలను ఏర్పాటు చేయాలి. గ్రామీణ ప్రాంతాల్లో జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో స్పీడ్‌బ్రేకర్లను ఏర్పాటు చేయాలి. ట్రాఫిక్, రోడ్డు రహదారుల శాఖ అధికారులు, పోలీసు యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తూ లారీలపర్మిట్‌ను, డ్రైవర్‌ధృవీకరణ పత్రాలను పరీక్షించాలి. భారీ వాహనాల కండిషన్‌ను విధిగా తెలుసుకోవాలి. లారీలు, మిగతా భారీ వాహనాలను ప్రధాన రహదారులపై వెళ్లుటకు కొన్ని ట్రాఫిక్ ఆంక్షలతోపాటు సమయానుకూలంగా నిబంధనలు విధించాలి. నిత్యం పోలీసుశాఖ లారీ డ్రైవర్‌లకు మద్యం తాగి లారీలు నడపకుండా ఉండేలా అవగాహన కల్పించి, మద్యం సేవించి పట్టుబడిన వారి లారీలను సీజ్ చేయాలి. ●

# రాజ్యాంగ సూత్రాలను విస్మరిస్తున్న పాలకులు


డా॥ కత్తి పద్మారావు

భారత ప్రధాని నరేంద్రమోడీ 20-05-2024న భువనేశ్వర్‌లో మాట్లాడుతూ కాషాయ జెండా దక్షిణాదిన కూడా విస్తరిస్తూ ఉంది అని అన్నారు. దానికి ఈ అంశం దక్షిణాది సామాజిక, సాంస్కృతిక, తాత్విక, భాషా చైతన్యాలకు భిన్నంగా ఉంది. కారణం కాషాయీకరణ అంటే హిందూమతోన్మాద భావజాల రాజకీయ వ్యాప్తి అని అర్థం. దీనికి దక్షిణ భారత చరిత్ర పూర్తి భిన్నం. రాజకీయ ఎత్తుగడలతో కాషాయ జెండా అక్కడక్కడా ఎగరొచ్చేమోకానీ మతోన్మాద భావజాలాన్ని దక్షిణ భారతం అంగీకరించదు. ముఖ్యంగా మొత్తం భారతదేశంలోనే దళిత రాజకీయశక్తి, స్త్రీల రాజకీయ చైతన్యం, ఓబిసి రాజకీయ ప్రస్థానం విస్తృతమవుతుంది. కొన్ని సందర్భాల్లో బిజెపికి కొన్ని సీట్లు దక్షిణాదిలో రావచ్చు. అంతమాత్రాన వింధ్య పర్వతాలు దాటి హిందూ మతోన్మాద రాజకీయాలు విస్తరిస్తాయి అనుకోవడమే భ్రమే అవుతుంది. నిజానికి 2019 లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం దక్షిణాది 131 లోక్‌సభ స్థానాలకు గాను 29 సీట్లు బిజెపికి వచ్చాయి. ఈసారి అన్ని కూడా రావనేది కనిపిస్తున్న వాస్తవం.ఎందుకంటే అప్పుడు కర్ణాటకలో ఎక్కువ సీట్లు వచ్చాయి. ఇప్పుడు కర్ణాటకలో అన్ని సీట్లు వచ్చే పరిస్థితి లేదు. సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ రాష్ట్రాన్ని కైవసం చేసుకుంది. ఇదే సందర్భంలో ఇదే రోజు న్యూఢిల్లీలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ దేశంలో మార్పుగాలి బలంగా వీస్తుందని, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకునేందుకు ప్రజలు సన్నద్ధులయ్యారని చెబుతున్నారు. ఈ ప్రకటనలో తప్పకుండా కొంత వాస్తవం ఉంది.ఎందుకంటే 2019 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి సంపూర్ణ మెజార్టీ సంపాదించిన దగ్గర నుండి రాజ్యానికి తూట్లుపొడవాలని పెద్ద ప్రయత్నం జరుగుతూ వచ్చింది. ఈ మొత్తం భారతదేశంలోని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ముఖ్యంగా పూలే, అంబేద్కర్, లోహియా, పెరియార్ లౌకికవాదులు గమనిస్తున్నారనేది సత్యం. నిజానికి దక్షిణ భారతదేశంలో అంతర్‌గర్భంగా బౌద్ధసంస్కృతి వికాసంఉంది.అందుకే దక్షిణ భారతంలో మత ఘర్షణలు ఎక్కువగా జరగలేదు.నరేంద్రమోడీ,రాహుల్ గాంధీ బౌద్ధం పేరుఎత్తకపోవడం, మహాత్మాపూలే, అంబేద్కర్ పేర్లు ఎత్తకపోవడంవలన ఈ పరిణామాలకు మేమేకర్తలం అనే భావన వారిలోఉంది. నిజానికి భారతదేశంలో వచ్చిన లౌకిక భావజాలం వెనుక పెద్ద కథేఉంది. ప్రధాని దళిత ఓబిసి గిరిజనుల ఎంపిలకు ఎక్కువసీట్లు ఇచ్చామని చెప్తున్నారు. అయితే భారతదేశవ్యాప్తంగా దళితులమీద ఆదివాసీల మీద ఓబిసిల మీద గతదశాబ్దంలో జరిగినన్ని దాడులు, హింస, అణచివేత, హక్కుల నిరాకరణ ఏస్థాయిలో ఉన్నాయో ప్రపంచ దేశాలే విస్తుపోయే క్రమంలో దళిత హక్కులను కాలరాసిన ఘటనలు భారతదేశం గుండెల మీద నెత్తుటి మరకలు మిగల్చలేదా? అందుకు పునరాలోచించగలరా? నిజానికి బీహార్‌లో ఈరోజు వస్తున్నఓబిసి చైతన్యం హిందు మతానికి అతీతమైనది కాదా? ఓబిసిలుగా చెప్పబడుతున్న బహుజనులు గొప్ప వృత్తికారులు. సమాజ భవితవ్యానికి మతం కంటె,ఆర్థికాభివృద్ధి, ఆర్థిక స్వావలంబన ముఖ్యం. కాని ఎన్డీయే ప్రభుత్వంలో కార్పొరేట్ శక్తులు విజృంభించి ఆర్థిక స్వావలంబనంపై ఉక్కుపాదంమోపాయి. నిజానికి అంబేద్కర్ భారతదేశాన్ని పునర్నిర్మించేసూత్రాలను రాజ్యాంగంలో పూర్తిగా పొందుపరిచారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 38ని ఆదేశిక సూత్రాలలో చేర్చడాన్ని ఆర్థిక ప్రజాస్వామ్య సాధనా కృషిలో భాగంగానే చూడాలి. 38వ ఆర్టికల్ క్లాజు-2లో పేర్కొన్నట్టు ప్రజల ఆదాయాలలో ఉన్న అంతరాలను నిర్మూలించడానికి, హోదాలు, సౌకర్యాలు, అవకాశాలలో ఉన్నఅంతరాలను నిర్మూలించడానికి రాజ్యంకృషిచేయాలనేది అంబేద్కర్ లక్ష్యం. మన లక్ష్యమైన ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని స్ఫూర్తిగా కలిగిన రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు చాలా విలువైనవి. ఆర్థిక రంగంలో సమానత్వం కోసమే రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాలను పొందుపరిచాం అన్నమాటలు అంబేద్కర్ ఆర్థిక విధానానికి అద్దంపడతాయి. స్టేట్ సోషలిజం భారతదేశపు సత్వరపారిశ్రామిక అభివృద్ధికి అత్యవసరం. ప్రైవేట్ వ్యాపార వర్గానికి అంతటి సామర్థ్యంలేదు. అసమానతలు పెరిగిపోతున్నాయి. అంబేద్కర్ చెప్పిన పారిశ్రామిక విధానాన్ని, భూపంపక విధానాన్ని, స్త్రీ పునర్జీవన సూత్రా లను విస్మరించిన ఎన్డీయే ప్రభుత్వం భారతదేశాన్ని కార్పొరేంట్ కబంధ హస్తాలలో ఇరికించింది.భారతదేశంలో స్వాతంత్ర్యం వచ్చాక దళిత బహుజనులలో ఆర్థిక స్వావలంబనం తగ్గుతూవచ్చింది. మానవ వనరులను, ప్రకృతి వనరులను ఉపయుక్తం చేసుకోవడంలో పూర్తిగా విఫలమైంది. ప్రధానంగా రాజ్యాంగంలోని 31వ ఆర్టికల్‌ను దశాబ్దభావ రాజకీ యాలు పూర్తిగా విస్మరించాయి. పౌరులు, స్త్రీ పురుషులు సమానంగా తమకు కావలసినంతగా జీవనాధార సాధనాలపట్ల హక్కు కలిగి ఉంటారు. కమ్యూనిటీకి చెందిన భౌతిక వనరుల యాజమాన్యం,కంట్రోలు ఉమ్మడి శ్రేయస్సుకు తోడ్పడేలా ఉంటాయి. ఆర్థికవ్యవస్థ పనితీరు సామాన్యులకు హానికలిగించే విధంగా సంపద, ఉత్పత్తి సాధనాల కేంద్రీక రణకు దారి తీయదు. స్త్రీ పురుషులిద్దరికి సమాన పనికి సమాన వేతనం చెల్లించబడుతుంది. అంబేద్కర్ తత్వశాస్త్రంలో తొమ్మిది అంశాలు మూడుఅంచెలుగా వచ్చాయి. స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వం మొదటిఅంచనా.విద్య సమీకర ణలు పోరాటం రెండవ అంచనా, బుద్ధం, ధర్మం, సంఘం మూడవ అంచనా. మొత్తం తొమ్మిది అంశాలుగా ముందుకువచ్చాయి.అంబేద్కర్ సామాజిక మానవ వాదానికి ఇవి తొమ్మిది మెట్లుగా పేర్కొనబడ్డాయి. అణగదొక్కబడిన ప్రజల అభ్యున్నతికి సంబంధించిన అంశాలు ముందుకువచ్చినప్పుడల్లా వారి అణచివేతనుండి వారిని లేవనెత్త పూనుకొన్నప్పుడల్లా ఈ సూత్రాలను అన్వయించారాయన. ఈ సూత్రాలను భారత సమాజం మొత్తంగా అభివృద్ధి చెందడానికి కూడా ఉపయుక్తంచేశారు.ఇకపోతే అంబేద్కర్ తన సిద్ధాంత సారాన్నంతా కులనిర్మూలన మీద కేంద్రీకృతం చేశారు. హిందూ మతసారాన్ని ఆయన కులవాదంగా అర్థం చేసుకున్నారు. భారతదేశానికి రాజకీయ స్వాతంత్ర్యం వచ్చినా సాంఘిక బానిసత్వం పోనిదే భారతదేశానికి విముక్తి లేదని ఆయన సిద్ధాంతీకరించారు. నిజానికి రాజ్యాంగకర్త ఆలోచనలు భారత సమాజానికి పునాదులు. పునాదులు మరిచి రాజకీయప్రచార ఆర్భాటంతో విధ్వంసాన్ని నిర్మాణాత్మకంగా ప్రచారం చేసుకున్నంత మాత్రాన ప్రజలునమ్మరు. విద్య పెరిగే కొద్దీరాజ్యాంగ సూత్రాలు అర్థమయ్యేకొద్దీ, స్త్రీలలో చైతన్యం పెరిగే కొలదీ, వాగ్దానాలని, నినాదాలను ప్రజలు నమ్మరు. మతాధిపత్యం ఎంత ప్రమాదమో కులాధిపత్యం అంతేప్రమాదం. మతాధి పత్యం, కులాధిపత్యం కంటే ఇప్పుడు కార్పొరేట్ ఆధిపత్యం భారతదేశాన్ని కుదిపివేస్తుంది. కార్పొరేట్‌ల మూలసూత్రం రిజర్వేషన్‌లను రద్దుచేయడం. భారత రాజ్యాంగం ప్రసాదించిన హక్కులలో ప్రధానమైనవి విద్య,ఉద్యోగాలలో రిజర్వేషన్ పొందడం. ముఖ్యంగా సంక్షేమం అనేది ప్రభుత్వానికి కట్టే పన్ను నుండి పేదల అభ్యున్నతికి ఉపయోగపడేది. నల్లడబ్బు, భూస్వాములు, బడా పెట్టుబడిదారులు, కార్పొరేట్ శక్తులు భారతదేశంలో పన్నుకట్టడం లేదు.పన్ను కడుతున్నది మధ్యతరగతిప్రజలు, ఉద్యోగస్తులు. ఉద్యోగ వ్యవస్థనే రద్దు చేశాక ప్రభుత్వానికి ఆదాయం ఎక్కడ నుండి వస్తుంది అని అంబేద్కర్ ప్రశ్నించారు. నిజానికి కార్పొరేట్ వ్యవస్థకు బానిసత్వం, ఎవరు గెలుస్తారన్నది ముఖ్యంకాదు. పేదరిక నిర్మూలన, అస్పృశ్యతా నిర్మూలన, ఉత్పత్తి పెంపుదలకు రాబోయే ప్రభుత్వాలు ప్రాధాన్యమిస్తూనే భారత రాజ్యాంగ పరిరక్షణకు నిజాయితీగా కట్టుబడి ఉన్నప్పుడే దేశం ప్రపంచదేశాల పంక్తిలో తలఎత్తుకొని నిలబడగలుగుతుంది. ●

## జాతీయస్థాయిలో 31వ ర్యాంక్

**పొన్నూరు, మే 28,(ప్రభాతవార్త):**



చదువుకు ప్రాంతం, మతం, కులం, ధనిక, పేద అనే తేడా ఏమీ ఉండదని, తెలివి తేటలు ఎవరి సొత్తు కావన్న నిజాన్ని గ్రామీణ ప్రాంతానికి చెందిన చందు రవితేజ నిరూపించాడు. ఐసీడబ్ల్యుఎ(కాస్ట్ అండ్ మేనేజిమెంట్ ఎకౌంట్స్)లో ఆల్ ఇండియా స్థాయిలో 31వ ర్యాంక్ సాధించి తన సత్తా చాటాడు. మండల పరిధిలోని వెల్లలూరు గ్రామానికి చెందిన చందు శ్రీనివాసరావు-వెంకట శివకామాక్షి కుమారుడు చందు రవితేజ ఆల్ ఇండియా ర్యాంక్ సాధించడం పట్ల గ్రామస్తులు, బంధువులు, స్నేహితులు, ఆప్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చిన్న నాటి నుండి మంచి తెలివి కలిగిన విద్యార్థిగా ఉపాధ్యాయుల మదిలో మెదిలాడు. పొన్నూరు పట్టణంలోని ఎన్ఎన్టి పబ్లిక్ స్కూల్‌లో పదోతరగతి మంచి మార్కులతో పూర్తి చేసిన రవితేజ ఇంటర్మీడియెట్‌ను గుంటూరులోని మాస్టర్ మైండ్స్ జూనియర్ కళాశాలలో చదివాడు. ఆ తర్వాత ఐసీడబ్ల్యుఎ కోర్సులో చేరాడు. ఈ కోర్సులో మొత్తం మూడు స్టేజిలుంటాయి. అందులో మొదటిది సీఎంఏ ఫౌండేషన్, రెండవది సీఎంఎ ఇంటర్, మూడవది సీఎంఏ ఫైనల్ ఉంటాయి. చందు రవితేజ సీఎం ఇంటర్‌లో జాతీయస్థాయిలో 31వ ర్యాంక్ సాధించి మంచి పేరు గడించారు. ఇటీవల కలకత్తాలోని సైన్స్ సిటీ ఆడిటోరియంలో జరిగిన స్నాతకోత్సవంలో తల్లిదండ్రుల సమక్షంలో మెడల్‌ను, ర్యాంక్ సర్టిఫికెట్‌ను అతిథుల చేతుల మీదుగా అందుకున్నాడు.

## రోడ్డు ప్రమాదాలతో రక్తసిక్తమవుతున్న రహదారులు

**: జనసేన నాయకుడు పెంటేల బాలాజీ**

**చిలకలూరిపేట, మే 28, ప్రభాతవార్త:**



రాష్ట్రంలో రహదారులు రోడ్డు ప్రమాదాలతో రక్తసిక్తమవుతున్నాయని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ప్రమాదంలో జరిగిన రక్తపు చారలు ఆరకముందు అదే ప్రదేశంలో మరో ప్రమాదం జరిగి రోడ్డు రక్తసిక్తమవుతున్నాయన్నారు. రోడ్డు ప్రమాదాల నుంచి ప్రజలను కాపాడటానికి ఏర్పాటు చేసిన రోడ్డు భద్రతా కమిటీల సమావేశాలు మొక్కుబడిగా జరగటం, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం కూడా కారణమని బాలాజీ మండిపడ్డారు. ఒక రోడ్డు ప్రమాదం అనేక కుటుంబాలను రోడ్డున పడేలా చేస్తుందని,ప్రమాదాలను మానవతప్పిదాలుగా చిత్రీకరించడం అధికారులకు షరా మాములైందని బాలాజీ ధ్వజమెత్తారు. జాతీయ రహదారుల నిర్వహణా లోపం స్పష్టంగా కనిపిస్తుందని, భారత్‌లో ఏటా 15లక్షల మంది రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్నారన్నారు. నిత్యం జాతీయ రహదారులపై భారీ వాహనాలను నిలిపివేసి ఉండటం కూడా ప్రధాన కారణమన్నారు. రవాణాశాఖలో, పోలీస్ శాఖలో అవినీతికి అంతే లేదని బాలాజీ మండిపడ్డారు. లైసెన్స్‌ల జారీ నుంచి ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల తనిఖీ తదితర అంశాలలో నిభంధనలు ఉల్లంఘించిన వారిని కూడా ఉపేక్షించి మాముళ్ల మత్తులో అధికారుల జోగుతున్నారన్నారు. చేతులు కాలాక అకులు పట్టుకొని ఉపయోగం లేదని, ముందస్తుగానే రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు చిత్తశుద్ధితో చర్చలు చేపట్టాలని బాలాజీ సూచించారు.

## ఆకలి రహిత ప్రపంచమే మలబార్ లక్ష్యం

**గుంటూరు విద్య,మే 28,ప్రభాతవార్త**




"ఆకలి రహిత ప్రపంచం" సాధన దిశగా మలబార్ గ్రూప్ చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు 51,000పోషకాహార ప్యాకెట్లను పంపిణీ చేయడానికి నిర్ణయించింది.ఈ కార్యక్రమం ద్వారా ప్రతిరోజు నిరుపేదలకు పుష్టికరమైన భోజనాన్ని అందిస్తున్నారు. ఇకపై ఈ కార్యక్రమం మరింత మంది ప్రజలకు మరియు నగరాలకు విస్తరించబడుతుంది. ఐక్యరాజ్యసమితి సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్-2 జీరో హంగర్ ప్రోగ్రాంకు మద్దతుగా ప్రారంభించబడిన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం కింద ప్రస్తుతం 31,000 ఆహార ప్యాకెట్లు పంపిణీ చేయబడుతున్నాయి.ఇకపై ఈ సంఖ్యను పెంచుతూ 51,000పుష్టికరమైన ఆహార ప్యాకెట్లు పంపిణీ చేయబడతాయి.మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ స్టోర్‌లో మే 28న జరిగిన "వరల్డ్ హంగర్ డే"కార్యక్రమాన్ని గుంటూరులో డాక్టర్ రాయపాటి మమత,పెద్ది రమణరావు ఈ విస్తరణ ప్రణాళికను అధికారికంగా ప్రారంభించారు.స్టోర్ హెడ్ నదీర్,మార్కెటింగ్ మేనేజర్ గోపి కిరణ్ కార్యక్రమానికి అతిథులకు స్వాగతం పలికి,కృతజ్ఞతలు తెలిపారు.ఆఫ్రికన్ దేశం జాంబియాలోని పాఠశాల విద్యార్థులకు సైతం ఈ కార్యక్రమం ద్వారా సేవలు అందించాలని మలబార్ గ్రూప్ యోచిస్తుంది.ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ ఎంపి అహ్మద్ మాట్లాడుతూ మన చుట్టూ చాలామంది వ్యక్తులు ఆకలితో అలమటిస్తున్నారు,వారు రోజుకు కనీసం కడుపునిండా ఒకసారి భోజనం చేయడానికి ఎంతో కష్టపడుతున్నారు.మన ప్రపంచం నుంచి ఆకలిని తరిమివేయడానికి కృషిచేస్తున్న ప్రభుత్వాలు మరియు ఏజెన్సీలకు మద్దతుగా మేము ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు.

## నెహ్రు నిఖార్సైన సామ్రాజ్యవాద,ఫాసిస్టు వ్యతిరేకి

**గుంటూరు కల్చరల్,మే 28,ప్రభాతవార్త**




1920 తర్వాత సంవత్సరాల్లో జవహర్ లాల్ నెహ్రు అనుసరించిన ఖచ్చితమైన ఫాసిస్టు వ్యతిరేకతను ఆయన 60వ వర్థంతి సందర్భంగా గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.అవగాహన సంస్థ కార్యాలయంలో జవహర్ లాల్ నెహ్రు 60వ వర్థంతి సందర్భంగా నెహ్రు మీద దాడి చేస్తు న్న మోడీ కేంద్రం అన్న అంశంపై పాల్గొన్నవారు మాట్లాడారు.తొలుత నెహ్రు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులరి ్పంచారు. కార్యక్రమంలో విశ్రాంత ఇంజనీర్ ఎన్.సదాశివమ్ మాట్లాడుతూ మనదేశంలో ఉన్న సలక రుగ్మతలకు నెహ్రునే బాధ్యుడ్ని చేసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహోపకారం చేశారన్నారు. మేధావుల ఫోరం కన్వీనర్ పి.ఎస్.మూర్తి మాట్లాడుతూ మహాత్మాగాంధీతో మొదలుపెట్టి సర్దార్ వల్లభాయ్ పటేల్, మౌలానా అబుల్ కలాం ఆజాద్, సుభాష్‌చంద్రబోస్ దాకా అగ్రనాయకులెవరూ నెహ్రు లాగా సామ్రాజ్యవాదాన్ని అంతదీక్షగా ఎదిరించలేదన్నారు. అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ ఆరోజుల్లో ఫాసిజం సృష్టికర్త ముస్సోలినీ నెహ్రుని కలవాలని కుతూహాలం వ్యక్తంచేసి తన ఉన్నతోద్యోగిని నెహ్రువద్దకు పంపిస్తే నెహ్రు తిరస్కరించారన్నారు. మోదీలాంటి వారు నెహ్రుని వ్యతిరేకించడానికి నెహ్రు భావజాలమే కారణమన్నారు. కార్యక్రమంలో నాగేశ్వరరావు,తదితరులు ప్రసంగించారు.


## ఐజీకార్‌తో ఏపి ఎస్ఆర్ఎం వర్సిటీ ఎంఓయు

**మంగళగిరి,మే 28,ప్రభాతవార్త :**



ఇందిరాగాంధీ అణు పరిశోధనా కేంద్రం (ఐజీకార్,కలా ్పకం)తో ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ అవగాహన ఒప్పందం (ఎంఓయు) కుదుర్చుకుంది.బయో మెడికల్ రీసెర్చ్,విపత్తుల నిర్వహణ రంగాల్లోని విద్యా,పరిశోధనా ప్రాజెక్టులు,ఇతరత్రా ప్రయోజనకర వర్క్‌షాప్‌ల నిర్వహణ కోసం రెండు సంస్థల నడుమ ఎంఓయు జరిగింది.మంగళవారం ఉదయం కల్పాకం వెళ్ళిన యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ అరోరా,వర్సిటీ రీసెర్చ్ డీన్ ఆచార్య రంజిత్ థాపాలు ఐజీకార్ డైరెక్టర్ డాక్టర్ బి.వెంకట్రామన్ ను కలసి ఎంఓయుకు అవసరమైన నిర్ణయాలు తీసుకున్నారు.అనంతరం ఎంఓయు పత్రాలపై డాక్టర్ బి.వేంకట్రామన్,ఆచార్య మనోజ్‌కుమార్‌లు సంతకాలు చేశారు.దీంతో ఐజీకార్,ఎస్ఆర్ఎం వర్సిటీల మధ్య పరస్పర అవగాహనతో కూడిన పరిశోధనలు కొనసాగే అవకాశాలు మెరుగయ్యాయి.విద్యార్థులకు ఇంటర్న్ షిప్ అవకాశాలు,రీసెర్చ్ ప్రాజెక్టులపై టెక్నాలజీ వినిమయం,క్షేత్రస్థాయి సందర్శనలు ఉపకరిస్తాయని యూనివర్సిటీ పేర్కొంది.ఐజీకార్ తో జరిగిన ఎంఓయు వల్ల ఏపి ఎస్ఆర్ఎం వర్సిటీ విద్యార్థుల సైంటిఫిక్ నాలెడ్జ్ పెరగడమే కాకుండా క్షేత్రస్థాయి పరిశోధనలు మెరుగవుతాయని వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ ఆరోరా ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.ఎంఓయు వల్ల యువ శాస్త్రవేత్తలు,రీసెర్చ్ స్కాలర్లలో శాస్త్రీయ పరిశోధనల పరంగా పురోగతి సాధ్యమవుతుందని ఐజీకార్ డైరెక్టర్ డాక్టర్ బి.వెంకట్రామన్ పేర్కొన్నారు.ఏపి ఎస్ఆర్ఎం పొరుగున ఉన్న గ్రామాల్లో ప్రజలకు ఆరోగ్యపరమైన పరీక్షలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వర్సిటీ ప్రాజెక్టు హెడ్ డాక్టర్ కెపి సునీత పేర్కొన్నారు.కార్యక్రమంలో ఐజీకార్ పిహెచ్ఆర్ఎండి హెడ్ డాక్టర్ విద్యా సుందరాజన్,ఆర్ఎంఎస్ హెడ్ ఎం.మేనక తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి వార్త



## వెల్దుర్తిలో విద్యుత్ షాక్‌తో ఐదు గేదెలు మృతి

**మాచర్ల, మే 28 ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన వెల్దుర్తిలో మంగళవారం విద్యుత్ షాక్ తగిలి ఐదు గేదెలు మృతిచెందాయి. మేతకని పొలాల వైపు వెళ్లిన గేదెలు తిరిగి వస్తుండగా తక్కువ ఎత్తులో వేలాడుతున్న విద్యుత్ వైర్ తగిలింది. దీంతో ఐదు గేదెలు అక్కడికక్కడే మృతిచెందాయి. ఒక్కో గేదె విలువ సుమారు రూ. లక్ష దాకా ఉంటుందని బాధితులు కన్నీరు పెట్టుకున్నారు.

## పటిష్టమైన భద్రత మధ్య ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిర్వహించాలి

*- రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా*

**బాపట్ల, మే 28, ప్రభాతవార్త:**

పటిష్టమైన భద్రత మధ్య ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు.స్థానిక బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లను మంగళవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు నియోజకవర్గాల స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద ఏర్పాటు చేసిన మూడంచెల భద్రతను పరిశీలించారు. ఈసిఐ నిబంధనల మేరకు కౌంటింగ్ హాల్స్‌లో భద్రత, బ్యారికేడ్ల ఏర్పాట్లను పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాల్స్ వద్దకు అధికారులు, సిబ్బంది, ఏజెంట్లు వెల్లడానికి వేర్వేరు మార్గాలను ఆయన నిశితంగా పరిశీలించారు. లా అండ్ ఆర్డర్ సమస్యలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి



పి.రంజిత్‌బాష, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, ఆర్ఓలతో ఆయన సమావేశమయ్యారు.

స్ట్రాంగ్ రూమ్‌లు కౌంటింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు భద్రత చర్యలను జిల్లా ఎన్నికల అధికారి రంజిత్‌బాష ఆయన వివరించారు. జిల్లాలోని ఆరు నియోజక వర్గాల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నిక ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. ఎన్నికల కమీషన్ జారీ చేసిన గుర్తింపు కార్డు ఉన్న వారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రాలకు అనుమతించాలని అదేశించారు. కళాశాల ప్రవేశ ద్వారం నుంచి 100 మీటర్ల దూరంలో వాహనాలను నిలిపివేయాలన్నారు. సెల్ ఫోన్‌లు,ఎలక్ట్రానిక్ వస్తువులను లోపలికి అనుమతించరాదన్నారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్టమైన భద్రత కొనసాగించాలన్నారు. ఎక్కడ ఇటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగ కుండా పలు సూచనలు చేశారు. ఆయన వెంట డిఆర్ఓసిహెచ్ సత్తిబాబు, అదనపు ఎస్పీ విఠలేశ్వరరావు, ఆర్‌వోలు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలతో రైతులు బెంబేలు




*- కౌలు రైతులకు అందని ప్రయోజనాలు*

*- అప్పుల ఊబిలో అన్నదాత*

**కారంపూడి, మే 28 ప్రభాతవార్త:**

ఆరుగాలం కష్టపడి వేల రూపాయల పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేస్తున్న రైతులకు నకిలీ విత్తనాలతో బెంబేలెత్తుతున్నారు. వ్యవసాయ పనులపై దృష్టిపెట్టిన రైతులు తమ పొలాలను దుక్కుకొని పంటల సాగుకు సిద్ధమయ్యారు. ఇటీవల కురిసిన వర్షాలకు భూముల్లో రైతులు పత్తిపంట సాగుకు సమాయత్తమయ్యారు. మిర్చి పంటసాగుకు రైతన్నలు దృష్టిసారించారు. మండలంలో 32 వేల ఎకరాల సాగుభూమి ఉండటంతో 9 వేల ఎకరాల్లో పత్తి 9 వేల ఎకరాల్లో మిర్చి పంట సాగు చేసేందుకు రైతులు పొలాల బాటపట్టారు. రైతన్నలను ఆసరాగా చేసుకున్న విత్తనాల వ్యాపారులు నకిలీ విత్తనాలు అమ్మకాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. చిలకలూరిపేట, గుంటూరు తదితర ప్రాంతాల్లో ఉన్న విత్తనాలు తీసుకువచ్చి వాటిని గ్రేడ్ చేసి రకరకాల పేర్ల కంపెనీలతో ప్యాకెట్లు తయారు చేసి విక్రయాలు చేస్తున్నట్లు సమాచారం. ఇటీవల కాలంలో వ్యవసాయ పనులు ప్రారంభమైందని గ్రహించిన వ్యాపారులు నకిలీ విత్తనాలు మార్కెట్లోకి తీసుకువచ్చి అమ్మకాలు జరుపుతున్నట్లు సమాచారం. నిషేధిత బిటి3, బిటి4 విత్తనాల అమ్మకాలు జోరుగా జరుగుతున్నాయని రైతుసంఘ నాయకులు తెలుపుతున్నారు. రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి డీలర్లు నకిలీ విత్తనాల వ్యాపారం కొనసాగిస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు కూడా నామమాత్రపు తనిఖీలు చేస్తూ విత్తనాల వ్యాపారులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లోనైనా రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని రైతులు కోరుతున్నారు.



మండలంలో ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించి కౌలు రైతు కార్డులను అందించడం జరిగింది. భూమి లేకుండా, సాగు క ఊడా తెలియని వ్యక్తులకు రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులు కౌలు రైతు కార్డులు అందించారనే విమర్శలు ఉన్నాయి. ఒప్పిచర్ల, చింతపల్లి గ్రామాల్లో నకిలీలకు విచ్చలవిడిగా కౌలు రైతు కార్డులు అందించారు. నిజమైన కౌలు రైతులకు అన్యాయమే జరుగుతుంది. కార్డు పొందిన రైతులకు ఎలాంటి ప్రయోజనాలు జరగడం లేదు. వ్యవసాయ భూములకు కౌలు పెరిగింది. రెండు పంటలు సాగు చేయడానికి వరుణుడు సానుకూలంగా లేదని కౌలు రైతులు తెలుపుతున్నారు. గత సంవత్సరం సాగు లేకపోవడంతో తిండికి, పశుగ్రాసానికి ఇబ్బందులు పడుతున్న రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారులు, పురుగు మందుల షాపుల యజమానుల చేతిలో చిక్కుకున్న రైతులు అధికారంగా ఉన్నారు. పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధరలేక, నాసిరకం విత్తనాలు, పురుగుమందులతో రైతన్నలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో రైతుల పంటలకు బ్యాంకర్లు రుణాలు ఇవాళ్లని పలువురు రైతులు కోరుతున్నారు.


## కౌంటింగ్ ఏర్పాట్లు పరిశీలించిన ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్, డిజిపి హరిష్ కుమార్ గుప్తా

**- ఎన్నికల కౌంటింగ్ సన్నద్దత, శాంతి భద్రతల నిర్వహణపై సమీక్ష**

**నరసరావుపేట, మే 28, ప్రభాతవార్త :**



పల్నాడు జిల్లాకు సంబంధించి జరగనున్న ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లును రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా, డిజిపి హరిష్ కుమార్ గుప్తాలు మంగళవారం పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రాలను సందర్శించి వారు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. తొలుత స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా ఎన్నికల అధికారులతో సమీక్ష నిర్వహించారు. వారు మాట్లాడుతూ పల్నాడు వంటి సమస్యాత్మక జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఈసీఐ నిబంధనల మేరకు ఓట్ల లెక్కింపునకు చేసిన ఏర్పాట్ల పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేసారు. లెకి ్కంపు అధికారులు, సిబ్బందికి నాణ్యమైన శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లత్కర్ వివరించారు. అదే విధంగా భద్రతా ఏర్పాట్లును ఎస్పి మల్లిక గార్గ్ సమావేశంలో వివరించారు. ఎంపీ స్థానంతో పాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి జూన్ 4న చేపట్టనున్న కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రతా ఏర్పాట్లు వారు పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రంలో అంతర్గత మూవ్‌మెంట్‌ను నియంత్రించాలని, సిసి కెమెరాలకు సంబంధించి కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా సూచించారు. డిజిపి హరీష్ కుమార్ గుప్తా



మాట్లాడుతూ జూన్ 3,4,5తేదిలలో మద్యం అమ్మకాలు నిషేదించటం జరిగిందన్నారు. రాష్ట్రానికి 20 కంపెనీల కేంద్ర బలగాలు కేటాయించారని పేర్కొన్నారు. పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి 18టేబుల్స్ ఏర్పాటు చేసామన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద 155 సిసి కెమెరాలు ఉన్నాయని డిజిపి హరిష్ కుమార్ వివరించారు. జిల్లా వ్యాప్తంగా 1196 మందిపై బైండ్‌ఓవర్ కేసులు నమోదు చేసామని ఎస్‌పి మల్లిక్ గార్గ్ తెలిపారు. జిల్లాలో 7ఈవిఎం కేసులలో 59 మందిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. పోలింగ్ తర్వాత 24 కేసులలో203 అరెస్ట్ చేసామని పేర్కొన్నారు. అవాంఛనీయ సంఘటనల నిరోధించేందుకు ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు ఎస్‌పి మల్లికా గార్గ్ వివరించారు. కార్యక్రమంలో డిఐజి గోపినాథ్, ఐజిలు సర్వశ్రేష్ఠి త్రిపాఠి, శ్రీకాంత్, జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్‌లు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కు నివాళి

(అమరావతి-ప్రభాతవార్త ప్రతినిధి)



మంగళవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ఆలపాటిరాజా, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర. చిత్రంలో దారపనేని నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్‌టిఆర్ 101వ జయంతి వేడుకలు

**చిలకలూరిపేట, మే 28, ప్రభాతవార్త**



మాజీ ముఖ్య మంత్రి, దివంగత నేత ఎన్‌టిఆర్ 101వ జయంతి వేడుకలను మంగళవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ కార్యాలయంలో ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహనికి పూలమాలలు వేసి నాయకులు నివాళులు అర్పించారు. అనంతరం భారీ కేక్‌ను కట్‌చేసి కేక్‌తో పాటు స్వీట్స్‌ను అందరికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాముడు, కృష్ణుడువంటి పౌరాణిక పాత్రలలో తెలుగువారి హృదయాలలో శాశ్వతంగా ఆరాధ్యదైవంగా నందమూరి తారకరామారావు నిలిచారన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం దేశరాజధాని ఢిల్లీలో అపహాస్యం చేస్తుంటే తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం9 నెలలలో అధికారం చేపట్టిన ఘనత ఎన్‌టిఆర్‌ది అని కొనియాడారు. మంచి రాజకీయ విలువలను ప్రజలకు తెలియచేసే విధంగా,భావి తరాల రాజకీయాలకు మార్గదర్శకం నిర్ధేశించారన్నారు. ఎన్‌టిఆర్ హయంలో రాష్ట్రంలో పలు సంస్కరణలు చేపట్టారని ముఖ్యంగా పటేల్, పట్వారి వ్యవస్థను రద్దుచేయడం, మండలాల ఏర్పాటు, మహిళలకు ఆస్థిలో సమాన హక్కు, కిలో రెండు రూపాయిలకే బియ్యం అందించిన ఘనత దివంగత నేత, టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావుదేనని కొనియాడారు. అనంతరం టిడిపి మహిళానేతలు ఎన్‌టిఆర్ విగ్ర హానికి పూలమాలవేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం లోని వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## భారత్‌లో రేంజ్‌రోవర్ కార్ల తయారీ

**విజయవాడ, మే 28, ప్రభాత'వార్త' :**

భారత మార్కెట్లో ప్రత్యేకస్థానం వున్న రేంజ్ రోవర్ బ్రాండ్ యొక్క రేంజ్‌రోవర్ హౌస్ ఇపుడు భారతదేశానికి వచ్చిందని జెఎల్ఆర్ ఛీఫ్ కమర్షియల్ అధికారి లెన్నార్డ్ హుర్నెకి ఒక ప్రకటనలో తెలిపారు. రాబోయే రోజుల్లో రేంజ్‌రోవర్ హౌస్‌ను తీరప్రాంత పట్టణం ఆలీబాగ్‌లో ఏర్పాటు చేసి ఎక్స్లుజివ్ మరియు మోడ్రన్ లగ్జరీతో కూడిన కార్లను భారతదేశంలో తయారీ చేయబోతున్నామన్నారు. మొదటి రేంజ్‌రోవర్ రేంజ్ రోవర్ స్పోర్ట్స్ వాహనాలతో పాటు భారతీయ మార్కెట్‌కోసం రూపొందించిన కార్లను ఇక్కడ ప్రదర్శిస్తామన్నారు. విలాసవంతమైన ఎస్‌యువిల కోసం పెరుగుతున్న భారతవినియోగదార్లకోసం ఎస్‌యువి రేంజ్‌రేవర్ స్పోర్ట్స్ రెండూ భారతదేశంలోని పూణేలో మొదటిసారిగా స్థానికంగా తయారుచేస్తామన్నారు.

## అక్షయకుమార్‌తో కలిసి ఏపిఎల్ అపోలో కొత్త టివిసి లాంచ్

**విజయవాడ, మే 28, ప్రభాత'వార్త' :**

సినీనటుడు అక్షయ్‌కుమార్ థ్రిల్లింగ్ విన్యాసాలతో తామురూపొందించిన టెలివిజన్ వాణిజ్య ప్రకటనను ప్రారంభించినట్లు బ్రాండెడ్ స్టీల్ ట్యూబ్ తయారీదారు ఎపిఎల్ అపోలో స్టీల్‌ట్యూబ్స్ లిమిటెడ్ సంస్థ చైర్మన్ మరియు ఎండి సంజయ్‌గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. తమ వినూత్న ఉత్పత్తి రూఫ్ టఫ్ కలర్‌కోటెడ్ కాయిల్స్‌లు ప్రదర్శించామన్నారు. మా సంస్థ శ్రేష్ఠత, ధృఢత్వానికి మా అంకితభావాన్ని తెలిపేలా ఈ ప్రోమో రూపొందించామన్నారు.

# ఇందు క్యారెక్టర్‌లో ఆకట్టుకుంటా- 'భజే వాయు వేగం'లో ఐశ్వర్యమీనన్



స్పై సినిమాలో స్టైలిష్ యాక్షన్‌తో ఆకట్టుకున్న హీరోయిన్ ఐశ్వర్యమీనన్ ..అందుకు పూర్తి కాంట్రాస్ట్ క్యారెక్టర్‌లో 'భజే వాయువేగం' లో కనిపించనుంది. హీరో కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటించిన ఈ చిత్రాన్ని ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్ బ్యానర్ నిర్మిస్తోంది. హ్యాపీ డేస్ ఫేమ్ రాహుల్‌టైసన్ కీలక పాత్రను పోషించాడు. ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ కథతో దర్శకుడు ప్రశాంత్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందించారు.

'భజే వాయు వేగం' సినిమాలో ఇందు అనే క్యారెక్టర్ చేశాను. ఆమె బ్యూటీషియన్. బ్యూటీషియన్ అంటే సహజంగానే అందంగా ఉంటుంది. ఈ సినిమాలో హీరో పేరు వెంకట్. ఆయన పర్స్పెక్టివ్‌లోనే సినిమా అంతా వెళ్తుంది. కథలో నేను కీలకమైన పాత్రగా ఉంటాను. ఇది కమర్షియల్ సినిమా అయినా కమర్షియల్ సినిమాల్లో హీరోయిన్ అలా వచ్చి ఇలా వెళ్లినట్లు నా క్యారెక్టర్ ఉండదు. వెంకట్ కోసం ఈఅమ్మాయి ఏదైనా చేస్తుంది. అంతగా అతన్ని ఇష్టపడుతుంది. 'భజే వాయువేగం' ఒక రా కంటెంట్ మూవీ. యాక్షన్, ఎమోషన్ ఆకట్టుకుంటాయి. నాకు ఇలాంటి సబ్జెక్ట్ చేయడం, పైగా యూవీ లాంటి పెద్ద బ్యానర్ నిర్మించింది. సో ఆఫర్ వచ్చిన వెంటనే ఈ సినిమా ఒప్పుకున్నా.

ఈ సినిమాలో ట్రెడిషనల్ క్యారెక్టర్‌లో కనిపిస్తా. సినిమా చీరకట్టు లేదా ట్రెడిషనల్ దుస్తులు వేసుకుంటా. నాకు ఇలాంటి క్యారెక్టర్ చేయడం ఇష్టం. ఎందుకంటే రియల్ లైఫ్‌లో కూడా నాకు ట్రెడిషనల్ దుస్తులు ధరించేందుకు ఇష్టపడుతుంటా. స్పై సినిమాలో మోడరన్ డ్రెసెస్, స్టైలిష్ యాక్షన్ ఎపిసోడ్స్ చేశా. 'భజే వాయు వేగం' సినిమాలో నా పాత్ర స్పై సినిమాలోని క్యారెక్టర్‌కు పూర్తి భిన్నంగా ఉంటుంది. ప్రతి సినిమాను ఇష్టపడే చేస్తాం. కానీ ఫలితం మన చేతుల్లో ఉండదు. నా సినిమాలన్నీ సూపర్ హిట్ కావాలని కోరుకుంటా.

'భజే వాయువేగం' సినిమాలో యాక్షన్, ఎమోషనల్‌తో పాటు లవ్, రొమాన్స్ కూడా ఉంటుంది. అయితే లవ్ రొమాన్స్ పార్ట్ తక్కువగానే ఉంటుంది. డబ్బు నేపథ్యంగా కథ ఉంటుందా అనేది తెరపై చూడాలి.

కార్తీకేయతో కలిసి నటించడం హ్యాపీగా ఉంది. ఆయన ఆర్ఎక్స్ 100 సినిమా చూశాను. కార్తీకేయతో సినిమా చేయాలని ఉండేది. అతను అందరితో ఫ్రెండ్లీగా ఉంటారు.

యూవీ క్రియేషన్స్ ఎన్నో అద్భుతమైన సినిమాలను నిర్మించింది. ఇలాంటి పేరున్న సంస్థలో హీరోయిన్‌గా సినిమా చేయడం గర్వంగా ఉంది. వంశీ, ప్రమోద్ మా ప్రొడ్యూసర్స్. మంచి కంటెంట్‌తో సక్సెస్‌ఫుల్ సినిమాలు చేస్తున్నారు. యూవీ సంస్థ తమ సినిమాకు పనిచేసే అందరినీ బాగా చూసుకుంటారు. నేను స్పై మూవీ తర్వాత 'భజే వాయు వేగం' చేసిన ఫస్ట్ సైన్ చేసిన మూవీ మాత్రం 'భజేవాయవేగం' సో నన్ను టాలీవుడ్‌కు పరిచయం చేసింది దర్శకుడు ప్రశాంత్ రెడ్డి అనుకోవాలి. ఆయన ఇందు క్యారెక్టర్ కోసం నేనే బాగుంటానని తీసుకున్నారు.

తమిళనాడులో ఈరోడ్ అనే చిన్న టౌన్ మాది. మధ్యరతరగతి కుటుంబం. మా బ్రదర్ డాక్టర్. నేను ఇంజినీరింగ్ చేశా. స్కూల్‌లో చదువుకుంటున్న టైమ్‌లోనే నేను బాగా పాపులర్. కమర్షియల్ యాడ్స్‌లో నటించడం, స్కూల్ కల్చరల్ యాక్టివిటీస్‌లో పార్టిసిపేట్ చేయడంతో బాగా పేరొచ్చింది. ఇంజనీరింగ్ పూర్తయ్యాక నటన మీద ఫోకస్ చేశారు. నేను పరిశ్రమలో తెచ్చుకున్న గుర్తింపునకు గర్వంగా ఉంది.

తెలుగులో ప్రస్తుతం మూడు సినిమాలు చేస్తున్నా. ఒక సినిమా సైన్ చేశా. త్వరలో ఆ మూవీ అనౌన్స్ చేయబోతోంది. మరో రెండు మూవీస్‌కు డిస్కషన్స్ జరుగుతున్నాయి. తమిళంలో ఓ లవ్ స్టోరీ చేస్తున్నా.

# డిసెంబర్‌లో 'కె.డి:ది డెవిల్స్ వార్ ఫీల్డ్' రిలీజ్..

ప్రిన్స్ ధృవ సర్జా హీరోగా ప్రముఖ నిర్మాణ సంస్థ కె. వి. ఎన్. ప్రొడక్షన్స్ నిర్మిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'కె. డి : ది డెవిల్స్ ఫీల్డ్'. ఈ చిత్రాన్ని డిసెంబర్‌లో గ్రాండ్ రిలీజ్ చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. 1970లో బెంగుళూరులో జరిగిన నిజఘటనలను ఆధారం చేసుకుని ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ పీరియాడిక్ డ్రామాపై భారీ ఎక్స్‌పెక్టేషన్స్ క్రియేట్ అయ్యాయి. ఈ క్రమంలో 'కె.డి : ది డెవిల్స్ వార్ ఫీల్డ్' ఆడియోరైట్స్ రూ.17.70 కోట్ల ఫ్యాన్సీ ఆఫర్‌కు అమ్ముడయ్యాయి. అనౌన్స్‌మెంట్ రోజు నుంచి 'కె.డి: ది డెవిల్స్ వార్ ఫీల్డ్' చిత్రంపై మంచి అంచనాలు మొదలయ్యాయి. ఆగస్ట్ ఈ మూవీ నుంచి తొలి సాంగ్‌ను



రిలీజ్ చేస్తామని మేకర్స్ ప్రకటించటంతో ఇవి నెక్స్‌లెవల్‌కు రీచ్ అయ్యాయి. శిల్పాశెట్టికుంద్రా, రమేష్‌అరవింద్, సంజయ్, నోరాఫతేహి, వి రవిచంద్రన్ తదితరులు నటిస్తున్న ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్ ఒక సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించడానికి సిద్ధమవుతుంది. 'కె.డి: ది డెవిల్స్ వార్ ఫీల్డ్' సినిమా ప్రేక్షకులను 1970లోని బెంగళూరు నాటి పరిస్థితులకు తీసుకెళతాయి. అప్పుడు జరిగిన కొన్ని నిజఘటనల ఆధారంగా ఈ యాక్షన్, పీరియాడిక్ డ్రామాగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ ఏడాది ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోన్న సినిమాలో ఇదొకటి. కె. వి. ఎన్. ప్రొడక్షన్స్ సమర్పణలో ప్రేమ్ దర్శకుడిగా కె.డి : ది డెవిల్స్ వార్ ఫీల్డ్ తెరకెక్కుతోంది. ఈ పాన్ ఇండియా చిత్రాన్ని కన్నడ, తమిళ, తెలుగు, మలయాళ, హిందీ భాషల్లో రిలీజ్ చేయబోతున్నారు.

# గ్రాండ్‌గా అపర్ణ సినిమాస్ లాంచింగ్ ఈవెంట్

అపర్ణ సంస్థ సినిమాస్‌లోకి రావడం సినిమా ఇండస్ట్రీకి శుభపరిణామం. అపర్ణ సినిమాస్ దేశంలో ది బెస్ట్ మాల్ అవుతుంది : నిర్మాత ఎన్వీ ప్రసాద్

సక్సెస్ ఫుల్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ సినిమాస్‌లోకి అడుగు పెట్టింది. ప్రేక్షకులు లార్జర్ దెన్ లైఫ్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించేలా మోడరన్ టెక్నాలజీ, అద్భుతమైన యాంబియన్స్, వరల్డ్ క్లాస్ ప్రొజెక్షన్, సౌండ్ సిస్టమ్, సిట్టింగ్, లగ్జరీ సదుపాయాలతో అపర్ణ సినిమాస్ మల్టీపెక్స్‌ని గ్రాండ్‌గా లాంచ్ చేసింది. ఘనంగా జరిగిన ఈవెంట్‌లో అపర్ణ సినిమాస్ లోగోని లాంచ్ చేశారు.

అపర్ణ సినిమాస్ గ్రాండ్ లాంచ్ ఈవెంట్‌లో అపర్ణ కన్‌స్ట్రక్షన్ అండ్ ఆపరేషన్స్ హెడ్ రామకృష్ణ మాట్లాడుతూ.. 2010లో నల్లగండ్లలో ఏమీ వుండేది కాదు. ఆ రోజుల్లోనే సిటీలో అతి పెద్ద గ్రేటెడ్ కమ్యూనిటీ అపర్ణ సరోవర్‌ని కట్టి ఇవ్వడం జరిగింది. ఇది నిర్మించినప్పుడు మా కస్టమర్స్‌కి మల్టీప్లెక్స్, మాల్ రాబోతుందని చెప్పాం. ఆ ప్రామీస్ పూర్తి చేయడానికి అపర్ణ సినిమాస్ కట్టడం జరిగింది. అపర్ణ ఏదీ చేసినా ది బెస్ట్‌గా వుంటుంది. మాల్, సినిమాస్ కూడా ది బెస్ట్. ఎన్వీ ప్రసాద్ సలహాలతో అపర్ణ సినిమాస్‌లోకి రావడం జరిగింది. ఎక్కడా రాజీపడకుండా అత్యద్భుతంగా మల్టీపెక్స్‌ని కట్టాం. యాంబియన్స్. అలాగే సినిమాతో పాటు మంచి ఫుడ్‌ని కూడా ఆస్వాదించే ఏర్పాటు చేయడం జరిగింది. అపర్ణ సినిమాస్ ప్రేక్షకులు గొప్ప సినిమాటిక్ అనుభూతిని పంచుతుంది' అన్నారు.



నిర్మాత ఎన్వీప్రసాద్ మాట్లాడుతూ, అపర్ణ సంస్థల ఓనర్, నేను స్నేహితులం. తను ఏదైనా ది బెస్ట్ కోరుకుంటాను. ఎక్కడా రాజీ పడడు. ఈ మాల్‌లో కొత్తస్పెషాలిటీ అండర్ గ్రౌండ్‌లో రెండు కార్లు ఒకేసారి వెళ్లొచ్చు, రావచ్చు. ది బెస్ట్‌సౌండ్ సిస్టమ్ సిట్టింగ్ ప్రొజెక్షన్ వుంది. సినిమాతో పాటు ఫుడ్ కూడా రిజినబుల్ ధరల్లోనే వుంటాయి. అపర్ణ ప్రపంచవ్యాప్తంగా ఓ మంచి బ్రాండ్. దిబెస్ట్‌గా వుండేలా అద్భుతంగా నిర్మించారు. మే31 నుంచి అందరికీ అందుబాటులోకి వస్తుంది.

# డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో 'బాహుబలి క్రౌన్ ఆఫ్ బ్లడ్'

తెలుగు డబ్బింగ్ ఆర్టిస్ట్ సామర్లకోట సాయిరాజ్ మాట్లాడుతూ, 'ఇటువంటి దిగ్గజం వాయిస్, వ్యక్తిత్వాన్ని సరిపోల్చడం ఒక పెద్ద సవాలు' అని అన్నారు. బాహుబలి, మహిష్మతి ప్రపంచంలో వినని, చూడని, సాక్ష్యంలేని అనేక సంఘటనలు, కథలు ఉన్నాయి. డిస్నీ+ హాట్‌స్టార్, గ్రాఫిక్ ఇండియా ఇటీవల భారత దేశంలోని అభిమానుల అభిమాన చిత్ర చైజీలలో ఒకటైన హాట్‌స్టార్ స్పెషల్స్ 'బాహుబలి : క్రౌన్ ఆఫ్ బ్లడ్' ఇది మహిష్మతి యొక్క రాజ్యాన్ని, సింహాసనాన్ని రహస్య యుద్ధవీరుడు రక్తదేవ నుండి రక్షించడానికి బాహుబలి, భల్లాలదేవ చేతులు కలిపిన కథ యొక్క యానిమేటెడ్ సిరీస్‌ను ప్రారంభించింది. గ్రాఫిక్ ఇండియా, ఆర్కా మీడియావర్క్స్ ప్రొడక్షన్, బాహుబలి : క్రౌన్ ఆఫ్ బ్లడ్‌ను గొప్ప దార్శనికుడు ఎస్.ఎస్. రాజమౌళి, శరద్ దేవరాజన్ అండ్ శోబు యార్లగడ్డ నిర్మించగా, జీవన్ జె.కాంగ్ అండ్ నవీన్ జాన్ దర్శకత్వం వహించడంతో పాటు, నిర్మాతలుగా వ్యవహరించారు. ఒక పాత్రగా బాహుబలి బలం, గ్రిట్‌లకు పర్యాయపదంగా ఉంటుంది. మీ వాయిస్ స్క్రీన్‌పై అనువదించడం అంత తేలికైన పని కాదు. ప్రఖ్యాత డబ్బింగ్ కళాకారుడు సామర్లకోట సాయిరాజ్ తెలుగులో ప్రముఖపాత్ర - బాహుబలికి తన గాత్రాన్ని అందించిన అనుభవం గురించి తన అనుభవాలను ప్రక్రియ, దీనిని విజయవంతం చేసిన వ్యక్తుల గురించి వెల్లడించారు. దానిని మరింత వివరిస్తూ, డబ్బింగ్ ఆర్టిస్ట్ సామర్లకోట సాయిరాజ్ ఇలా అన్నారు, 'ఇది కొంచెం ఛాలెంజింగ్‌గా ఉంది. అలాంటి ఐకానిక్ వాయిస్, పర్సనాలిటీని మ్యాచింగ్ చేయడం ఒక టాస్క్‌గా ఉంది. ఆ పాత్ర కోసం ప్రేక్షకుల నుండి ఇప్పటికే ఒక నిరీక్షణ ఉంది, కాబట్టి నేను నింపడానికి పెద్ద బూట్లు ఉన్నట్లు అనిపించింది. ఎంపిక కావడం నన్ను ప్రేరేపించింది. ఈ సిరీస్, పాత్రతో నేను మరింత సౌకర్యవంతంగా ఉండటంతో, నేను నా వాయిస్‌ని మార్చుకుని పాత్రలోకి దిగిపోయాను. నాకు సహకరించిన డబ్బింగ్ దర్శకుల వల్ల కథలో ఇన్వాల్వ్ అయ్యాను. సౌండ్ ఇంజినీర్‌తో మంచి డైనమిక్‌ని



కలిగి ఉండటం వల్ల టేక్‌ల సమయంలో పాత్ర, డైలాగుల ప్రవాహంలో మంచి పట్టు సాధించాను'.

బాహుబలి : క్రౌన్ ఆఫ్ బ్లడ్ ఇప్పుడు డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో మాత్రమే ప్రసారం అవుతోంది.

# ప్రేక్షకులను మెప్పించే చిత్రం 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'

## -నేహా శెట్టి

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. భారీ అంచనాలతో మే 31వ తేదీన 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా మీడియాతో ముచ్చటించిన అందాలతార నేహాశెట్టి.. చిత్ర విశేషాలను పంచుకున్నారు.

**మీరు పోషించిన బుజ్జి పాత్ర గురించి చెప్పండి?**

బుజ్జి అనేది 90లలో ధనవంతుల కుటుంబానికి చెందిన పల్లెటూరి అమ్మాయి పాత్ర. అందంగా కనిపిస్తూనే, ధృడంగా ఉండే పాత్ర ఇది.

**సినిమా ఎలా ఉండబోతుంది?**

స్క్రిప్ట్ భిన్నంగా ఉంటుంది. ఒక కుటుంబ ప్రయాణం ఉంటుంది. 90లలో రత్న పాత్రతో పాటు రత్నమాల, బుజ్జి పాత్ర చుట్టూ కథ తిరుగుతుంది.

**90లలో జరిగిన కథ అంటున్నారు. బుజ్జి పాత్ర కోసం మీరు ఎలాంటి హోంవర్క్ చేశారు?**

డైరెక్టర్‌గారు నాకు శోభన రిఫరెన్స్‌గా చూపించారు. చీరకట్టు, జుట్టు, కళ్ల కాటుక ఇలా ప్రతి దాని మీద ఎంతో శ్రద్ధ పెట్టాము. 90ల నాటికి తగ్గట్టుగా నా ఆహారాన్ని మార్చుకోవడమే కాకుండా.. అప్పటి నటీనటులు అభినయం ఎలా ఉండేదో తెలుసుకుని హావభావాలు పలికించాను.

**విశ్వక్‌సేన్ గురించి?**

విశ్వక్‌సేన్‌తో కలిసి నటించడం ఆనందంగా ఉంది. ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డాడు. తీవ్రమైన ఎండలో కూడా షూట్ చేశాడు. మేము మంచి స్నేహితులయ్యాం. అందుకే ఎటువంటి సన్నివేశాల చిత్రీకరణలోనూ మేము ఇబ్బంది పడలేదు.

**అంజలి గురించి చెప్పండి?**

మా కాంబినేషన్‌లో ఎక్కువ సన్నివేశాలు లేవు. కానీ ఆమె గురించి చెప్పాలంటే మాత్రం.. నిజ జీవితంలో చాలా సరదాగా ఉంటారు. సెట్ అందరితో మాట్లాడుతూ ఎప్పుడూ నవ్వుతూ ఉంటారు.

**షూటింగ్ సమయంలో ఎలాంటి ఛాలెంజ్‌లు ఎదుర్కొన్నారు?**

వేసవి నుంచి వేసవి వరకు ఏడాది పాటు ఈ సినిమా చిత్రీకరణ జరిగింది. అధిక ఎండ వల్ల ఇబ్బంది పడిన సందర్భాలు కొన్ని ఉన్నాయి. ఒకసారి రాజమండ్రిలో షూట్ చేస్తున్న సమయంలో నేను లేను కానీ అప్పుడు అక్కడ ఎండలకి మా చిత్ర బృందంలోని పలువురికి వడదెబ్బ తగిలింది.

**షూటింగ్ సమయంలో స్వీట్ మెమోరీస్ గురించి చెప్పండి?**

స్వీట్ మెమోరీస్ చాలా ఉన్నాయి. గోదావరి పరిసరాల్లో షూటింగ్‌చేసేటప్పుడు చాలా ఎంజాయ్ చేశాం. రాజమండ్రి ప్రజలు చాలా స్వీట్ పీపుల్. మమ్మల్ని చాలాబాగా చూసుకునేవారు. అలాగే ఫుడ్ బాగుండేది.

**దీనిపై మీ అభిప్రాయం?**

అప్పట్లో వానపాటలంటే శ్రీదేవి గుర్తుకొచ్చేవారు.

**సితార ఎంటర్టైన్మెంట్స్ గురించి?**

సితార సంస్థ అనేది ఇల్లు లాంటిది. వారి ప్రొడక్షన్‌లో సినిమా చేయడం సంతోషంగా ఉంది. మును ముందు సితారలో మరిన్ని సినిమాలు చేసే అవకాశం రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

**దర్శకుడి గురించి?**

కృష్ణచైతన్యగారు చాలా నెమ్మదిగా మాట్లాడతారు. చాలా మంచి మనిషి. ఆయన కథ రాసిన విధానంగానీ, దానిని తెరకెక్కించిన విధానం గానీ అద్భుతం.

**మీ సినిమాలో మీ పాత్రకి ప్రాధాన్యత ఏ మేరకు ఉంటుంది?**

విశ్వక్ 50 శాతం, అంజలి 25 శాతం, నాపాత్ర 25శాతంఉంటుంది. అన్నిపాత్రలకు ప్రాధాన్యత ఉంటుంది.



# మంచి మూవీ 'గం..గం..గణేశా' - వంశీ కారుమంచి

ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన 'గం..గం..గణేశా' సినిమాతో నిర్మాతగా టాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు నిర్మాత వంశీ కారుమంచి. హైలైఫ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో తన స్నేహితుడు కేదార్ సెలగంశెట్టితో కలిసి ఆయన ఈ సినిమాను నిర్మించారు. యాక్షన్ క్రైమ్ కామెడీ మూవీగా దర్శకుడు ఉదయ్ శెట్టి రూపొందించిన 'గం..గం..గణేశా' ఈ నెల 31న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. ఈ సందర్భంగా చిత్ర విశేషాలను, నిర్మాతగా తన అనుభవాలను ఇంటర్వ్యూలో తెలిపారు నిర్మాత వంశీ కారుమంచి. మాది గుంటూరు. యూఎస్ వెళ్లి జాబ్స్, బిజినెస్ చేశాం. లాక్ డౌన్‌టైమ్‌లో ఇండియాకు వచ్చాము. లాక్ డౌన్ వల్ల యూఎస్ వెళ్లలేకపోయా. చిన్నప్పటి నుంచి సినిమాలకు వెళ్లడం అలవాటు. బాలకృష్ణ అభిమానిని. దర్శకుడు ఉదయ్‌శెట్టి ఈ కథ చెప్పినప్పుడు ఆనంద్‌కు బాగుంటుంది అనిపించింది. అయితే ఆనంద్ ఇలాంటి కథ చేస్తాడా లేదా అనే సందేహం ఉండేది. కథ విన్నాక ఆనంద్ కూడా తనకే కొత్తగా ఉంటుందని భావించి మూవీకి ఒకే చెప్పాడు. ఆనంద్ ఈ సినిమాలో ఫంకీ క్యారెక్టర్‌లో కనిపిస్తాడు. కొంత ఆకతాయిగా, జులాయిగా ఉండే పాత్ర ఇది. గణేష్ విగ్రహం, డబ్బుతో ముడిపడిన యాక్షన్ కామెడీ సినిమా గం గం గణేశా. గం గం గణేశా సినిమా నైజాంలో మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్, ఏపీ కర్ణాటకలో ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్స్ ద్వారా రిలీజ్ చేస్తున్నాం. 400కు పైగా థియేటర్స్ దొరికాయి. నెంబర్ పరంగా మంచి రిలీజ్ అని భావిస్తున్నాం. అమెజాన్ ప్రైమ్‌తో ఓటీటీ డీల్ చేసుకున్నాం. గం గం గణేశా సినిమా ఆనంద్‌కు కొత్తగా ఉంటుంది. ఆయన బేబీ సినిమాతో దీన్ని పోల్చవద్దు. అది లవ్ ఎమోషనల్ మూవీ. ఇది క్రైమ్ కామెడీ యాక్షన్ సినిమా. ముఖ్యంగా కామెడీ ఆకట్టుకుం టుంది. క్రైమ్ కామెడీ జానర్‌లో కథలు చెప్పినంత బాగా దర్శకులు తీయలేరు. కానీ గం



గం గణేశాను కథ నేరేషన్ కంటే బాగా తెరకెక్కించారు. ఉదయ్. కొంత బడ్జెట్ ఎక్కువైంది. అయితే సినిమాలో ఆ క్వాలిటీ తెలుస్తుంటుంది. మా సర్కిల్‌లో సినిమా చూసిన వాళ్లంతా బాగుందని చెప్పారు. ఇతర ఇండస్ట్రీస్‌తో పోల్చితే సినిమా ఇండస్ట్రీ క్లిష్టమైంది. చూసేందుకు చిన్న ఇండ్రస్టీ అయినా లక్షల మంది దీనిమీద ఆధారపడి జీవిస్తున్నారు. ఐటీ సెక్టార్‌లో కనీసం 15 పర్సెంట్ వర్క్ సినిమా ఇండస్ట్రీ నుంచే వస్తోంది.

# 'జయహో రామానుజ' ట్రైలర్ రిలీజ్

లయన్ డా. సాయి వెంకట్ నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న సినిమా 'జయహో రామానుజ' ఈ చిత్రాన్ని సుదర్శనం ప్రొడక్షన్స్ సాయిప్రసన్న, ప్రవల్లిక నిర్మిస్తున్నారు. అమెరికా నటి జోశర్మ, సుమన్, ప్రవల్లిక ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రెండు భాగాలుగా చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ సినిమా ఫస్ట్‌పార్ట్ జులై 12న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ,హిందీ, సంస్కృత భాషల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

'జయహో రామానుజ' సినిమా ట్రైలర్ విడుదల కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో నిర్వహించారు. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణమాచార్యులు మాట్లాడుతూ - దేవుడి ముందు అందరూ సమానమేనని గొప్ప సందేశాన్ని మానవాళికి అందించిన గురువు శ్రీ రామానుజార్యులు. వారు కుల, మత భేదం లేకుండా మనుషులంతా ఒక్కటేనని ఆయన చెప్పిన మాటలు ప్రతి ఒక్కరం పాటించాలి. నిర్మాతలు తుమ్మలపల్లి రావ ఎసత్యనారాయణ మాట్లాడుతూ, నా మిత్రులు లయన్ సాయి వెంకట్ జయహో రామానుజ వంటి సినిమాను రూపొందించడం సంతోషంగా ఉంది అన్నారు.



జయహో రామానుజ దర్శకుడు రేలంగి నరసింహా రావు మాట్లాడుతూ, నా చిన్నప్పుడు ఇలాంటి గొప్ప చిత్రాలు తెరపై చూసేవాళ్లం. ఆతర్వాత ఎందుకో గానీ ఇలాంటి మంచి సినిమాలు కరవయ్యాయి. ఆతర్వాత రాఘవేంద్ర రావు అన్నమయ్య చూశాం. ఇప్పుడు మళ్లీ ఓ గొప్ప ప్రయత్నం జయహో రామానుజ సినిమా చూస్తున్నాం అన్నారు.

# 'మహారాగ్ని' టీజర్ లాంచ్

ప్రముఖ నిర్మాత చరణ్ తేజ్ ఉప్పలపాటి దర్శకత్వం వహిస్తున్న పాన్ ఇండియా చిత్రం మహారాగ్ని. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో బాలీవుడ్ స్టార్ నటులు కాజోల్, ప్రముఖ కొరియోగ్రాఫర్ ప్రభుదేవ ప్రధాన సీల్ తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రం నుంచి తాజాగా టీజర్ విడుదలైంది. ఈ టీజర్‌లో ముఖ్యంగా ప్రధాన క్యారెక్టర్‌లను ఇంట్రడ్యూస్ చేశారు. బ్యూటీ సంయుక్తను మీనన్ కూడా చాలా ఇంటెన్స్ పాత్రలో కనిపిస్తున్నట్లు టీజర్ చూస్తూ అర్థమవుతుంది. ఇక చివరిగా డైనమిక్ లేడీ, బాలీవుడ్ బ్యూటీ కాజోల్ ఎంట్రీనే అద్భుతంగా ఉంది. మహారాగ్ని క్వీన్ ఆఫ్ ట్యాగ్‌లైన్‌తో ముఖ్యంగా టీజర్‌లో విజువల్ అద్భుతంగా ఉన్నాయని చెప్పవచ్చు. ఈ దేశానికి వెన్నముక అనేది టీజర్ చూస్తూనే అర్థమవుతుంది. గైస్‌బంప్స్ తెప్పించే బిజిఎం అందించాడు. టీజర్ కట్ చేసిన విధానం కూడా కట్టిపడేసింది. ఈ విషయంలో ఎడిటర్ నవీన్ నూలి పనితనం కనిపిస్తుంది. మరి ముఖ్యంగా చెప్పుకోవాల్సింది ప్రొడక్షన్ వాల్యూస్ అండ్ ఆర్ట్ వర్క్ గురించి విజువల్స్ చాలా రిచ్‌గా ఉన్నాయి. కచ్చితంగా పాన్ ఇండియా ప్రేక్షకులు ఒక అద్భుతాన్ని చూడబోతున్నారని టీజర్ చూస్తేనే అర్థమవుతుంది. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన మరో బ్రహ్మాండమైన అప్డేట్ వెలువడనుందని సమాచారం.

నటీనటులు: కాజోల్, ప్రభుదేవ్, నసీరుద్దీన్ షా, సంయుక్తమీనన్, జిషుసేన్‌గుప్తా, ఆదిత్య సీల్ తదితరులు. కథ-దర్శకత్వం: చరణ్‌తేజ్ ఉప్పలపాటి, స్క్రీన్‌ప్లే: నిరంజన్ అయ్యంగార్, జెస్సి కాఖురానా, నిర్మాత: వెంకటఅనిష్ దొరిగిల్లు, బ్యానర్: ఇ7, బవెజ స్టూడియోస్, సంగీత దర్శకుడు: హర్షవర్ధన్ రామేశ్వర్, సినిమాటోగ్రాఫర్: జి.కె. విష్ణు, ఎడిటర్: నవీన్ నూలి, ప్రొడక్షన్ డిజైనర్: సాహి సురేష్, మార్కెటింగ్: సీజన్ డిజిటల్ నెట్ వర్క్, పీఆర్‌వో: హరీష్, దినేష్ తదితరులు.



## సినీ,రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్ ఒక ప్రభంజనం సృష్టించారు

- మాజీ ఎమ్మెల్యే మక్కెన

**వినుకొండ,మే28,ప్రభాతవార్త:**



తెలుగు ప్రజల గుండెల్లో అన్న నందమూరి తారక రామారావు చిరస్థాయిగా చెరగని ముద్ర వేశారని టీడీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు ఆదేశాల మేరకు పట్టణం లోని తెదేపా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ తెదేపా అధ్యక్షులు పఠాన్ ఆయూబ్‌ఖాన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మక్కెన మాట్లాడుతూ సినీ, రాజకీయ రంగాల్లో అన్న నందమూరి తారక రామారావు ఒక ప్రభంజనం సృష్టించారన్నారు. ఎప్పటికి గుర్తుండిపోయే విధంగా శ్రీరాముడు, శ్రీకృష్ణుడు వంటి పౌరాణిక పాత్రలు ధరించి మెప్పించడం ఒక్క ఎన్టీఆర్‌కే సాధ్యమైందన్నారు. టీడీపీని స్థాపించిన 9నెలల్లోనే అధికారం చేపట్టి పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత అన్న ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం, ఆస్తిలో ఆడపడుచులకు హక్కు, మండల వ్యవస్థ వంటి కార్యక్రమాలతో సుపరిపాలన చేశారని కొనియాడారు. ఆ మహానాయకుడి స్ఫూర్తిగా నేడు టీడీపీ శ్రేణులు, అధినేత చంద్రబాబు నాయుడు అడుగులు వేస్తున్నారని అన్నారు. జూన్ 4న తెదేపాకూటమి ప్రభుత్వం ఏర్పడనుందన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, న్యాయవాదులు నలబోలు రామకోటేశ్వరరావు, పోట్లూరి సైదారావు, నక్కా వీరారెడ్డి, సౌదాగర్ జానీ, ముత్తినేని ఏడుకొండలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## యుగపురుషుడు ఎన్‌టిఆర్.. గడ్డి కృష్ణారెడ్డి

**ఎ కొండూరు, మే 28, ప్రభాత'వార్త' :**



ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం మండల కేంద్రమైన ఎ కొండూరులో మండల టిడిపి ఆధ్వర్యంలో పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ ఎన్‌టి రామారావు 101వ జయంతి కార్యక్రమాన్ని మండల టిడిపి ప్రెసిడెంట్ గడ్డి కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ స్వర్గీయ ఎన్‌టి రామారావు పేదలకు కూడు గూడు నీడ కల్పించి సమాజమే దేవాలయం ప్రజలే నా దేవుళ్లని వారి సంక్షేమానికి రాష్ట్రాభివృద్ధికి చేసిన కృషి ఎందరో యువకులను రాజకీయ నాయకులుగా తీర్చిదిద్దిన యుగపురుషుడు అన్న ఎన్‌టి రామారావు అని కృష్ణారెడ్డి ఘన నివాళులర్పించారు. తిరువూరు ఎఎంసి మాజీ చైర్మన్ అలవాల రమేష్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఎన్‌టిఆర్ 1982లో పార్టీని స్థాపించి కేవలం 9నెలల్లోనే అధికారంలోకి తెచ్చిన గొప్ప రాజకీయ దురంధరుడని రమేష్‌రెడ్డి ఘననివాళులర్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి వనపర్ల డేవిడ్‌రాజు పిన్నమనేని శ్రీనివాసరావు (అబ్బు) మల్లెబోయిన వెంకట నరసింహారావు (సిఎం బాబాయ్) ఉమ్మడి కృష్ణాజిల్లా టిడిపి వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు దారా నాగేశ్వరరావు (బుజ్జి) సర్పంచ్ చిట్టిబాబు, తరిగొప్పుల హుస్సేన్ బాబు వంటా శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ చంద్రునాయక్, పి.చైతన్య తదితరులు పాల్గొని అన్న ఎన్‌టి రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## పేదప్రజల గుండె చప్పుడు అన్న ఎన్‌టిఆర్

**ఎ కొండూరు, మే 28, ప్రభాత'వార్త' :**



ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామంలో అన్న ఎన్‌టి రామారావు జయంతిని గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సెక్రటరీ జంగా కిషోర్ కుమార్, అన్నె వెంకట రవికుమార్ చౌదరి, మాజీ సర్పంచ్ మోర్ల తిరుపతిరావు, మేకల రామారావు (జాన్), కొండెపాటి వెంకట సుబ్బారావు మరీదు చలపతిరావు, ఎస్‌కె ఆదాం షరీఫ్, ఎస్‌కె సుభాని, హుస్సేన్ బాబు పాల్గొని ఎన్‌టిఆర్ పేద ప్రజల గుండె చప్పుడని వెండితెర పైనే కాకుండా రాజకీయాల్లో గొప్ప ముద్ర వేసుకున్న ధృవతార ఎన్‌టిఆర్ అని వీరు పేర్కొన్నారు. వెనువెంటనే ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో మోర్ల నరేంద్ర, పి.రవి, జోగి రమేష్, ఉమా, బి.శ్రీను, పి.నాగ, సుబ్బారావు, వెంకట నాగేశ్వరరావు, ఎస్.సత్యం, గోవిందు, బద్దు, కృష్ణ తదితరులు పాల్గొని కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

## విద్యుత్ మోటారుకు మరమ్మతులు

- వార్త కథనానికి స్పందన

**ఎ కొండూరు, మే 28, ప్రభాత'వార్త' :**



తాగునీరు లీకేజితో చైతన్యనగర్ పంచాయతీ గిరిజన కష్టాలు అన్న శీర్షికతో మంగళవారం వార్తలో ప్రచురితమైన కథనానికి పంచాయతీ అధికారులు స్పందించి మంగళవారం రక్షిత మంచినీటి ట్యాంక్‌కు వెళ్లే విద్యుత్ మోటార్ వద్ద లీకేజ్ సరిచేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ కెటిరాజు సిబ్బంది పాల్గొన్నారు.

## శాంసంగ్ గెలాక్సీ ఎఫ్ 55 5జి భారత్‌లో విడుదల

**విజయవాడ, మే 28, ప్రభాత'వార్త' :**

శక్తివంతమైన స్నాప్‌డ్రాగన్ ప్రాసెసర్‌తో శాంసంగ్ గెలాక్సీ ఎఫ్ 55 5జి స్మార్ట్‌ఫోన్‌ను భారత్‌లో విడుదల చేస్తున్న శాంసంగ్ ఇండియా ఎంఎక్స్ డివిజన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రాజు పుల్లన్ ఒక ప్రకటనలో తెలిపారు. క్లాస్‌వేగన్ లెదర్ డిజైన్‌తో పాటు శాడిల్ స్టిచ్ నమూనా, బంగారురంగులో వున్న కెమేరా డెకో ప్రీమియంలో లభిస్తుందన్నారు. 128 హార్డ్‌డిస్క్, నాలుగు తరాల ఓఎస్ అప్‌గ్రేడ్‌లు, ఐదేళ్ళ సెక్యూరిటీ అప్డేట్లు, నాక్స్ భద్రతతో కూడిన ఈ స్మార్ట్‌ఫోన్ శాంసంగ్ శ్రేష్టతకు నిదర్శనమన్నారు.

## అమేజాన్ నుండి బీదవర్గాల ప్రజలకు విద్య, నైపుణ్య శిక్షణ

**విజయవాడ, మే 28, ప్రభాత'వార్త' :**

బీదవర్గాల ప్రజలకవసరమైన విద్య, నైపుణ్య శిక్షణలను అందించడంపై దృష్టిపెడుతున్నట్లు అమేజాన్ సంస్థ ప్రతినిథులు ఒక ప్రకటనలో తెలిపారు. ఫ్యూచర్ ఇంజనీరింగ్ వంటి ప్రోగ్రాంలు కంప్యూటర్ సైన్స్ విద్యలో అంతరం తగ్గించాలని, విభిన్న నేపథ్యాల నుండి వచ్చిన యువ విద్యార్థులకు వారి భవిష్యత్ కెరీర్ల కోసం కీలకమైన నైపుణ్యాలను పొందే అవకాశాన్ని అందించే లక్ష్యంగా ఆర్థిక అడ్డంకులను తొలగిస్తూ అనేక స్కాలర్‌షిప్పు ప్రోగ్రామ్‌లు తోడ్పడుతున్నాయన్నారు.

## 31నుండి అమెజాన్ వార్డ్ రోబ్ రిఫ్రెష్ సేల్

**విజయవాడ, మే 28, ప్రభాత'వార్త' :**

ఈనెల 31 నుండి జూన్ 5 వరకు అమేజాన్ ఫ్యాషన్‌పై వార్డ్ రోబ్ రిఫ్రెష్ సేల్ యొక్క 14 వ ఎడిషన్‌ను అందుబాటులోకి తెస్తున్నట్లు సంస్థ అమేజాన్ ఫ్యాషన్ వైస్ ప్రెసిడెంట్ సౌరబ్ శ్రీవాత్సవ ఒక ప్రకటనలో తెలిపారు. ఫ్యాషన్, సౌందర్య ఉత్పత్తుల్లో ప్రముఖ బ్రాండ్స్‌పై 50-80 శాతం ప్రీమియం బ్రాండ్స్‌పై కనీసం 60శాతం, తగ్గింపు పొందవచ్చన్నారు. బిబా, అలెన్‌సోలీ, వాన్‌హ్యూసేన్, క్రోక్స్, ప్యూమా, మైఖెల్ కోర్స్, టైటా, ఫాస్టట్రాక్, లాక్మే, గివా, బిబా, లావీ, డవ్, సఫారి, అమెరికన్ టూరిస్టర్, పియోరా, యుబెల్లా మరియు 1500 బ్రాండ్స్ దస్తున్న కొనుగోలు చేయొచ్చన్నారు. ప్రీపెయిడ్‌లావాదేవీలపై ప్రైమ్‌కస్టమర్స్ అదనంగా 10శాతం క్యాష్‌బ్యాక్ అందిస్తామన్నారు.

## ప్రపంచ తెనాలి వైపు చూసేలా చేసింది ఎన్టీఆర్ శత జయంతి వేడుకలే

- మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

**తెనాలి, మే 28 (ప్రభాతవార్త) :**



శకపురుషుడు ఎన్టీఆర్ శత జయంతి వేడుకలను 365రోజులు తెనాలిలో ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో నిర్వహించడం ద్వారా ప్రపంచం తెనాలి వైపు చూసిందని, ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం వహించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నానని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. మంగళవారం సాయంత్రం ఎన్‌విఆర్ కన్వెన్షన్ హాలులో ఎన్టీఆర్ 101వ జయంతి మహోత్సవం విశేషంగా నిర్వహించారు. 2022-23సంవత్సరంలో తెనాలిలో ఎన్టీఆర్ శత జయంతి వేడుకల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల ఎవి ప్రదర్శనతో మొదలైన సభా కార్యక్రమంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అధ్యక్ష ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావానికి ముందు ఆ తరువాత రాజకీయాలు అని చెప్పుకునే విధంగా రాజకీయాల్లో ప్రజలను చైతన్య వంతులను చేసిన ఘనత నందమూరి తారక రామారావుకే దక్కుతుందన్నారు. ఆయన శత జయంతి వేడుకలను 365రోజులు నిర్వహించే కార్యచరణలో తనకు తోడ్పాటును అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు చెబుతూ ముగింపు కార్యక్రమాన్ని మరింత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు మొదలైయ్యాయని, నూతనకూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అత్యంత వైభవోపేతంగా ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కార్యచరణ రూపొందిస్తున్నామన్నారు. తొలుత నందమూరి విగ్రహానికి మాజీ మంత్రి ఆలపాటి, కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్‌లు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ శత జయంతి కార్యక్రమాల రూపకర్త సినీ మాటల రచయిత బుర్రా సాయిమాధవ్ మాట్లాడుతూ ప్రపంచమంతా తెనాలి గురించి మాట్లాడుకునే విధంగా శత జయంతి ఉత్సవాలు జరుపుకున్నామని, ఇందుకు సంబంధించిన సావనీర్‌ను రూపొందించే కార్యచరణ కొనసాగుతుందన్నారు. సావనీర్‌కు రమే రామే మనోరమే అనే నామకరణం చేయనున్నట్లు తెలిపారు. నటుడుగా, నాయకుడుగా సమాజ సేవకుడిగా నందమూరి తారక రామారావు భవిష్యత్ తరాలకు సైతం ఆదర్శ ప్రాయంగా ఉంటారని కొనియాడారు. 365రోజులు వారానికి ఐదు సినిమాలు చొప్పన, నాట కళాకారులను, సినీ కళాకారులను సత్కరించుకున్న తీరు సావనీర్ ద్వారా మరోకసారి ప్రజల్లోకి వస్తుందన్నారు. కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఎన్టీ రామారావుతో 1983లో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి కూడా అప్పట్లో టెన్నీస్ ప్లేయర్‌గా రాణిస్తున్న తనను ప్రోత్సహించిన తీరును వివరించారు. తెలుగు జాతి కోసం ముఖ్యమంత్రిగా రాజకీయ నాయకుడిగా ఆయన సేవా స్ఫూర్తి సమాజంలోని పేద వర్గాలకు అందించిన సంక్షేమ ఫలాలు స్ఫూర్తిదాయకమన్నారు. కిలో రెండు రూపాయల బియ్యం పథకం, పక్కా గృహాలు, జనతా వస్త్రాలు ఇలా విద్యార్థుకు మధ్యాహ్న భోజన పథకం అవన్ని కూడా పేర్లు మార్చుకుని ప్రస్తుతం కొనసాగుతున్నాయి తప్ప కొత్తదనం ఏమీ లేదన్నారు. అణగారిన వర్గాలు రాజకీయంగా, సామాజికంగా ఆర్థికంగా ఎదిగేందుకు నందమూరి తారక రామారావు రాజకీయ ప్రవేశం ద్వారా వారధిగా నిలిచారని ఆయన స్ఫూర్తిని రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం ద్వారా ముందుకు తీసుకువెళతామని అన్నారు. ఇదే సభలో మహిళా కమీషన్ మాజీ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, బిజెపి నాయకులు మాదల శ్రీనివాస్, గిరిధర్ గౌడ్, డాక్టర్ శారద, డాక్టర్ పాటిబండ్ల దక్షిణామూర్తి, తదితర ప్రముఖులు ప్రసంగించారు. వేలాదిగా ఎన్టీఆర్ అభిమానులు తెలుగుదేశం శ్రేణులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రమే రామే మనోరమే సావనీర్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు.



## తెలుగు జాతికి గర్వకారణం స్వర్గీయ ఎన్టీఆర్: వీరవల్లి మురళి

**తెనాలి, మే 28 (ప్రభాతవార్త) :**



తెలుగువారి ఆత్మగౌరవం ఢిల్లీ వీధుల్లో నలిగిపోతున్న సమయంలో తెలుగు ప్రజల ప్రయోజనాల కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచిన మహనీయుడు నందమూరి తారక రమారావు అని గణేష్‌యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి ఘనంగా నివాళులర్పించారు. నందమూరి తారక రామారావు 101వ జయంతిని పురస్కరించుకుని మండలంలోని అంగలకుదురు గణేష్‌యూత్ సెంటర్‌లో మంగళవారం ఎన్టీఆర్ చిత్రపటం చెంత పువ్వులుంచి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ఎన్టీఆర్ 101 జయంతిని కేక్‌ను కట్ చేసి అభిమానులతో తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా వీరవల్లి మురళి మాట్లాడుతూ నందమూరి తారక రామారావు నటుడుగా రాజకీయ నాయకుడిగా ప్రజా సేవకుడిగా విభిన్న అంశాల్లోను విశిష్టతను చాటుకున్న మహానీయుడుని భావితరాలకు ఎన్టీఆర్ విధానాలు స్ఫూర్తిదాయకమని నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కనగాల నాగభూషణం, బొద్దులూరి వేణు, గొల్లపూడి సాయిగిరి, ఆలపాటి వెంకట్రామయ్య, ఉన్నవ మురళీధర్, కనగాల పిచ్చయ్య, ముక్కాముల వెంకట సుబ్బయ్య, షేక్ సలామ్, ఎల్‌ఎంఎల్ ఖాదర్ తదితర ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## శకపురుషుడు ఎన్టీఆర్ 101వ జయంతికి అభిమానుల ఘన నివాళి

**తెనాలి, మే 28 (ప్రభాతవార్త) :**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు విశ్వ విఖ్యాత నాట సార్వభౌముడు నందమూరి తారక రామారావు 101వ జయంతిని పురస్కరించుకుని తెనాలి పట్టణంలో, మండల గ్రామాల్లో ఎన్టీఆర్ అభిమానులు ఘనంగా నిర్వహించారు. మంగళ వారం స్థానిక శివాజీచౌక్ సెంటర్‌లో కాళిమాత దేవస్థానం ఛైర్మన్ గుమ్మడి రమేష్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండలు వేసి కేక్ కట్ చేసి అభిమానులతో జయంతి వేడుకలను విశేషంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు. అదే విధంగా ఆర్టీసి బస్టాండ్ సమీపంలో తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర నాయకులు ఈదర వెంకట పూర్ణచంద్ ఆధ్వర్యంలో తమ సంస్థ కార్యాలయంలో ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలను విశేషంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్ణచంద్ మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాల్లోని వృద్దులకు పెన్షన్ సౌకర్యం కల్పించిందని ఎన్టీఆర్, దశల వారీగా పెంచుకుంటూ రాబోయే కూటమి ప్రభుత్వంలో వృద్దుల పెన్షన్ రూ.4వేలకు చేరుకుంటుందని ఈ ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. అదే విధంగా గాంధీచౌక్ సమీపంలోని నెహ్రూ రోడ్డులో ఎన్టీఆర్ అసోసియేషన్ సభ్యులు రాజకీయాలకు అతీతంగా ఎన్టీఆర్ సుయోధన పాత్రలో ఆ సెంటర్లో ఉన్నటువంటి ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సూర్యశిల్పశాల నిర్వాహకులు కాటూరి వెంకటేశ్వరరావు రవిచంద్ర తదితర ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు

**పొన్నూరు, మే 28,ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రజానీకానికి మేలు కలిగే విధంగా సంస్కరణలు తెచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి, టిడిపి వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావుకే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ 101జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ కరణం వ్యవస్థను రద్దు చేసి కాంగ్రెస్‌లో ఉండే ఒక వర్గం చేతుల్లో ఉన్న లక్షల ఎకరాల భూములకు విముక్తి కల్పించడంతోపాటు బలహీన వర్గాలకు దక్కే విధంగా చేశారన్నారు. ఆడ బిడ్డలకు ఆస్థి హక్కు కల్పించారన్నారు. ధనికులు మాత్రమే తినే బియ్యాన్ని కిలో రూ.2కే అందజేసిన ఘనత ఎన్టీఆర్‌దేనన్నారు. ఈ విధంగా చెప్పుకొంటూ పోతే సీని, రాజకీయ రంగాలలో ఎదురులేని నాయకుడుగా పేరు పొందారన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధనకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని టిడిపి కృషి చేస్తుందన్నారు. తొలుత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.జయంతి సందర్భంగా కేక్ కట్ చేయడంతోపాటు స్వీట్లను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బండ్లమూడి బాబూరావు, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, ఆరె ప్రసాద్, మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, ఆకుల సాంబశివరావు,మగ్బుల్‌బేగ్,తదితరులున్నారు.

## గడువు తీరిన పురుగుమందులను దుకాణాల్లో ఉంచవద్దు

- విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్‌ఐ రామచంద్రారెడ్డి

**మాచర్ల, మే 28 ప్రభాతవార్త:**



గడువు తీరిన పురుగుమందులను దుకాణాల్లో ఉంచవద్దని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్ఐ రామచంద్రారెడ్డి సూచించారు. మంగళవారం పట్టణంలోని విత్తన దుకాణాలను ఆయన పరిశీలించారు. ఆయా దుకాణాల్లో ఫారం-సి పత్రాలను పరిశీలించారు. ఫారం-సి లేని లేని విత్తనాలకు సంబంధించి రూ. 90 వేల విలువైన అమ్మకాలను నిలిపివేశారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ధేశించిన ధరలకే విత్తనాలను రైతులను విక్రయించాలన్నారు. బిజి-3, బిజి-4 రకాల నిషేదిత విత్తనాలను అమ్మవద్దని సూచించారు. అటువంటి విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట విజిలెన్స్ ఏవో రమణకుమార్, స్థానిక ఏవో లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.

## వివేకానంద విద్యానికేతన్ అధినేతకు మాతృవియోగం

**రేపల్లె, మే 28, ప్రభాతవార్త :**



స్థానిక వివేకానంద విద్యానికేతన్ అధినేత కొమ్మూరి వీరబ్రహ్మేంద్రస్వామికి మాతృవియోగం జరిగింది. కొమ్మూరి వీరబ్రహ్మేంద్రస్వామి తల్లి కొమ్మూరి శేషారత్నం(87) మృతి ఆ కుటుంబానికి తీరనిలోటని పట్టణ వైసిపి అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి అన్నారు. మృతదేహాన్ని నిజాంపట్నం మండలం ఎంపిపి మోపిదేవి విజయలక్ష్మీహరినాద్‌బాబు, స్థానిక వైసిపి నాయకులు అల్లంశెట్టి శ్రీనివాసరావు, పట్టెం శ్రీనివాసరావు, చదలవాడ శ్రీనివాసరావు, రెడ్డిశంకర్, బేతపూడి కోటేశ్వరరావు, చిమటాబాలాజి తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుబూతిని తెలియచేశారు. కొమ్మూరి వీరబ్రహ్మేంద్రస్వామిని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు ఫోన్‌ద్వారా పరామర్శించారు.

## టిడిని కార్యాలయంలో యన్టీఆర్ జయంతి వేడుకలు

**రేపల్లె, మే 28, ప్రభాతవార్త :**

విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ అవార్డుల గ్రహీత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారాకరామారావు 101వ జయంతి వేడుకలు స్థానిక టిడిపి కార్యాలయంలో నిర్వహించారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో యన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివ ప్రసాద్, పట్టణ టిడిపి అధ్యక్షులు జీపి రామారావు, నాయకులు జీవి నాగేశ్వరరావు, వెంకటయాదవ్, కొక్కిలగడ్డ వెంకటేశ్వరరావు, ఆలూరి డానియేలు, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కొల్లూరులో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**కొల్లూరు, మే 28 (ప్రభాతవార్త)**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు మండల కేంద్రమైన కొల్లూరులో మంగళవారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొల్లూరు పోలీస్ స్టేషన్ దగ్గర ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు, కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, కొల్లూరు పాల సొసైటీ అధ్యక్షులు శంకర రామ్మోహన్‌బాబు, గుమ్మడి శివ, పబ్బిశెట్టి సత్యకుమార్, కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా కొల్లూరు మండల పరిధిలోని గ్రామాల్లో ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొల్లూరు మండలం కొల్లూరు గ్రామం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మరియు క్రాప గ్రామములో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

## సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టింది ఎన్‌టిఆర్

**అమృతలూరు, మే 28 , ప్రభాత వార్త:**



దేశంలో మొట్టమొదటిసారిగా సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టింది మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్‌టి.రామారావు అని పలువురు టిడిపి నాయకులు తెలిపారు. ఎన్‌టిఆర్ 101వ జయంతి సందర్భంగా మంగళవారం మండలంలోని అమృతలూరు, కూచిపూడి, మూల్పూరు, ఇంటూరు, మోపర్రు, గోవాడ గ్రామాల్లో టిడిపి నాయకులు ఎన్‌టిఆర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా గ్రామాల్లో కేక్‌లు కట్ చేసి అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు. పేదవారికి కూడు, గూడు, గుడ్డ ఇవ్వడమే అధికారానికి అర్థమని చెప్పి ఆచరించిన మహోన్నత వ్యక్తి ఎన్‌టిఆర్ అని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు కొత్తపల్లి రవీంద్రబాబు, మాజీ జడ్‌పిటిసి శరణు శేషగిరి రాజేంద్రప్రసాద్, యలవర్తి బ్రహ్మానందం, బి.రామేశం, నార్ల శ్రీనివాసరావు, ఆర్.వెంకటసూర్యనారాయణ, సుబ్బారెడ్డి, పాములపాటి సుబ్బారావు, ఐమళ్ల ప్రమోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టీనా చౌదరిని సత్కరించిన సబ్ కలెక్టర్ ప్రకర్‌జైన్

**తెనాలి, మే 28 (ప్రభాతవార్త) :**



తెనాలి పట్టణానికి చెందిన నృత్య కళాకారిణి టీనా చౌదరి ఇటీవల హైదరాబాద్ రవీంద్రభారతిలో నృత్య ప్రదర్శనల ద్వారా అరుదైన ఇంటర్నేషనల్ అవార్డు అందుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో టీనా చౌదరిని సబ్ కలెక్టర్ ప్రకర్‌జైన్ అభినందించారు. ఆమెకు దుశ్శాలువను కప్పి మెమోంటోను అందజేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ అరుదైన గౌరవాన్ని దక్కించుకున్న టీనాచౌదరి భవిష్యత్‌లో మరింతగా రాణించాలని అభినందనలు తెలిపారు. మా ఎపి వ్యవస్థాపక అధ్యక్షులు సినీ దర్శకులు దిలీప్‌రాజా మాట్లాడుతూ 290మంది నృత్య కళాకారుల ప్రదర్శించిన ప్రదర్శనలో టీనా చౌదరి విశేష ప్రతిభను కనబరచి లిటిల్ చామ్స్ అకాడమీ ఆఫ్ ఇండియా ద్వారా హోప్ ఇంటర్నేషనల్ వరల్డ్ రికార్డు సాధించడం తెనాలి ప్రాంతానికి గర్వకారణమని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్నే సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి మధ్యాహ్నం భోజన పథకం నిర్వాహకులకు శిక్షణ

**యడ్లపాడు, మే 28, ప్రభాతవార్త**



పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు రుచికరమైన పౌష్టికాహారాన్ని అందించాలన్న సంకల్పంతో ప్రభుత్వం అందించే మధ్యాహ్నం భోజనాన్ని రుచిగా, శుచితో పాటు పౌష్టిక అహారాన్ని అందించే విధంగా అందరూ సమిష్టిగా పనిచేయాలని ఎంఈఓలు ఎన్ అరుణ్ కుమారి, నాగరత్నం తెలియజేశారు. మంగళ వారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలానికి చెందిన మధ్యాహ్న భోజన నిర్వాహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనంతోపాటు పోషక విలువలతో కూడిన అహారాన్ని అందించడంలో ఎండిఎం నిర్వాహకులు చిత్తశుద్ధితో పనిచేయాలని, విద్యార్థులు ఒక ముద్దకూడా వృధాకాకుండా ఉపాధ్యాయులు సైతం తినేలా నాణ్యమైన అహారాన్ని అందించాలని సూచించారు. వీటితోపాటు వేరుశనగ చిక్కిలు, రాగిజావ, తయారు చేయడంలో ప్రత్యేక శ్రద్ద చూపాలన్నారు. అనంతరం వంట చేసే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు సలహాలు సూచనలు అందించారు. వంటగదిలో వంటపాత్రలు శుభ్రంగా ఉంచాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, భోజన పథక నిర్వహకుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులకు మాస్టర్ ట్రైనింగ్ విజయలక్ష్మి అధ్వర్యంలో వంటల పోటీలు నిర్వహించి రుచిగా తయారు చేసిన వారికి బహుమతులు అందజేసారు.

## ఆంధ్రుల గొప్పతనాన్ని చాటిన వ్యక్తి నందమూరి

**యడ్లపాడు, మే 28, ప్రభాతవార్త**



తన నటనా చాతుర్యంతో ప్రజలలో గొప్ప కళాకారుడిగా, నటసారధిగా వన్నెతెచ్చిన మహానాయకుడు, పేదల పెన్నిధి, జనాకర్షణనేతగా ఆంధ్రుల గొప్పతనాన్ని నలుదిక్కులకు చాటిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రాముడని మండల తెలుగు దేశం పార్టీ నాయకులు కొనియాడారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో మంగళవారం స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ జయంతి పురస్కరించుకొని అయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలు రాజకీయ పార్టీలు పాటించాలి

**యడ్లపాడు, మే 28, ప్రభాతవార్త :**

త్వరలో జరుగనున్న ఎన్నికల కౌంటింగ్ రోజున రాజకీయ పార్టీ విధిగా ఎన్నికల నిబందనలు పాటించాలని యడ్లపాడు, నాదెండ్ల మండలాలకు సంబంధించి నియమితులైన ప్రత్యేకాధికారి సిఐ సుబ్బారావు పేర్కొన్నారు. మండల పరిధిలోని సొలస గ్రామంలో మంగళవారం రాత్రి పోలీసులు రాజకీయ, ప్రజా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జరుగనున్న కౌంటింగ్ ప్రక్రియ రోజున రాష్ట్ర వ్యాప్తంగా 144సెక్షన్ అమలులో ఉంటుందని, గెలుపోటములు వెల్లడైన తరువాత రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. నలుగురికి మించి ఎవరూ ఉండరాదని, బాణా సంచా కాల్చరాదని, బైక్‌లపై చక్కర్లు కొట్టడం వంటివి చేయరాదని, ప్రతి గ్రామంలో స్థానిక పోలీస్ సిబ్బంది ఉంటారని, ఎక్కడైన సమస్యలు సృష్టించితే వారిని గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు.

## దైనందన జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యకు భగవద్గీత పరిష్కారం చూపుతుంది : గాంధిక్లబ్స్ చైర్మన్ ఘంటసాల బంగారుబాబు

**చిలకలూరిపేట, మే 28, ప్రభాతవార్త**



దైనందన జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యకు భగవద్గీత పరిష్కారమార్గం చూపుతుందని గాంధిక్లబ్స్ ఇంటర్నేషనల్ చైర్మన్ ఘంటసాల బంగారుబాబు అన్నారు. మంగళవారం పట్టణంలోని మోడరన్ గ్రీన్‌వ్యాలి స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో భగవద్గీత, కరాటే, కర్రసాములలో శిక్షణ పొందిన 80మంది విద్యార్థులకు మెమెంటోస్‌తో పాటు ప్రశంసాపత్రాలను కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బంగారుబాబు మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నత జీవితానికి బాటలు వేసే విధంగా, ఆధ్యాత్మికతతో పాటు దేహధారుఢ్యం కలిగి ఉండాలనే ఉద్ధేశంతో వేసవి సెలవులలో విద్యార్థులకు మంచి శిక్షణగా భగవద్గీత, కరాటే, కర్రసాములలో శిక్షణ ఇప్పించామన్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక సంస్థ శ్రీ రామకృష్ణాసేవాసమితి అధ్యక్షులు చేబ్రోలు శ్రీనివాసరావు గురూజీ సహకారంతో విద్యార్థులకు ఉచితంగా భగవద్గీత పఠనాభ్యాసం, అదేవిధంగా బ్లాక్‌బెల్ట్2 డాన్ కరాటే మాష్టర్ బి రాజు ఆధ్వర్యంలో కరాటేలో, కర్రసాములో శిక్షణ ఇప్పించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధియన్ చిలకల వెంకట్, పసుమర్తి సత్యనారాయణ, టి మణిదీప్, ఆలపాటి పాండురంగారావు, తుర్లపాటి శ్రీనివాసరావు, బూదాటి వెంకటేశ్వర్లు, మద్ది గుర్నాధం, 120 మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ రోజు శాంతి భద్రతల పరిరక్షణపై తహసిల్దార్ ఆధ్వర్యంలో సమావేశం

**నాదెండ్ల,మే28,ప్రభాతవార్త**



ఇటీవల రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలు జూన్4వతేదిన వెలువడనున్నాయి. ఈ నేపద్యంలో మండలంలో కౌంటింగ్ రోజున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకూడా ఉండేందుకు విఆర్ఓలకు, విఆర్ఎలకు యంపిడిఓ కార్యాలయంలో తహసిల్దార్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సమావేశంలో తహసిల్దార్, యంపిడిఓ, ఎస్ఐ తదితర అధికారులు మాట్లాడుతూ గ్రామాలలో ఎటువంటి గొడవలు, అల్లర్లకు అవకాశమున్నా ముందస్తు సమాచారం ఇవ్వవలసినదిగా వారు ఆదేశించారు. సదరు శాంతి భద్రతల పరిరక్షణ విషయమై గ్రామాలలో నాదెండ్ల పోలీస్ వారు తీసుకుంటున్న చర్యల గురించి ఈ సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా యంపిడిఓ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ యంసిసి కోడ్ అమలు విషయమై తగు చర్యలు తీసుకోవాలని తెలియచేశారు. ఈ కార్యాలయంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చుక్కా విన్సెంట్ పాల్‌కు నేషనల్ సేవారత్న పురస్కారం

**చిలకలూరిపేట, మే 28, ప్రభాతవార్త**



పట్టణానికి చెందిన ప్రముఖ కళాకారుడు, సమాజ సేవకుడు చుక్కా విన్సెంట్ పాల్‌కు నేషనల్ సేవారత్న పురస్కారం లభించింది. మంగళవారం ఒంగోలులో జరిగిన కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఎచీవర్స్ కౌన్సిల్ సభ్యులు ఈ పురస్కారాన్ని ఆయనకు అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న వర్ధమాన సినీనటి దీనా చౌదరి చేతులమీదుగా ఆ అవార్డును విన్సెంట్‌పాల్‌కు అందించి ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో విన్సెంట్‌పాల్‌తో పాటు బుచ్చేశ్వరరావు, స్థానిక వైయంసిఏ అధ్యక్షులు రామ్మోహన్, కార్యదర్శి ప్రసన్న, బి మాణిక్యారావు తదితరులు పాల్గొన్నారు.

## పేదల హృదయాల్లో స్థిరస్థాయిగా సియం వైఎస్ జగన్ : వైకాపా

**నరసరావుపేట, మే 28 ప్రభాతవార్త :**



పేదల హృదయాల్లో స్థిర స్థాయిగా నిలిచిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని ఆయన పాలనను అన్ని వర్గాల ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారని వైకాపా నాయకులు అట్లూరి విజయ కుమార్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మంగళవారం విజయకుమార్ పార్టీ నాయకులు తలారి నాని, బొమ్ము జయరావు, వీరాస్వామి, కాల్వ చిన్నబాబు తదితరులతో కలిసి మాట్లాడారు. చంద్రబాబు డైరెక్షన్‌తోనే కూటమి నాయకులు, కార్యకర్తలు పోలింగ్ రోజు గొడవలు చేసారని, దాడులు, అల్లర్లు చేయటం జరిగిందన్నారు. సంక్షేమ పథకాలు అందుకున్న ప్రజలు రెండవసారి జగన్ కావాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. వచ్చే నెల 4న సిఎంగా జగన్‌మోహన్‌రెడ్డి వెంట వారు ఏ విధంగా ఉన్నారో ప్రజలు ఓట్లు స్పష్టం చేయటం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి చేసి శాంతి పేటగా మార్చారని అన్నారు. హ్యాట్రిక్ విజయం సాధించబోతున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ఇంటిపై టిడిపి, జనసేన గుండాలు దాడి చేయటం, వారి కుటుంబసభ్యులపై భౌతిక దాడి జరగటం దారుణమన్నారు. అదే విధంగా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, మంత్రి అంబటి రాంబాబులపై దాడులకు దిగాటం అన్యాయంగా ఉందన్నారు. జూన్4న జరిగే కౌంటింగ్ రోజున ఎటువంటి గొడవలు లేకుండా ఎన్నికల అధికారులు పూర్తిస్థాయి బందోబస్తు ఏర్పాటు చేయాలని నాయకులు అట్లూరి విజయకుమార్ కోరారు.

## జిల్లా టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**నరసరావుపేట, మే 28 ప్రభాతవార్త :**



పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 101 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా రాష్ట్ర టిడిపి డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి తెలిపారు. కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండెల్లో ఆయన చిరస్మరణీయుడన్నారు. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచం నలుమూలల చాటి చెప్పారని గుర్తు చేసారు. పార్టీ స్థాపించి 9నెలల కాలంలో అధికారంలోకి తెచ్చిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. పేద వర్గాల ప్రజలకు ఆయన దైవంగా నిలిచారని తెలిపారు. ఆయన స్ఫూర్తితో ముందుకు వెళతామని డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు అన్నారు. కార్యక్రమంలో నాయకులు కుమ్మెత కోటిరెడ్డి, క్రాంతి కుమార్, గొట్టిపాటి జనార్ధన్‌బాబు, భార్గవ్‌సాయి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కొలికొండ కొండలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**మంగళగిరి,మే 28,ప్రభాతవార్త :**



తెలుగుదేశం, జనసేన, బిజేపి ఉమ్మడి పార్టీ కార్యాలయం వద్ద ఆ మహానీయుని స్మృతికి ఘన నివాళులు అర్పించిన రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్‌చంద్,గ్రామ టిడిపి అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య, గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు నడవన దుర్గారావు, టిడిపి సీనియర్ నాయకులు మాదల రమేష్‌బాబు,అన్నే చంద్రశేఖర ,జాలాది దానియేలు, బోయపాటి రమేష్, కంచర్ల బుల్లబ్బాయ్, అబ్రహాం, సూర్యదేవర రామకోటేశ్వరరావు, జాలాది సందీప్, అన్నే వెంకటేశ్వరరావు, బుర్ర ధనరాజ్, వెలగపూడి బ్రహ్మం, జాలాది దీపు,ఓంకార్, శృంగారపాటి రాజశేఖర్, లాల్ బేగ్, గుడిమెట్ల ఎల్లయ్య, కట్టా దుర్గారావు, షేక్ రియాజ్, మందపాటి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి-నివాళులు అర్పించిన డాక్టర్ అరవిందబాబు

**నరసరావుపేట, మే 28 ప్రభాతవార్త**



నరసరావుపేట నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్ధి డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆధ్వర్యంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 101 జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ బిసీ, ఎస్సీ, మైనార్టీ సెల్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళి తెలిపారు. సూర్యచంద్రులు ఉన్నంత కాలం ఎన్టీఆర్ తెలుగుప్రజలకు అందించిన సేవలు గుర్తు ఉంటాయని తెలిపారు. సినిమా రంగంలో రారాజు వెలిగిన ఆయన రాజకీయాలలో చక్రవర్తిగా అగ్ర స్థానంలో నిలిచారని పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలకు వారు ఆదర్శవంత మైన పాలన ముఖ్యమంత్రిగా అందించారని గుర్తు చేసారు. పేద వర్గాలు రాజకీయాలలో వచ్చేందుకు ఎన్టీఆర్ అందించిన ప్రోత్సాహం ఎంతో విలువైందన్నారు. కేంద్ర ప్రభుత్వం భారతరత్న బిరుదుని ఆయనకు అంకితం చేయాలని కోరారు. జూన్ 4వ తేదిన టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ప్రభుత్వం వస్తుందన్నారు. రామరాజ్యం తిరిగి తీసుకుని వస్తామని డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలేపల్లి, తేరాలలో పోలీసుల తనిఖీ

**దుర్గి, మే 27, ప్రభాతవార్త :**



పోలేపల్లి, తేరాలలో మంగళవారం పోలీసుల తనిఖీలు చేపట్టారు. ఎన్నికల నేపథ్యంలో ముందస్తు చర్యలో భాగంగా గ్రామాలలో పోలీసులు కార్డన్‌సెర్చ్ నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా భారీ సంఖ్యలో పోలీసులు పోలేపల్లి, తేరాలలో ఇంటింటి సోదాలు నిర్వహించారు. సరైన పత్రాలు లేని ఐదు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రశాంతంగా ఉండాలని ఎట్టి పరిస్థితిల్లోను వివాదాలకు తావు ఇవ్వద్దన్నారు. ఎమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలే తప్ప ఘర్షణలకు దిగవద్దన్నారు. కొత్త వ్యక్తుల సంచారం కనిపిస్తే తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. దుర్గి ఎస్సై కోటయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ తనిఖీలలో అడిషనల్ ఎస్పీ, డిఎస్పీ, ఇద్దరు సి.ఐలు, ఇద్దరు ఎస్సైలు, 65మంది సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలు దేహదారుడ్యానికి సోపానాలు

**దుర్గి, మే 27, ప్రభాతవార్త :**



క్రీడలు దేహదారుడ్యానికి సోపానాలని హెచ్ఒసి మాచర్ల క్లస్టర్ కోఆర్డినేటర్ కోటా యోహాను అన్నారు. ప్రపంచ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం దుర్గి, రాజానగర్, నిదానంపాడు గ్రామాల్లో క్రీడా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. చదువులతో పాటు క్రీడల్లో రాణిస్తే సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు. ప్రభుత్వాలు కూడా క్రీడాభివృద్ధికి తోడ్పడాలన్నారు. ర్యాలీ నిర్వహించి ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యన్.శైలజ, వి.నాగలక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల లెక్కింపు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి

**బాపట్ల, మే 28, ప్రభాతవార్త**



ఓట్ల లెక్కింపు ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత అధికారులు,సిబ్బంది పై ఉందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ పి.రంజిత్‌బాష తెలిపారు.స్థానిక ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో మంగళవారం కౌంటింగ్ సూపర్‌వైజర్లు,కౌంటింగ్ అసిస్టెంట్‌లు,సూక్ష్మ పరిశీలకుల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియ మాదిరిగానే ఓట్ల లెక్కింపు ఘట్టాన్ని జయప్రధంగా నిర్వహించడానికి యంత్రాంగం కంకణ బద్దులు కావాలన్నారు.పోలింగ్ ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించామని భారత ఎన్నికల కమీషన్ ప్రశంసించిన విషయాన్ని ఆయన తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో కీలక దశకు చేరకున్నామన్నారు. పారదర్శకంగా ఓట్ల లెక్కింపు జరగాలన్నారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ అధికారులు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. వివాదాలకు తావులేకుండా చూడాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ పరిశీలనలో ఈసిఐ సూచనలు పాటించాలన్నారు. ఓట్ల లెక్కింపు సమయంలో యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఆర్వో అదేశాలను అనుసరిస్తూ బాధ్యతతో విదులు నిర్వహించాలన్నారు. సకాలంలో ఓట్ల లెక్కింపు కేంద్రానికి సిబ్బంది చేరుకోవాలన్నారు. జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు కేంద్రంలో సమస్యలు ఉత్పన్న కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ఈవిఎం యంత్రాలలో ఓట్ల లెక్కింపు,ఈటిపిబిఎస్,పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు విదానంపై చిత్రాలను చూపుతూ శిక్షణ ఇచ్చారు.ఓట్ల లెక్కింపు సమయంలో ఎదరయ్యే సాంకేతిక సమస్యలు,వాటి పరిష్కార మార్గాలను ఆయన వివరించారు.ఓట్ల లెక్కింపు అధికారులు,సిబ్బంది విది నిర్వహణ పై అవగాహన కల్పించారు.ఈసిఐ మార్గదర్శకాలు పాటించాల్సిన విదానాలపై పూర్తి స్థాయిలో అవగాహనకల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు,ఆర్‌వోలు శిక్షణ నోడల్ అధికారి వివి.రమణ తదితరులు పాల్గొన్నారు.

## వీరాంజనేయ స్వామి హనుమజ్జయంతి మహోత్సవాలు

**బాపట్ల, మే 28, ప్రభాతవార్త:**



బాటప్ల పట్టణంలో ని చీల్‌రోడ్డులో వేంచేసి యున్న పాండురంగాస్వామి దేవాలయంలో ఈ నెల 31వ తేది నుంచి వీరాంజనేయస్వామి హనుమజ్జయంతి మహోత్సవాలు జరుగుతాయని శ్రీ లలితాత్రిపుర సుందరీ పీఠం నిర్వాహకులు నెమలికంటి హనుమంతరావు తెలిపారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హనుమజ్జయంతి మహో త్సవాలు ఈ నెల 31 నుంచి జూన్ 1,2తేదిలలో అత్యంత వైభవంగా జరుగుతాయన్నారు. 31వ తేది ఉదయం 7 గంటలకు పంచామృత అభిషేకం,తిరుప్పావడసేవ,సాయింత్రం స్వామివారి జన్మనక్షత్రం పుర్వాభద్ర సందర్భంగా ఉచిత సామూహిక సిందూరార్చన కార్యక్రమాలు జరుగుతాయన్నారు.ఈ కార్యక్రమానికి కొబ్బరికాయ,అరటిపండ్లు,పూలు,తమలపాకులు తెచ్చుకో వాలన్నారు. జూన్ 1వ తేదిన మామిడి పండ్లతో పూజలు జరుగుతాయన్నారు. 2వ తేది మన్యసూక్ష హనుమన్మహోమంత్రయుక్త శాంతిహోమం,పూర్ణాహుతి,సామూహిక అన్న సంతర్పణ జరుతాయన్నారు.పూజలో పాల్గొన దల్చిన భక్తులు ముందుగా అలయ అర్చకులు రొంపిచర్ల కేశవాచార్యులు 7386444371,అలయ అనువంశిక అర్చకులు మేదూరివెంకట అప్పలాచార్యులు 9346478011నెంబర్‌లలో సంప్రదించాలని ఆయనకోరారు.

## మహోన్నత వ్యక్తిత్వం ఎన్టీఆర్ సొంతం

**గుంటూరు కల్చరల్, మే 28, ప్రభాతవార్త**



తెలుగు సినిమా రంగాన్ని,దేశ రాజకీయ రంగాన్ని మలుపు తిప్పి నూతన చరిత్రకు నాంది పలికిన మహోన్నత వ్యక్తిత్వం ఎన్టీఆర్ సొంతమని అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు.సంస్థ కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి కార్యక్రమానికి సంగీత విద్వాంసులు వి.ఎస్.ఎన్.మల్లేశ్వరరావు అధ్యక్షత వహించారు.ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి సంస్థ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో కళాసౌధ అధ్యక్షుడు భిళ్ళా అశోక్ మాట్లాడుతూ ఎన్టీఆర్ సినీజీవిత గమనం కావచ్చు రాజకీయ ప్రస్థానం కావచ్చు స్వయంకృషితోనే ముందుకు సాగాయన్నారు.గాయకుడు రాజశేఖర్ మాట్లాడుతూ నిలువెత్తు స్ఫూరద్రూపంతో తెలుగుదనం ఉట్టి పడేలా ఆహార్యంతో కనిపించే ఎన్టీఆర్.సినీ,రాజకీయాల్లో సృష్టించిన నూతన ఒరవడి ఆయన్ను మహానటుడ్ని,మహా నాయకుడ్ని చేసిందన్నారు.సీనియర్ ఇంజనీర్ ఎన్.సదాశివమ్ మాట్లాడుతూ ప్రజలే దేవుళ్ళు,సమాజమే దేవాలయం అనే విధంగా ఎన్టీఆర్ ఇచ్చిన ప్రజాస్వామ్య నిర్వచనం స్ఫూర్తిమంత్రంగా నిలిచిందన్నారు.మనమూ పాడుదాం రండి బృందసభ్యులు సుబ్రహ్మణ్యం,వీరయ్య,గఫూర్,దిలిప్,లక్ష్మీ లు ఎన్టీఆర్ సినిమాల పాటలు,డైలాగులతో సభకు హాజరైనవారిని అలరించారు.

## 2952పోస్టల్ బ్యాలెట్లు

**పొన్నూరు, మే 28,ప్రభాతవార్త:**



సాధారణ ఎన్నికలకు సంబంధించి ఇప్పటి వరకు 2,952 వచ్చినట్లు అధికారులు తెలిపారు. మొత్తం 2,521పోస్టల్ బ్యాలెట్లకు గాను 2,428పోలైనవి. అందులో అత్యవసర సర్వీసులకు సంబంధించి 157మందికి 85మంది మాత్రమే బ్యాలెట్‌ను వినియోగించుకున్నారు. హోం ఓటింగ్‌కు సంబంధించి 284మందికి 277మంది ఉపయోగించుకున్నారు. సర్వీసు ఓటర్లకు సంబంధించి 513మందికి ఇప్పటి వరకు 172 మాత్రమే ఉపయోగించుకున్నారు. సర్వీసు ఓటర్లకు సంబంధించి కౌంటింగ్ జరిగే సమయం వరకు బ్యాలెట్లను స్వీకరిస్తారు. ప్రతి రోజు పోస్టు ద్వారా వచ్చే బ్యాలెట్లను రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో మునిసిపల్ కార్యాలయంలో భద్రపరిచి బాక్సులో వేస్తారు. తహశీల్దార్ రసపుత్ర సూర్యనారాయణసింగ్ రాజకీయ నాయకులు అయిన మాదల వెంకటేశ్వరరావు, గోపిశెట్టి వాసు సమక్షంలో బాక్సు లో వేశారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**కొల్లిపర, మే 28,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఎన్టీఆర్ సినీ, రాజకీయ రంగంలో ఏ విధంగా ఎదిగారు....? తెలుగువారి ఖ్యాతిని ఏ విధంగా ఇనుమడింపచేశారన్న విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి, తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి వంగా సాంబిరెడ్డి, జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరావు, ఆరిమండ రాధాకృష్ణారెడ్డి,గుదిబండి గోవర్ధన్‌రెడ్డి, శివనాగమల్లేశ్వరరెడ్డి, బొంతు చంద్రిక, వెంకటరెడ్డి, షేక్ రఫీ, ఆరిమండ వెంకటరెడ్డి, షేక్ ఇరఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## శాంసంగ్ నుండి సాల్వ్‌ఫర్ టుమారో ప్రోగ్రాం

**విజయవాడ, మే 28, ప్రభాత'వార్త' :**

అత్యంత ముఖ్యమైన ప్రపంచ సమస్యలకు పరిష్కారాలను కనుగొనడంలో సహాయపడేందుకు సాల్వ్ ఫర్ టుమారో అనే వినూత్న పోటీని ప్రారంభిస్తున్నట్లు శాంసంగ్ ఇండియా సంస్థ ప్రతినిథులు ఒక ప్రకటనలో తెలిపారు. పర్యావరణ అనుకూల భవిష్యత్తును నిర్మించడంలో నాయకత్వం వహించడానికి యువ ఆవిష్కర్తలకు ఆహ్వానం అందిస్తున్నామన్నారు. రెండు విభిన్న నేపథ్యాలతో స్కూల్‌ట్రాక్, యూత్ ట్రాక్ అంటూ విద్యార్థులందరికి సమానావకాశాలు అందిస్తామన్నారు.

# ప్రైవేటు రాకెట్ 'అగ్నిబాణ్' ప్రయోగం మళ్లీ వాయిదా

### శ్రీహరికోటలో అసలేం జరుగుతోంది?

### అగ్నికుల్ కాస్మోస్ ప్రయోగానికి అడుగడుగునా అడ్డంకులు

### ఇస్రో వరమిచ్చినా ఎగరని రాకెట్



శ్రీహరికోటలోని సముద్రతీరం వద్ద లాంచ్‌ప్యాడ్‌పై అగ్నిబాణ్ రాకెట్,ఇస్రో శాస్త్రవేత్తలు

**శ్రీహరికోట (తడ), మే 28 ప్రభాతవార్త:** అంతరిక్షంలోకి అలవోకగా అతిపెద్ద రాకెట్లను సైతం చేరవేస్తున్న సమయాన ఒక చిన్న రాకెట్ శాస్త్రవేత్తలను ముప్పుతిప్పలు పెడుతోంది. అయితే ఇది భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) తయారు చేసినది కాదు. అయినప్పటికీ మన అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటలోనే జరపాల్సి ఉంది.ఇందుకోసం షార్‌లో చెన్నైకి చెందిన అగ్నికుల్ కాస్మోస్ స్టార్టప్ వారు ఒక మినీ ప్రయోగ వేదికను నిర్మించుకున్నారు. అంతరిక్ష పరిశోధనలు, ప్రయోగాలలో ఇటీవల ప్రైవేటు భాగస్వామ్యం పెరిగింది. హైదరాబాద్‌కు చెందిన స్కైరూట్‌వారు మన శ్రీహరికోట నుంచి విక్రమ్-ఎస్ పేరుతో మినీ రాకెట్‌ను విజయ వంతంగా ప్రయోగించగలిగారు. ఆ స్ఫూర్తితో తమిళనాడుకు చెందిన అగ్నికుల్ కాస్మోస్ స్టార్టప్ సంస్థ 2022నవంబర్‌లో తాము రూపొందించే అగ్నికుల్ ప్రయోగం కోసం ఇస్రోతో ఒప్పందం కుదుర్చుకుంది. ఎన్నడూ లేనివిధంగా శ్రీహరికోటలోని ఒక ప్రైవేటుసంస్థకు ఇస్రో స్థలం కేటాయించింది.బంగాళాఖాతం తీరంలో అగ్నికుల్ కాస్మోస్ వారు సొంతంగా మినీ ప్రయోగ వేదికను నిర్మించుకున్నారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ స్వయంగా దీన్ని ప్రారంభించారు. అయితే దాదాపు 20 నెలలుగా ఇక్కడి నుంచి రాకెట్ ప్రయోగం జరగలేదు. పలుమార్లు ఏర్పాట్లు చేయడం, ఇస్రో పెద్దలు సైతం షార్‌ను చేరుకొని ప్రైవేటు సంస్థకు సహకరించడం వంటి సంఘటనలు జరిగాయి. చివరి నిమిషాల్లో చివరి క్షణాల్లో ఈ రాకెట్ ప్రయోగం నిలిచిపోవడం ఇప్పటికి నాలుగుసార్లు జరిగింది. తాజాగా మంగళవారం ఉదయం 5.45 గంటలకు రాకెట్ ప్రయోగం జరపడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. ఇస్రో ఛైర్మన్ సోమనాథ్, షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్, పలువురు సీనియర్ శాస్త్రవేత్తలు, కాస్మోస్ సంస్థ ప్రతినిధులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ త్రీడీ ప్రింటెడ్ సింగిల్ పీస్ సెమీ క్రయోదశ రాకెట్ నింగికి ఎగిరితే భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ మరో ఘట్టానికి చేరువవుతుందని అంతా ఆశిస్తున్న సమయాన ప్రయోగం వాయిదా పడింది. అప్పటిదాకా లైవ్‌లో ప్రసారం చేస్తున్న దూరదర్శన్ కూడా ఈ కార్యక్రమం నిలిపివేసింది. ప్రస్తుతానికి ప్రయోగం వాయిదా పడిందని, మళ్లీ ఎప్పుడు జరుపుతామన్నది త్వరలోనే చెబుతామని అనంతరం ప్రకటించారు. ఈ అగ్నిబాణ్ రాకెట్ చెప్పుకోవడానికి చిన్నదే అయినప్పటికీ అంతరిక్షంలోని 700 కిలోమీటర్ల దాకా ప్రయాణించి అక్కడి వాతావరణ పరిస్థితులను శాస్త్రవేత్తలకు సమాచారం అందించే సామర్థ్యం కలిగి ఉంది. లో ఎర్త్ ఆర్బిట్‌లో 300 కిలోల బరువు కలిగిన ఉపగ్రహాలను ప్రవేశపెట్టగలిగిన సామర్థ్యాన్ని ఇటువంటి మినీ రాకెట్ల ద్వారా ఇస్రో కూడా ప్రయోగించ తలపెట్టింది. అంతకు ముందు ఈ పరిశోధనలు, ప్రైవేటు ప్రయోగాలు విజయవం తమైతే భవిష్యత్తులో ఎంతో మేలవుతుందని ఇస్రో పెద్దలు గుర్తించి అగ్నిబాణ్‌కు అన్నివిధాలా సహకరించారు. అయితే కారణం ఏదో కాని ఈ ప్రయోగం ఎప్పటికప్పుడు వాయిదా పడటం, శాస్త్రవేత్తలను కూడా నిరుత్సాహపరుస్తోంది. 18 మీటర్ల పొడవు, 1.3 మీటర్ల వెడల్పుతో నిర్మిం చిన ఈ రాకెట్ పదేపదే వాయిదా పడటంతో ఖచ్చితమైన కారణాలపై పలు విధాలుగా విశ్లేషి స్తున్నారు. ప్రైవేటు పెట్టుబడుల కోసం భారతదేశం తన అంతరిక్ష రంగాన్ని ఎప్పటికప్పుడు అభివృద్ధి చేస్తున్న సమయాన మల్టీ మిలియన్ డాలర్ల మార్కెట్‌కు దారులు తెరిచే ఇటువంటి ప్రయోగాలు పదేపదే జరగాల్సిన అవసరాన్ని పలువురు గుర్తు చేస్తున్నారు.

# చొరబాట్లతో తగ్గిపోతున్న గిరిజన జనాభా

### జార్ఖండ్ ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ



**రాంచీ, మే 28:** చొరబాట్లకారణంగానే జార్ఖండ్‌లో గిరిజన జనాభా తగ్గిపోతోందని, సంథాల్ పరగణాల్లో మరింత ఎక్కువ తగ్గుతోందని ప్రధాని మోడీ ఆందోళన వ్యక్తంచేసారు. జార్ఖండ్‌లోని జెఎంఎం ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం చొరబాటుదారులకు మద్దతిస్తోందని వారంతా భూఆక్రమణలు చేస్తూ మహిళలను సమస్యల్లోకి నెట్టివేస్తున్నారన్నారు. దుంకాలో ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న మోడీ మాట్లాడుతూ జెఎంఎం కాంగ్రెస్ రెండూ కూడా రాష్ట్రాన్ని లూటీచేస్తున్నాయని, అవినీతికి వ్యతిరేకంగా మరింత కట్టుదిట్టంగా పనిచేస్తామన్నారు. జూన్4వ తేదీ తర్వాత అవినీతి నేతల భరతం పట్టేస్తామని మోడీ ప్రకటించారు. జార్ఖండ్‌లో చొరబాటుదారులనుంచి సంక్షోభం పెరుగుతోందని, సంథాల్ పరగణాల్లో ఈ సవాల్ మరింతగా ఉందన్నారు. అనేక ప్రాంతాల్లో గిరిజన జనాభా వేగంగా తగ్గిపోతోందని, చొరబాటుదారులు పెరిగిపోతున్నారన్నారు. గిరిజన భూములను వీరు లాక్కుంటున్నారని, గిరిజన తల్లులే చొరబాటు దారుల టార్గెట్ అన్నారు. వారిభద్రత, రక్షణ ఇపుడు సమస్యాత్మకంగా మారిందన్నారు. వారి జీవితాలను కూడా పణంగా పెడుతున్నారని ఆందోళనవ్యక్తంచేసారు. 2022లో జరిగిన సంఘటనలను మోడీప్రస్తావిస్తూ గిరిజన పుత్రికలను 50 ముక్కలుగాచేసి చంపేసారని, అంతటితో ఆగకుండా వారిని సజీవదహనం చేసారని ఒకరి నాలుకను కోసేసారని వీరంతా ఎవరని, జెఎంఎం ప్రభుత్వం ఎందుకు వీరికి మద్దతిస్తోందనిప్రధాని ప్రశ్నించారు. జార్ఖండ నుంచే లవ్‌జీహాద్ ప్రారంభం అయిందన్నారు. మతపరమైన రాజకీయాలకు జెఎంఎం ప్రాధాన్యం ఇస్తోందని, బ్రిటిష్ హయాం నుంచి ఆదివారం శెలవుదినంగా వస్తోందని, ఒక్క జార్ఖండ్‌లో మాత్రమే శెలవును శుక్రవారానికి మార్చారని ఆశ్చర్యం వ్యక్తంచేసారు. ఆదివారం హిందువులకు కేటాయించింది కాదని, క్రైస్తవ మతం కోసమని రెండుమూడొందల ఏళ్లనుంచి ఆదివారం శెలవుకొనసాగుతోందని, ఇపుడు జెఎంఎం క్రైస్తవులకు వ్యతిరేకంగా కూడా పోరాడుతోందని ఆయన గుర్తుచేసారు. 2014కు ముందు కుంభకోణాలు మామూలయి పోయాయని, కాంగ్రెస్ ప్రభుత్వం 24 గంటలు దోపిడీలోనే పాలుపంచుకుందని, మోడీ అధికారంలోకి రావడంతోనే మొత్తం నిలిచిందని ప్రధాని పేర్కొన్నారు. గిరిజన పుత్రిక అయిన ద్రౌపది ముర్మును ఓడించేందుకు ఇండియా కూటమి శతవిధాలా ప్రయత్నించిందన్నారు. గడచిన పదేళ్లలో సాధించిన అభివృద్ధికంటే రానున్న ఐదేళ్లలో మరింతగా అభివృద్ధి జరుగుతుందని మోడీ హామీ ఇచ్చారు.

# త్వరలో యుఎస్ వాయుసేనలోకి బి-21 రైడర్ స్టెల్త్ బాంబర్

### అగ్రరాజ్య రక్షణకు 'వెన్నెముక'!



**వాషింగ్టన్, మే 28:** ఓవైపు రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మరోవైపు పశ్చిమాసియాలో ఇజ్రాయెల్- హమాస్ పోరు. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ఈ ఘర్షణల్లో అణుబాంబు బెదిరింపులు తరచూ వినిపిస్తున్నాయి. తమ ఉనికికి ప్రమాదం తలెత్తితే అణ్వస్త్రాల ప్రయోగానికి ఏమాత్రం వెనకాబోమని అటు రష్యా.. ఇటు ఇరాన్ హెచ్చరిస్తున్నాయి. మరోవైపు ఈ రెండు యుద్ధాల్లో అమెరికా తమ మిత్రపక్షాలవైపు గట్టిగా నిలబడుతోంది. ఈ తరుణంలో అగ్రరాజ్యం ఇటీవల ఓ అత్యాధునిక యుద్ధ విమానానికి సంబంధించిన ఫొటోలను విడుదల చేసింది. అణ్వస్త్ర సామర్థ్యం ఉన్న బి-21 రైడర్ యుద్ధ విమానాన్ని ప్రయోగాత్మకంగా నవంబర్ 2023లో తొలిసారి పరీక్షించారు. తాజాగా దాని ఫొటోలు బయటకు వచ్చాయి. కాలిఫోర్నియాలో ఎడ్వర్డ్స్ వైమానిక స్థావరంలో పరీక్షిస్తున్నప్పుడు తీసిన చిత్రాలవి. రాడార్ సహా శత్రుదేశాల అత్యాధునిక సాంకేతికతకు సైతం చిక్కకుండా ఎగరగలిగే 'స్టెల్త్ బాంబర్' కావడం విశేషం. అమెరికా వాయుసేనకు వెన్నెముకగా, ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన యుద్ధ విమానంగా దీన్ని అభివర్ణిస్తుండడం గమనార్హం. వచ్చే యేడాది ఇది విధుల్లోకి చేరుతుందని అంచనా వేస్తున్నారు. డిజైన్ చేసేటప్పుడు నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగానే బి-21 రైడర్ పని చేస్తోందని ఇటీవల సెనేట్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ కమిటీ ముందు అమెరికా రక్షణ శాఖ ఉన్నతాధికారి ఆండ్రూ హంటర్ వెల్లడించారు. ప్రస్తుతానికి ప్రయోగాత్మకపరీక్షలు విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇప్పటి వరకు విమానం ఎన్నిసార్లు, ఎంత సమయం గాల్లో ఎగిరింది? ఇంకా ఎన్నిసార్లు పరీక్షిస్తారనే విషయాలను మాత్రం గోప్యంగా ఉంచారు. ఇది సాధారణ పేలుడు పదార్థాలతోపాటు అణ్వస్త్రా లను సైతం మోసుకెళ్లేలా రూపొందించారు. దక్షిణ డకోటాలోని ఎల్స్‌వర్త్ వైమానిక స్థావరంలో వీటిని ఉంచనున్నారు.మిస్సౌరీలోని వైట్‌మైన్, టెక్సాస్‌లోని డైస్ వైమానిక స్థావరాలు బ్యాకప్ కేంద్రాలుగా ఉండనున్నాయి. మొత్తం 100 విమానాలను ఉత్పత్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అమెరికా వాయుసేన అధికారులు వెల్లడించారు.

ప్రస్తుతానికి ఆరు తయారీదశలో ఉన్నాయన్నారు. వీటిని అమెరికా సహా మిత్రదేశాల రక్షణలోనూ ఉపయోగిస్తామని తెలిపారు. వీటి తయారీని నార్త్‌రాప్ అనేసంస్థకు అప్పగిం చారు. తొలి ఐదువిమానాలనుఎలాంటి లాభాపేక్షలేకుండా అందించనున్నట్లు ఈ కంపెనీ వెల్లడించింది.

# కేజ్రీవాల్ పిటిషన్

### అత్యవసర విచారణకు సుప్రీంనో..



**న్యూఢిల్లీ,మే 28:** ఎన్నికల ప్రచారం నేపథ్యంలో మధ్యంతర బెయిల్‌ను పొడిగించాలని ఢిల్లీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్ పిటిషన్‌పై అత్యవసర విచారణకు వెకేషన్ బెంచ్ తిరస్కరించింది. ఈకేసుపై ఇప్పటికే చర్చలుజరిగాయని, ప్రస్తుతం తీర్పు రిజర్వులో ఉందని బెంచ్ స్పష్టం చేసింది. కేసు లిస్టింగ్‌కు సంబంధించినతదుపరి చర్యలపై చీఫ్‌జస్టిస్ నిర్ణయం తీసుకుంటారని వివరించింది. కేజ్రీవాల్ తరపు న్యాయవాది వేసిన పిటిషన్‌ను వెకేషన్ బెంచ్ విచారించింది. గత వారం మధ్యంతర బెయిల్ మంజూరుచేసిన బెంచ్ అత్యవసర విచారణగురించి ఎందుకు ప్రస్తావించలేదని కేజ్రీవాల్ తరపు న్యాయవాది సంఘ్విని ప్రశ్నించింది. కేజ్రీవాల్ తన పిటిషన్‌లో బరువు తగ్గడం, కిడ్నీ సమస్యలకు సంబంధించిన ముఖ్యమైన పరీక్షలుచేయించుకోడానికి మధ్యంతర బెయిల్‌ను మరో ఏడు రోజులపాటు పొడిగించాలని కోరారు. మద్యం కుంభకోణం కేసులో మనీ లాండరింగ్ ఆరోపణలపై మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేసారు. తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దానిపై విచారణ ఆలస్యమవుతుండటంతో ఎన్నికల్లో ప్రచారం నిర్వహించుకునేందుకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని అభ్యర్థించారు. దీనితో సర్వోన్నత న్యాయస్థానం మే 10న మధ్యంతర బెయిల్ ఇచ్చింది. జూన్2వ తేదీ ఆయన లొంగిపోయి జైలుకు వెళ్లాలని ఆదేశించింది.

# కేదార్‌నాథ్ ఆలయంలో కొనసాగుతోన్న భక్తుల రద్దీ

### 18 రోజుల్లో 5 లక్షల మందికిపైగా దర్శనం




**డెహ్రాడూన్, మే 28:** ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో ఒకటైన కేదార్‌నాథ్ ఆలయానికి భక్తులు పోటెత్తుతున్నారు. చార్‌ధామ్ యాత్రలో భాగంగా ఆలయ ద్వారాలు తెరిచిన నాటి నుంచి ఇప్పటి వరకు 5 లక్షల మందికిపైగా భక్తులు బాబా కేదార్‌నాథ్‌ను దర్శించుకున్నారు. చార్‌ధామ్ యాత్రలో భాగంగా ఈ నెల 10న కేదార్‌నాథ్ ఆలయ తలుపులు తెరిచిన విషయం తెలిసిందే. ఆలయం తెరిచిన 18 రోజుల వ్యవధిలో 5,09,688 మంది భక్తులు బాబా కేదార్‌ను దర్శించుకున్నారు. మరోవైపు భక్తుల రద్దీ దృష్ట్యా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. యాత్ర ఏర్పాట్లను రుద్రప్రయాగ్ జిల్లా మేజిస్ట్రేట్ సౌరభ్ గహర్వార్ నిరంతరం సమీక్షిస్తున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం, ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను మరింత పటిష్టం చేయాలని సంబంధిత అధికారులందరినీ ఆదేశించారు. పంచకేదార్‌లోని ప్రధాన క్షేత్రమైన కేదార్‌నాథ్ ధామ్ ద్వారాలకు అక్షయ తృతీయ సందర్భంగా ఈ నెల 10న తెరిచిన విషయం తెలిసిందే. ఆలయ ప్రారంభోత్సవం రోజునే రికార్డు స్థాయిలో 29,030 మంది భక్తులు బాబా కేదార్ దర్శనం చేసుకున్నారు. అప్పటి నుంచి వివిధ ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో భక్తులు చార్‌ధామ్ యాత్రకు తరలివెళ్తుండటంతో రవాణా సదుపాయాలకు ఇబ్బందులు తలెత్తున్నాయి. దీంతో ఉత్తరాఖండ్ ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. చార్‌ధామ్ యాత్రకు వెళ్లాలనుకునే భక్తులు తప్పనిసరిగా ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని స్పష్టం చేసింది. రిజిస్ట్రేషన్ తేదీ కన్నా ముందుగా ప్రయాణం పెట్టుకోవద్దని కోరింది. రిజిస్ట్రేషన్ లేని భక్తులకు యాత్రకు అనుమతించబోమని స్పష్టం చేసింది.

# ఎవరెస్ట్ పర్వతారోహకుడు బన్సీలాల్ మృతి



**ఖాట్మండు, మే 28:** ఎవరెస్ట్ పర్వతాన్ని అధిరోహించేందుకువెళ్లిన బన్సీలాల్ అనే భారతీయుడు ఖాట్మండులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. లాల్‌మృతికి గల అసలు కారణాలు వెల్లడి కావాల్సి ఉంది. మౌంట్ ఎవరెస్ట్‌నుంచి లాల్‌ను విమానం ద్వారా ఖాట్మండుకు తెచ్చినట్లు పర్వతారోహణవిభాగం, రాకేష్ గురుంగ్ తెలిపారు. పర్వతారోహణలో బన్సీలాల్‌కు తీవ్రస్థాయి అనారోగ్యసమస్యలు తలెత్తడంతో ఆయన్ను ఎయిర్‌లిఫ్ట్‌చేసామని పెంబా షెర్పా తెలిపారు. బన్సీలాల్ మృతితో ఈఏడాది ఇప్పటివరకూ ఎవరెస్ట్ పర్వతారోహకుల్లో మొత్తం ఐదుగురు చనిపోయారు. ఇప్పటికీ మరో ముగ్గురు పర్వతారోహకుల ఆచూకీ తెలియరాలేదు. మృతిచెందిన పర్వతారోహకులను గుర్తించారు. నేపాల్‌కు చెందిన బస్తాకోటి బినోద్ బాబు(37), మంగోలియాకు చెందిన ఉసుక్ జర్గాల్ త్సెడెన్దాంబా(53), ప్యూరెతెరేన్ ఎల్ఖాగవిజావ్(31) కెన్యా పర్వతారోహకుడు జోషుడా చెర్యూయోత్ కిరుయి కూడా ఉన్నారు. మరో ముగ్గురు పర్వతారోహకులు మృతి చెంది ఉంటారని భావిస్తున్నారు. వారు బ్రిటిష్ జాతీయులు. డేనియల్ పాల్ పాటర్‌సన్(40), పాస్ టెంజీ షెర్పా23, నవాంగ్‌షెర్పా 44 ఏళ్ల వయసు వారని పర్వతారోహణచీఫ్ తెలిపారు. రొమేనియాకు చెందిన గ్యాబ్రియేల్ వియోరెల్ టాబారా(48) మూడో శిబిరంలో చనిపోయారు. ప్రపంచంలోని నాలుగో ఎత్తయిన పర్వతాన్నిఅధిరోహిస్తూ ఆయన చనిపోయాడు. ఈ పర్వతానికి ఎవరెస్ట్ పర్వతానికి వెళ్లే మార్గం కూడా ఒకటేనని ఖాట్మండు పర్వతారోహణ పర్యాటక విభాగంవెల్లడించింది. కాగా గత ఏడాది పర్వతారోహకులు సుమారు 18 మందివరకూ మరణించారు. ఈ మరణాలన్నీ ఎవరెస్ట్ సమీపంలో ఎనిమిదివేల మీటర్ల ఎత్తుపరిధిలోనే ఉన్నాయి. దీన్నే డెత్‌జోన్‌గా భావిస్తారు. ఇక్కడ ఆక్సిజన్‌స్థాయి తక్కువగాను, ప్రతికూల వాతావరణంతో ఉంటుంది. అనారోగ్యం ముప్పు పెరుగుతుంది. ప్రపంచంలో ఎత్తైన తొలి పది పర్వతాల్లో ఎనిమిది నేపాల్‌లోనే ఉన్నాయి. ఈ ఏడాది 900 మందికి నేపాల్‌ప్రభుత్వం అనుమతులిచ్చింది. వీరిలో 419 మంది ఎవరెస్ట్‌కోసం దరఖాస్తుచేస్తే ఇప్పటికే అనేకమంది పర్వతారోహకులు షెర్పాలు ఈ శిఖరం అధిరోహించారు. మరోవైపు చైనాకూడా టిబెట్ మార్గం మీదుగా ఈ ఏడాది అనుమతులిస్తోంది.

# 'పోల్' పదనిసలు



మంగళవారం కేంద్రహోంమంత్రి అమిత్‌షాను కలిసిన సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు నరద్‌రాయ్, ఎస్‌బిఎస్‌పి నాయకుడు రాజ్‌బర్‌లు

## బెంగాల్‌లో మెజార్టీ సీట్లు మావే: ప్రధాని మోడీ



**కోల్‌కత్తా, మే 28:** బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ మనుగడకోసం పాకులాడుతోందని, గతఅసెంబ్లీ ఎన్నికల్లో కూడా స్పష్టం అయిందని, తమకు మూడే సీట్లుఉన్నాయని, బెంగాల్‌ప్రజలు మమ్మల్ని మూడునుంచి 80 సీట్లకు పెంచారని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. గత లోక్‌సభ ఎన్నికల్లోను, ఈసారి పార్లమెంటు ఎన్నికల్లోకూడా బెంగాల్‌ప్రజలు ఎంతో ఆదరించారని, బిజెపికి దేశంలోనే మంచి పనితీరుచూపించిన రాష్ట్రంగా బెంగాల్ నిలుస్తుందని, ఈరాష్ట్రంలో బిజెపి ఈసారి మెజార్టీసీట్లు సాధిస్తుందని మోడీ ధీమా వ్యక్తం చేసారు. 2019 ఎన్నికల్లో బిజెపి పటిష్టం అయిందని, టిఎంసికి పట్టున్న ప్రాంతాల్లో కూడా బిజెపి జెండా ఎగురవేసామన్నారు. అక్కడ అధికార టిఎంసి 22 స్థానాలు సాధిస్తే మేం రెండోస్థానంలో నిలిచి 18స్థానాలు గెలిచామని మోడీ అన్నారు. ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో కూడా పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికలు వన్‌సైడ్ అవుతాయని ప్రజలు బిజెపిని ప్రజలు ఆశీర్వదిస్తారని చెప్పారు. పశ్చిమబెంగాల్ ప్రభుత్వం జారీ చేసిన అన్ని ఒబిసి సర్టిఫికేట్లను రద్దుచేయాలని హైకోర్టు జారీచేసిన ఉత్తర్వులను పరిగణనలోనికి తీసుకుని మోడీ టిఎంసి ప్రభుత్వంపై మండిపడ్డారు. అలాగే కాంగ్రెస్ పార్టీపైనా నిప్పులు చెరిగారు. మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వడాన్ని ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసారు. రాజ్యాంగం ఇలాంటి రిజర్వేషన్లను అనుమతించలేదన్నారు. కోర్టు ఉత్తర్వులను పాటించని మమతా బెనర్జీ వ్యాఖ్యలను తప్పుపట్టిన మోడీ న్యాయవ్యవస్థను కూడా వారు తప్పుపడుతున్నారని ఆరోపించారు. మైనార్టీలకు రిజర్వేషన్లు ఇవ్వడం అనేక పాపాన్ని మొదట ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభించారని, సుప్రీం కోర్టు, హైకోర్టులు వీటిని తిరస్కరించాయని, రాజ్యాంగం అనుమతించదని కోర్టులు కొట్టివేసాయన్నారు. ఇపుడు తెరవెనుక కసరత్తులు చేస్తూ అన్ని తెగల ముస్లింలను కూడా ఒబిసి కేటగిరీలోకి తీసుకువచ్చే కుతంత్రాలు చేస్తున్నారన్నారు. హైకోర్టు తీర్పు వచ్చినతర్వాత వారు ఎంత కుట్రలు చేస్తున్నారో తెలిసిందన్నారు. ఇది కేవలం ఓటు బ్యాంకు రాజకీయం మాత్రమేనని ఇపుడు విపక్షాలు న్యాయవ్యవస్థను సైతం విమర్శించే స్థాయికి వెళ్లాయని ఆయన పేర్కొన్నారు. ఏది ఏమైనా సరే మేం కోర్టు ఉత్తర్వులు సైతం పట్టించుకోమని విపక్షనేతలు చెపుతున్నారని, ఈపరిస్థితులను పరిణామాలను బిజెపి ఎన్డీయే ఎంతమాత్రం అంగీకరిం చబోదని మోడీ అన్నారు. ఆరువిడతల లోక్ సభ ఎన్నికలు పూర్తి అయ్యాయి. తుదివిడత ఎన్నికలు 57 నియోజకవర్గాలకు ఎనిమిది రాష్ట్రాలు కేంద్ర పాలితప్రాంతాల్లో జరుగనున్నాయి. ఎన్నికల ఫలితాలు జూన్ 4వ తేదీ వెల్లడి అవుతాయి.

## రిజర్వేషన్లపై 50% పరిమితులు ఎత్తివేస్తాం

### ఉత్తరప్రదేశ్ ఎన్నికల ర్యాలీల్లో రాహుల్ గాంధీ



**లక్నో,మే 28:** ఇండియా కూటమి అధికారంలోకి రాగానే రిజర్వేషన్లపై ఉన్న 50శాతం పరిమితిని తొలగిస్తామని ఎఐసిసి నేత రాహుల్ గాంధీ ప్రకటించారు. ఏడో విడత ఎన్నికలకోసం ఆయన ఉత్తరప్రదేశ్‌లో విస్తృతప్రచారం నిర్వహించారు.చ ఎన్కిల ర్యాలీల్లో మాట్లాడుతూ ఇండియా కూటమి రాజ్యాంగంవైపు ఉంటే మరోవైపు రాజ్యాంగాన్నే రద్దుచేసేందుకు మరోవైపు కుట్రలు జరుగుతున్నాయన్నారు. తమ కూటమి రాజ్యాంగపరిరక్షణకే కట్టుబడి ఉందన్నారు. సమాజ్‌వాది పార్టీచీఫ్ అఖిలేష్‌యాదవ్ కూడా ఈ ర్యాలీలోపాల్గొన్నారు. తాను భగవంతుడు పంపిస్తే వచ్చానని చెపుతున్న మోడీ కేవలం ఆదానికి సాయం చేసేందుకే పంపించినట్లున్నారని, నిరుపేదలకు సేవచేసేందుకు కాదని అన్నారు. రిజర్వేషన్లపరిమితిని ఎత్తివేసి గిరిజనులు,దళితులకు ఎంతమేరకు అవసరమో అంతమేరకు పొడిగిస్తామని, ఒబిసి,నిరుపేదలకు మరింత మేలు చేకూరేవిధంగా రిజర్వేషన్లు అమలవుతాయన్నారు. బిజెపినేతలు రిజర్వేషన్‌హక్కులు దళితులు, గిరిజనులు, ఒబిసిలనుంచి లాగేసుకోవాలనిచూస్తున్నారని అయితే ఇండియా కూటమి అధికారంలోకి వస్తే 50శాతం రిజర్వేషన్‌పరిమితులను సడలిస్తామని అన్నారు. న్యాయస్థానాలు 50శాతం రిజర్వేషన్ పరిమితులు విధించాయని రాజ్యాంగబద్ధంగా తాము దళితులు, ఒబిసిలు, గిరిజనులు, నిరుపేదలకు ఎంతమేర అవసరమో అంతమేరకు సడలిస్తామని అన్నారు. ఈ ఎన్నికలు రాజ్యాంగపరిరక్షణకు నిర్దేశించినవని, బిజెపి ఆర్‌ఎస్‌ఎస్‌లు మార్పుచేయాలని చేస్తున్న కుట్రలను తిప్పికొడతామన్నారు. రాజ్యాంగమే గిరిజనులు, దళితులు, అణగారిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాయని, జల్, జంగిల్‌జమీన్ హక్కులు కూడా కల్పించిందన్నారు. 400సీట్లకుపైగా గెలుస్తామని చెపుతున్న ఎన్డీయే కూటమి రాజ్యాంగాన్ని మార్చేయాలనిచూస్తున్నదని అన్నారు. బిజెపికి 150 సీట్లకు మించి రావని ఆయన జోస్యం చెప్పారు. గడచినపదేళ్లలో నిరుద్యోగం ప్రబలిపోయిందని, రెండుకోట్ల ఉద్యోగాలిస్తామని నిరుద్యోగులను వంచించిందని రాహుల్ దుయ్యబట్టారు. ఉపాధి లేకనే గిరిజనులు ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నారని, రైతులకు గిట్టుబాటుధరలు లభించడంలేదన్నారు. రైతులకు రుణమాఫీకి ముందుకరాని ఎన్డీయే సర్కారు 22 మంది సంపన్నులకు మాత్రం 16 లక్షలకోట్లరుణాలు రద్దుచేసిందన్నారు. పెసా చట్టం తెచ్చి మీహక్కులను పరిరక్షించామని, భూసేకరణ, గిరిజన బిల్లులతో మీకు హక్కుల పునరుద్ధరణ చేసామన్నారు. ప్రతి కుటుంబంలోని ఒక మహిళకు సాలీనా లక్షరూపాయలు ఇచ్చి వారిని పేదరికంనుంచి విముక్తికల్పిస్తామన్నారు. యువపట్టభద్రులకోసం పెహ్లీ నౌకరీ పక్కీ పథకం తెస్తున్నామన్నారు. ప్రతి యువకుడికి శిక్షణ ఇచ్చి వారికి లక్ష రూపాయలు సాలీనా భృతి కూడా కల్పిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే 30 లక్షల ప్రభుత్వ ఖాళీలను భర్తీచేస్తామన్నారు. ఆశా, అంగన్‌వాడీ వర్కర్లవేతనాల పెంపుతోపాటు ఎంఎన్‌రేగా వేతనాలు కూడా రోజుకు 400కి పెంచుతామన్నారు. కాంట్రాక్టు వ్యవస్థను ప్రవేశపెట్టి యువతను వెట్టికార్మికులుగా మార్చివేసిందన్నారు. ఈ వ్యవస్థను రద్దుచేసి యువతకు శాశ్వత ఉద్యోగాలు కల్పిస్తామని రాహుల్ అన్నారు. అంతేకాకుండా రైతుల గిట్టుబాటుధరలకోసం ఎంఎస్‌పికి చట్టభద్దత కల్పిస్తామని రాహుల్ హామీ ఇచ్చారు.

## ఒడిశాలో అధిక సీట్లు ఖాయం: అమిత్‌షా



**భువనేశ్వర్, మే 28:** ఒడిశాలో ఈసారి బీజేపీ అధిక స్థానాలు గెలుచుకుంటుందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. రాష్ట్రంలో 17 లోక్‌సభ, 75 అసెంబ్లీ నియోజకవర్గాల్లో విజయం సాధిస్తామని చెప్పారు. మంగళవారం భద్రక్ లోక్‌సభ నియోజక వర్గం పరిధిలోని చాంద్‌బలిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో అమిత్‌షా పాల్గొని మాట్లాడారు. జైన్ 4 తర్వాత నవీన్ బాబు సీఎంగా ఉండరన్నారు. 25 ఏళ్ల తరబడి ఒడిశాకు ఒడియా భాష సంస్కృతి, సంప్రదాయాలు తెలిసిన కొత్త వ్యక్తి సీఎంగా రాబోతున్నారన్నారు. ప్రస్తుతం తమిళ్‌బాబు (రిటైర్డ్ ఐఏఎస్ అధికారి వీకే పాండియన్) తెర వెనుక ఉండి ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటైన యువత ఉపాధికోసం ఇక్కడే పరిశ్రమలు స్థాపిస్తామని హామీ ఇచ్చారు.

29-5p6exHMNWJQE.qxd:29-5p6exHMNWJQE.qxd 01/01/01 7:57 AM Page 1



# టీ స్టాల్స్‌లో ప్లాస్టిక్ గ్లాసులు వినియోగిస్తే కఠిన చర్యలు



పారిశుధ్య యంత్రాంగానికి సూచనలిస్తున్న శానిటరీ అధికారి దుర్గాప్రసాద్

**జగ్గయ్యపేట, మే 28, ప్రభాతవార్త :** పట్టణంలో నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల అమ్మకాలు, టీ స్టాల్స్ లో ప్లాస్టిక్ గ్లాసుల వినియోగించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని శానిటరీ అధికారి కొండూరి దుర్గాప్రసాద్ హెచ్చరించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం కమిషనర్ మల్లేశ్వరరావు ఆదేశాలతో ఏర్పాటుచేసిన శానిటరీ విభాగ సమీక్షా సమావేశంలో సిబ్బందితోపాటు టీ స్టాల్స్ నిర్వాహకులు, టీ అమ్మకం దారులతో చరి ్చంచారు. టీ స్టాల్స్ లో గాజు గ్లాసులు, పింగాణీ గ్లాసులు మాత్రమే వినియోగించాలన్నారు. టీ గ్లాసులను ఎప్పటికప్పుడు వేడి నీటితో శుభ్రపర్చాలని, పరిశుభ్ర వాతావరణంలోనే టీ స్టాల్స్ నిర్వహించాలని సూచించారు. ప్లాస్టిక్ సంచులు, కవర్లలో టీలు పోయకూడదని, టీ, కాఫీలను కేవలం పాస్కులలోనే అనుమతించాలన్నారు.

జగ్గయ్యపేట పట్టణశివారులోని ఆటోనగర్, మండల పరిధిలోని షేర్‌మహ్మద్‌పేట ఎస్‌సి కాలనీలు అంధకారంలో ఉన్నాయి. మంగళవారం ఉదయం నుండి రాత్రి వరకు కరెంటు సరఫరా లేకపోవటంతో నివాశితులు అల్లాడుతున్నారు. ఫోన్‌చేసినా సిబ్బంది స్పందన లేదని గ్రామస్థులు ఆవేదన చెందుతున్నారు. అలాగే గ్రామంలోని మోడల్‌కాలనీ వాసులు మంచినీరు లేక అల్లాడుతున్నారని, వాటర్ ట్యాంకర్ ఉన్నప్పటికి నీటిని సక్రమంగా సరఫరా చెయ్యటంలేదని, గ్రామానికి సర్పంచ్ లేకపోవటం వలన, పంచాయితీ అధికారులు జవాబుదారిగా వ్యవహరించకపోవటం వలన సమస్యలు పెరిగిపోతున్నాయని ప్రజలు వాపోతున్నారు.

# వైఎస్సార్సీ దుకాణం బంద్

## 'సజ్జల' పిచ్చి ప్రేలాపనలు మానుకోవాలి

## ప్రజల మద్దతుతో 'కూటమి' అధికారంలోకి రాబోతోంది

## టిడిపి సీనియర్ నేత దేవినేని ఉమా



**అమరావతి, మే 28:** రాష్ట్రంలో వైఎస్సార్సీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి జూన్ 5న నిర్వహించాల్సిన మీడియా సమావేశాన్ని ఇవాళే పెట్టి బోరున విలపిస్తున్నారని టిడిపి సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతోమాట్లాడారు.. సిఎస్ భూదందాను సాక్ష్యాధారాలతో సహా బయటపెట్టామని, మేం తప్పుడు ఆరోపణలు చేస్తున్నామని 'సజ్జల' పేర్కొనటం సిగ్గుచేటని అన్నారు. వైఎస్సార్సీ నేతల్లా అబద్ధాలు చెప్పాల్సిన అవసరం తమకు లేదన్నారు. మేం ఉన్న వాస్తవాలే ప్రజల్లో చెబుతున్నామని తెలిపారు. 15 రోజులుగా మాచర్లలో ఏం జరుగుతుందని 'సజ్జల' అంటున్నారని ఐదేళ్లుగా మాచర్లలో ఏం జరిగింది? రెండు లక్షలు కూడ లేని వైఎస్సార్సీ ఎమ్మెల్యే 'పిన్నెల్లి' రెండు వేల కోట్లు ఎలా సంపాదించారని ప్రశ్నించారు.. మాచర్లలో స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి కార్యకర్తల్ని నామినేషన్ కూడా వేయకుండా దాడులు చేసింది ఎవరు? అని ప్రశ్నించారు.. మా పార్టీ నేతలు బుద్దా వెంకన్న, బొండా ఉమా, లాయర్ కిశోర్‌పై మాచర్లలో పట్టపగలే వైఎస్సార్సీ మనుషులు దాడి చేశారన్నారు. ఈవీఎంను ఎందుకు ధ్వంసం చేశావని 'సజ్జల' 'పిన్నెల్లి'ని అడగకుండా ఆ వీడియో ఎలా బయటకు వచ్చింది ఈసీని ప్రశ్నించటం సిగ్గుచేటన్నారు. వైఎస్సార్సీ నేతలు దౌర్జన్యాలు చేసిన చోట నాడే మేం రీపోలింగ్ అడిగామని, కానీ మేం రీపోలింగ్ అడగలేదని 'సజ్జల' మాట్లాడటం దివాలాకోరుతనం అని అన్నారు. అసత్య ప్రచారాలతో సోషల్ మీడియాను భ్రష్టు పట్టించింది 'సజ్జల' కుమారుడు భార్గవ్‌రెడ్డి కాదా? అని ప్రశ్నించారు.. సిఎస్‌గా జవహర్‌రెడ్డి ఉంటే కౌంటింగ్ సజావుగా జరగదని అన్నారు. వెంటనే ఆయన్ని విధుల నుంచి తప్పించాలని కోరారు.. మరోనాలుగు రోజులోన జగన్ ప్రమాణస్వీకారం అంటూ 'సజ్జల' పగటి కలలు కంటున్నారని అనానసరు. వైఎస్సార్సీ ఎన్ని కుట్రలు చేసినా , అన్ని వర్గాల ప్రజల మద్దతుతో 'కూటమి' అధికారంలోకి రాబోతోందని అన్నారు. వైఎస్సార్సీ నేతలు అధికారులు, ఈసీని బెదిరిస్తున్నారని, వారి బెదిరింపులకు భయపడే పరిస్థితి లేదన్నారు. 'పిన్నెల్లి' మంచివ్యక్తి అయితే, గుండ్లపాడులో మా కార్యకర్త తోట చంద్రయ్య పీక కోసింది ఎవరు? అని ప్రశ్నించారు.. స్థానిక ఎన్నికల్లో టిడిపి కార్యకర్తలు నామినేషన్ వేయకుండా దాడులు, దౌర్జన్యాలకు పాల్పడింది ఎవరు? అని నిలదీశారు.. మాచర్లలో ఒక్కో గ్రానైట్ లారీకి రూ.7వేలు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. వైఎస్సార్సీ పాలనలో వ్యవస్థలు ఎలా భ్రష్టు పట్టాయన్న దానికి మాచర్ల ఉదాహరణ అని పేర్కొన్నారు. వైఎస్సార్సీ నేతల అరాచకాలన్నింటికీ సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికే వైఎస్సార్సీ నేతలు విదేశాలకు పారిపోతున్నారని అన్నారు. పెద్దిరెడ్డి యంత్రాలు సైతం విదేశాలకు తరలించేశారన్నారు. మీరు ఏ కలుగులో దాక్కున్నా బయటికి లాక్కొస్తామని, మీరు చేసిన అరాచకాలన్నిటికీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

వైఎస్సార్సీ దుకాణం బంద్ అయ్యిందని, ఐదేళ్ల అరాచకాలు, దౌర్జన్యాలను లెక్కపెట్టి మండుటెండను సైతం లెక్కచేయకుండా ప్రజలు 'కూటమి'కి ఓటు వేసి వైఎస్సార్సీని చెంపదెబ్బ కొట్టారన్నారు. చదువుకున్న యువత 80శాతం మంది 'కూటమి'కి ఓటేశారని తెలిపారు.. ఎస్సీ, ఎస్టీ, బిసీ, మైనార్టీ అన్నివర్గాల ప్రజలు 'కూటమి'కి మద్దతు పలికారని తెలిపారు.. వైఎస్సార్సీ నేతలు ఇకనైనా పిచ్చి ప్రేలాపనలు మానుకోవాలని కోరారు.

వైఎస్సార్సీ అరాచకాలను దేశం మొత్తం చూసిందని, రంగనాయకమ్మపై సోషల్ మీడియాపై పెట్టిన కేసు నుంచి ప్రతి కార్యకర్త , నాయకునిపై పెట్టిన అక్రమ కేసులన్నింటికీ మూల్యం చెల్లించుకోక తప్పదని దేవినేని ఉమా హెచ్చరించారు.

# లెక్క తేల్చడానికి కట్టుదిట్టంగా ఏర్పాట్లు

## ఏలూరు,భీమవరంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం

## 14 అసెంబ్లీ, 2 ఎంపి స్థానాలకు కౌంటింగ్

**ప్రభాతవార్త: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా:** ఓట్ల లెక్కింపునకు రెండు జిల్లాల్లోను ఏర్పాట్లను ముమ్మరం చేసారు. ఏలూరు కలెక్టర్ ప్రశన్న వెంకటేష్, భీమవరం కలెక్టర్ సుమిత్ కుమార్ ఇందుకోసం అవసరమైన శిక్షణ సిబ్బందికి అందించారు.జూన్ 4వ జరిగే కౌంటింగ్‌లో భీమవరంలో విష్ణుకాలేజ్ నందు ఆచంట, పాలకొల్లు, నరసాపురం, తణుకు నియోజకవర్గాల లెక్కింపు ఎస్ ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో భీమవరం, ఉండి, తాడేపల్లిగుడెం నియోజకవర్గాల ఓట్ల లెక్కింపునకు రంగం సిద్ధమైంది.ఉదయం 5 గంటల నుంచి కౌంటింగ్ సిబ్బందికి టేబుల్స్ కేటాయించడం, ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టడం జరుగుతుంది. 7 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కిస్తారు.14 టేబుల్స్ ఏర్పాటు చేశారు.ఓట్ల లెక్కింపు కేంద్రంలోనికి ఏలాంటి సెల్‌ఫోన్‌లు అనుమతించరు.ఏలూరు జిల్లాలో 1000 మంది సిబ్బందితో ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపడతారు.సర్.సిఆర్‌రెడ్డి కళాశాలలో ఇందు కోసం ఏర్పాటు చేశారు.దెందులూరు నియోజక వర్గానికి సంబంధించి స్ట్రాంగ్ రూమ్‌లను జాయింట్ కలెక్టర్ లావణ్యవేణి పరిశీలించారు. ఏలూరు రామచంద్ర ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం ఓట్ల లెక్కింపు సిబ్బందికి శిక్షణ ఇచ్చారు.కలెక్టర్,జాయింట్ కలెక్టర్‌తో పాటు ఎం.సూర్యతేజ,డి.పుష్పమణి పాల్గొన్నారు.14 టేబుల్స్ ఏర్పాటుచేసి ఓట్ల సంఖ్యను బట్టి 16నుండి 21 రౌండ్‌లు కౌంటింగ్ ఉంటుందని అభిప్రాయపడ్డారు. కేంద్ర ఎన్నికల అధికారులు జ్ఞానేష్‌కుమార్,సుఖభీర్‌సింగ్,కేంద్ర ప్రధాన ఎన్నికలు అధికారి రాజీవ్‌కుమార్ వీడియో కాన్ఫిరేన్స్ నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో ఓట్ల లెక్కింపు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్

ఉంగుటూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఖాజావలీ పర్యవేక్షణలో ఓట్ల లెక్కింపునకు చర్యలు చేపట్టారు. ఏలూరు ఎస్‌పి.డి.మేరీ ప్రశాంతి, పశ్చిమ జిల్లా ఎస్‌పి అజిత పోలీస్ అధికారులతోను సిబ్బందితోను ఎన్నికల లెక్కింపునకు సంబంధించి ముందు నుండి గ్రామాల్లోను పట్టణాల్లోను తీసుకోవల్సిన శాంత భద్రతల విషయమై చర్చించారు.

# నరసాపూర్ ఎక్స్‌ప్రెస్ నాలుగు గంటలు ఆలస్యం

## జనరల్ ప్రయాణికుల అగచాట్లు

**ప్రభాతవార్త: నరసాపురం:**నరసాపురం నుండి లింగంపల్లి వెళ్ళే ఎక్స్‌ప్రెస్ ట్రైన్ మంగళవారం 4 గంటల ఆలస్యంగా బయలుదేరింది.రాత్రి 7 గంటలకు వెళ్ళవల్సిన ట్రైన్ 11 గంటలకు వెళుతుందని అధికారులు ప్రకటించారు.ఉదయం 8 గంటలకు రావల్సిన ట్రైన్ మధ్యహ్నం చేరింది.ఇటీవల కాలంలో నరసాపురం ఎక్స్‌ప్రెస్‌కు కూడా లేట్ జబ్బు మొదలైంది.ఇంతవరకు ఈ ట్రైన్‌కు లేట్ అనేది బహుతక్కువ,నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ మాత్రమే ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి ఈ ఆలస్యపు రోగం నరసాపుర్ ఎక్స్‌ప్రెస్‌కు కూడా మొదలైంది.ఇప్పటికే నరసాపురం స్టేషన్ నుండి పలు రైళ్ళు రద్దయ్యాయి. ఉదయం 6.15కు వెళ్ళాల్సిన గుంటూర ఎక్స్‌ప్రెస్ ఈ ఏడాదిలో దాదాపు సగం రోజులు నడవనేలేదు ఇప్పటికి రద్దు ఖాతా నడుస్తునే ఉంది.

ఇక డెమో రైళ్ళు పరిస్థితి మరీ అధ్వానం వేసవి సీజన్‌లో రైళ్ళ దుస్థితి ఇలా వుండడంతో ప్రయాణికులు అగచాట్లు పడుతున్నారు.

# ఉద్యమకారులపై కేసులు ఎత్తివేయాలి

## రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్ డిమాండ్

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారిపై పెట్టిన పోలీస్ కేసులను వెంటనే ఎత్తివేయాలని రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే కెసిఆర్ ప్రభుత్వంలో పెట్టిన అక్రమ కేసులను అమాయక ప్రజలు ఇప్పటికీ స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని కొత్త ప్రభుత్వం వెంటనే ఆకేసులను ఎత్తివేయాలనిడిమాండ్ చేశారు. తెలంగాణ లౌకిక ప్రజాస్వామిక వేదిక ఆధ్వర్యంలో మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సమావేశం నిర్వహించారు. దీనికి జస్టిస్ చంద్రకుమార్ ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగిస్తూ అనుభవజ్ఞులుగా గత ప్రభుత్వాలకు సలహాలు సూచనలు ఇచ్చాం..అలాగే మీకుకూడా ఇస్తున్నాం ఉపయోపకరం అనుకుంటే వాటిని వినియోగించుకోవచ్చు అని సిఎం రేవంత్‌రెడ్డికి సూచించారు. తాను చేసిన ఉద్యమంతోనే తెలంగాణ వచ్చిందని కెసిఆర్ అంటున్నాడి తాను నిజమైన ఉద్యమకారుడైతే ఉద్యమకారులపై కేసులు ఎందుకు ఎత్తివేయలేదని ప్రశ్నించారు. అలాగే ఎక్కడో అడవుల్లో ఉండి పోరాటం చేస్తున్నాం అని అంటున్నారు ..అడవులను వదిలి ప్రజాజీవితంలోకి వచ్చి ప్రజల సమస్యలపై పోరాడాలని ఈసందర్భంగా అన్నలకు పిలుపునిచ్చారు. ఉద్యమ కారుల డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని, అలాగే ఉద్యమకారులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలన్నారు.

# నేటితో ముగియనున్న టెట్ పేపర్-2 పరీక్షలు

## రేపటి నుంచి పేపర్ -1 జూన్ 2 వరకు కొనసాగనున్న పరీక్షలు

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)- 2024 పరీక్షలను ఈ నెల 20 నుంచి ప్రారంభమై 24 వరకు పేపర్-2 పరీక్షలు కొనసాగాయి. రాష్ట్రంలో సోమవారం(మే 27) నల్గొండ- వరంగల్- ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉపఎన్నిక నేపథ్యంలో 25, 26, 27 తేదిల్లో టెట్ పరీక్షలకు విశ్రాంతినిచ్చారు. సోమవారం ఉప ఎన్నిక పోలింగ్ జరిగిన నేపథ్యంలో మంగళవారం తిరిగి టెట్ పరీక్షలు ప్రారంభమ య్యాయి. నేటి (బుధవారం)తో పేపర్-2 పరీక్షలు ముగియనున్నాయి. రేపటి(గురువారం మే30) నుంచి జూన్ 2 వరకు పేపర్-1 పరీక్షలు జరగనున్నాయి. రాష్ట్రంలోని 11 జిల్లా కేంద్రాల్లో టెట్ ఆన్‌లైన్ పరీక్షలను నిర్వహిస్తున్నారు. టెట్-2024కి 2,86,386 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో పేపర్-1కి 99,958 దరఖాస్తులు రాగా.. పేపర్-2కి 1,86,428 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు 48,582 మంది దరఖాస్తు చేసుకున్నారు. మంగళవారం జరిగిన పేపర్-2 పరీక్షకి 83.02 శాతం మంది అభ్యర్థులు హాజరైనట్టు టెట్-2024 కన్వీనర్ రాధారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు.. మధ్యాహ్నం సెషన్‌ని 2 గంటల నుంచి 4.30 గంటల వరకు నిర్వహించారు. మంగళవారం జరిగిన రెండు సెషన్‌లలో పేపర్-2 సోషల్ స్టడీస్ పరీక్షను నిర్వహించారు. ఉదయం సెషన్‌కి 55 కేంద్రాల్లో 14,505 మందిని కేటాయించగా వారిలో 11,988 మంది హాజరయ్యారు. మొదటి సెషన్‌కి 82.65 శాతం మంది హాజరయ్యారు. మధ్యాహ్నం సెషన్ 47 కేంద్రాల్లో నిర్వహించగా.. 13,921 మందిని కేటాయిం చగా.. వారిలో 111,615 మంది పరీక్షలకు హాజరయ్యారు. రెండో సెషన్‌కి 83.40 శాతం మంది హాజరయ్యారు. ఓవరాల్‌గా రెండోరోజు 28,426 మందికిగాను వారిలో 23,603 మంది హాజరు కాగా.. మరో 4823 మంది హాజరు కాలేదు.

# ప్రజాభవన్‌కు బాంబు బెదిరింపు

## ప్రజాభవన్‌సహా పరిసర ప్రాంతాల్లో బాంబ్, డాగ్‌స్క్వాడ్ తనిఖీలు

## ఫోన్‌చేసిన వ్యక్తి కోసం పోలీసుల అన్వేషణ

**హైదరాబాద్ (బేగంపేట) మే 28, ప్రభాతవార్త :** ప్రజాభవన్‌కు మంగళవారం బాంబు బెదిరింపు వచ్చింది. ప్రజాభవన్‌లో బాంబు ఉందంటూ గుర్తుతెలియని అగంతకుడు కంట్రోలురూమ్‌కు ఫోన్‌చేసి చెప్పడంతో పోలీసులు అప్రమత్త మయ్యారు. బాంబ్‌స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లను రంగంలోకి దింపారు. ప్రజాభవన్‌తోపాటు పరిసర ప్రాంతాల్లోనూ తనిఖీలు చేపట్టారు. బాంబు ఆనవాళ్లు ఎక్కడా లభించకపోవడంతో పోలీసులు అగంతకుని కోసం అన్వేషణ సాగిస్తున్నారు. ప్రజాభవన్ ఆవరణలో ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క నివాసం ఉంటున్నారు. ఉపముఖ్యమంత్రి కుటుంబం నివాసం ఉంటున్న ప్రజాభవన్‌లో బాంబు ఉన్నట్లు అజ్ఞాతవ్యక్తి 100కు డయల్‌చేసి చెప్ప డంతో రాష్ట్ర పోలీస్ శాఖ వెంటనే అప్ర మత్తమైంది. ఇంటెలిజెన్స్, సెక్యూరిటీ వింగ్, పోలీసు అధికారులను రంగంలోకి దింపింది. హుటాహుటిన బాంబ్, డాగ్‌స్క్వాడ్ బృందాలు ప్రజాభవన్‌కు చేరుకుని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. పంజాగుట్ట ఎసిపి మనోహర్‌కుమార్ ఘటనాస్థలానికి సిబ్బందితో చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ప్రజాభవన్ ప్రారంభం ప్రధాన ద్వారం నుంచి నివాసం లోపలున్న అన్ని గదు లను, బెడ్రూమ్స్, కిచెన్, డైనింగ్‌హాలు, విజిటర్ హాల్స్, ఉపముఖ్యమంత్రి ఛాంబర్, జిమ్, గార్డెన్, పరిసర ప్రాంతాలను అణువణువునా డాగ్ స్క్వాడ్ బృందం గాలించింది. దీంతోపాటు భట్టి విక్రమార్క కాన్వాయ్, కుటుంబసభ్యులు వాడు తున్న వాహనాలను పోలీసులు నిశితంగా పరిశీ లించారు. ప్రస్తుతం ప్రజాభవన్ పరిసర ప్రాంతాల్లో తనిఖీలు కొన సాగుతున్నయి, బాంబు పెట్టామంటూ ఫోన్ చేసిన వ్యక్తి కోసం పోలీసులు అన్వేషణ సాగిస్తున్నారు. సెల్‌ఫోన్ సిగ్నలింగ్ ఆధారంగా కనిపెట్టే పనిలో నిమ గ్నమయ్యారు. ఫోన్‌చేసిన వ్యక్తి ఆకతాయా, లేక ఉద్దేశ పూర్వ కంగా చేసాడా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రజాభవన్‌లో బాంబు ఉందని ఫోన్ రావడంతో పోలీసులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఈ విషయం ప్రసారమాధ్య మాల్లో చక్కర్లు కొట్టడంతో ఒక్కసారిగా కలకలం రేగింది. అయితే ఫోన్ చేసిన వ్యక్తిని పోలీసులు పట్టుకుంటే అసలు విషయం వెల్లడయ్యే అవకాశం ఉంది.

# ఎన్టీఆర్.. తెలుగుజాతి చిహ్నమంటూ రేవంత్‌రెడ్డి ట్వీట్

## జయంతి సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ట్వీట్

## ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి: ఎక్స్ వేదికగా మెగాస్టార్-చిరంజీవి పోస్ట్

## గొప్ప సంస్కరణవాది: మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు నివాళులు

## పార్టీలకతీతంగా బిజెపి, కాంగ్రెస్ నేతలు, వివిధ ప్రముఖుల నివాళులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 28:** ఎన్టీఆర్ జయంతి సందర్భంగా దేశ వ్యాప్తంగా పలువురు నాయకులు, వివిధ రంగాల ప్రముఖులు ఆయనకు నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ తదితర తెలంగాణ నేతలు కూడా ఆయనను స్మరించుకుంటూ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 'ఎన్టీఆర్.. తెలుగుజాతి చిహ్నం. ఆ మహనీయుడి 101 జయంతి సందర్భంగా ఘన నివాళి' అంటూ సిఎం రేవంత్‌రెడ్డి ట్వీట్ చేశారు. ప్రముఖ చలనచిత్ర నటుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి ఎన్‌టి రామారావు జయంతిని పురస్కరించుకుని వారికి ఘన నివాళులు అ ర్పిస్తున్నాను అంటూ కిషన్‌రెడ్డి ట్వీట్ చేశారు. తన నటనతో దేశ సినీరంగంలో





చెరగని ముద్ర వేసిన ధీశాలి.. ఏ పాత్రలోనైనా అవలీలగా పరకాయ ప్రవేశంచేసి ప్రజలను మెప్పించిన బహుముఖ ప్రజ్ఞాశాలి.. తెలుగుతనానికి తేనియలద్దిన తేజోవిరాళి, విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి నమస్సుమాంజలి అంటూ బండి సంజయ్ ట్వీట్ చేశారు. మెగాస్టార్ చిరంజీవి కూడా ఎన్‌ఆర్‌ను స్మరించుకుంటూ ఎక్స్ వేదికగా స్పెషల్ పోస్ట్ పెట్టారు. ఈ సందర్భంగా చిరు.. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వడం సముచితమని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కొందరి కీర్తి అజరామరం. తరతరాలు శాశ్వతం, భావితరాలకు ఆదర్శం. నందమూరి తారక రామారావును గుర్తు చేసుకుంటూ వారు ప్రజా జీవితంలో చేసిన సేవలకు భారతరత్న పురస్కారం సముచిత గౌరవం అని భావిస్తున్నానని తెలిపారు.

తెలుగువారి ఈ చిరకాల కోరికని కేంద్ర ప్రభుత్వం తప్ప మన్నిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. దివంగత ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మాజీ రాష్ట్రపతి వెంకయ్య నాయుడు నివాళులు అర్పించారు. గొప్ప సంస్కరణ వాది అని రాజకీయాల్లో నవ శకానికి నాంది పలికారని ఆయన పేర్కొన్నారు. ఎన్టీఆర్ అంటే తెలుగు వారి గుండె చప్పుడు అని, పురాణ పాత్రలలో పరకాయ ప్రవేశం చేసి ప్రజలను మెప్పించిన మహానటుడని కొనియాడారు. దేశ రాజకీయ ముఖ చిత్రాన్నే మార్చేశారని, నిరంకుశ రాజకీయాలకు ఎదురొడ్డి నిలిచారని పేర్కొన్నారు.

# పాట్నాలో యూనివర్సిటీ విద్యార్థి హత్య

## ప్రధాన నిందితుడి అరెస్టు



**పాట్నా, మే 28:** దాండియా నృత్యంలో ఎగిసిన వివాదంతో 22 ఏళ్ల పాట్నా యూనివర్సిటీ విద్యార్థి హత్యకు గురయ్యాడు. అయితే పోలీసులు ఈకేసులో ప్రధాన నిందితుడిని అరెస్టుచేసారు. ముసుగులు ధరించిన వ్యక్తులు కొందరు రాడ్లు, కర్రలతో వచ్చి విద్యార్థిని తీవ్రంగా గాయపరిచారు. బిఎన్‌కళాశాలలో వొకేషనల్ ఇంగ్లీష్ మూడో సంవత్సరం చదువుతున్న హర్షజాజ్ సుల్తాన్‌గంజ్ లా కళాశాలకు పరీక్ష నిమిత్తం వచ్చాడు. అదేసమయంలోముసుగులు ధరించి ఆయుధాలు, కర్రలతో వచ్చిన కొందరు ఆతడిపై దాడిచేసారు. తీవ్రంగా గాయపడిన హర్షరాజ్‌ను ఆసుపత్రికి తరలించారు. చికిత్సపొందుతుండగానే విద్యార్థి మృతిచెందాడు. పాట్నా సిటీ ఈస్ట్ ఎస్‌పి భరత్‌సోని మాట్లాడుతూ నిందితులను పట్టుకు నేందుకు ప్రత్యేకబృందాలు ఏర్పాటుచేసామని, ప్రధాననిందితుడిని అరెస్టుచేసామని, ఆతడి పేరు చందన్‌యాదవ్ అని పాట్నా కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్నట్లు తెలిపారు. ఆతడు నేరం అంగీకరించాడని, ఇతర నిందితులను కూడా పట్టుకుంటామన్నారు. గత ఏడాది దసరా సందర్భంగా నిర్వహించిన దాండియా నృత్యంలో ఈ ఘర్షణ జరిగింది. రెండుగ్రూపులమధ్య జరిగిన ఘర్షణతో ఉద్రిక్తతచోటుచేసుకుంది. అప్పటినుంచే హర్షరాజ్‌ను అంతంచేయాలన్న కుట్రలు చేస్తున్నారు. ఐపిసి 302 సెక్షన్‌ప్రకారం హత్యకేసుననమోదు చేసామన్నారు. కాగా దాడిలో నిందితులు పదేపదే హతుడిని తీవ్రంగా కొట్టారు.

# ఎన్నికల్లో నోటాకు పవర్ తీసుకురావాలి




## పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పదవికి వేలం ఆపాలి

## ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** ఎన్నికల్లో నోటాకు పవర్ తీసకురావడంతోపాటు పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పదవికి వేలంను ఆపాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షులు పద్మానాభరెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో "పంచాయతీ ఎన్నికలల్లో నోటా అమలుపై చర్చ "అనేఅంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీచేస్తున్న అభ్యర్థులపై ఇష్టంలేనివాళ్లు నోటాకు ఓటు వేస్తున్నారని దీంతో ఆఓటు ఎందుకూ పనికిరాకుండా పోతుందన్నారు. అందుకే నోటాకు ఎన్నికల సంఘం పవర్ తీసుకురావాలన్నారు.ఇటీవల కాలంలో హర్యానాలో అక్కడి ప్రభుత్వం నోటాకు ప్రాధాన్యత ఇచ్చిందని తెలంగాణలో కూడా స్థానిక సంస్థల ఎన్నికలల్లో నోటాకు అంతే గుర్తింపు తీసుకురావాలన్నారు. అభ్యర్థుల కంటే నోటాకు ఎక్కువ ఓట్లు వస్తే ఆఎన్నికను రద్దుచేసి కొత్త అభ్యర్థులతో మళ్ళీ ఎన్నిక నిర్వహించాలని ఎన్నికల సంఘానికి ,ప్రభుత్వానికి సూచించారు. అలాగే కొన్ని గ్రామాల్లో సర్పంచ్‌లను వేలం ద్వారా పెత్తందారులు కొటున్నారని, అప్పుడు సామాన్యుడు ఓటుహక్కును వినియోగించునే అవకాశాన్ని కోల్పోతాడని కావున అలాంటి వాటిని ఆపాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎన్నికల సంఘం మాజీ కమిషనర్ నాగిరెడ్డి, ఫోరం ఫర్ గుడ్‌గవర్నెన్సీ కార్యదర్శి సోమ శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులు గోపాల్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ భాస్కర్ రెడ్డి, లోక్‌సత్తా ఉద్యమ సంస్థ తెలంగాణ అధ్యక్షులు బండారు రామ్మోహన్‌రావు ,సంస్థ కోశాధికారి శ్రీదేవి, హన్మంతరావు, అబ్దుల్ కరీం ,విద్య, వివిరావ్ తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం రంగారెడ్డి పార్థివదేహం వద్ద టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు, నాగర్‌కర్నూల్ ఎంపి అభ్యర్థి మల్లు రవి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

## రంగారెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించిన మల్లు రవి

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** ప్రముఖ ఇంజినీరు సాగునీటి ప్రాజెక్టు సలహాదారుగా గత ప్రభుత్వంలో పనిచేసిన రంగారెడ్డి పార్థివదేహాన్ని మంగళవారం సందర్శించి టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు, నాగర్‌కర్నూల్ ఎంపి అభ్యర్థి మల్లు రవి నివాళులు అర్పించారు. కొండపూర్‌లోని ఆయన నివాసానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శిచారు.

నాగర్‌కర్నూల్ జిల్లా గన్యావల గ్రామానికి చెందిన రంగారెడ్డి కాలు విరిగి ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతూ సోమవారం మరణించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూ రాలని మల్లు రవి కోరారు. రంగారెడ్డి అంత్యక్రియలు మంగళవారం జూబ్లీ హిల్స్ లోని మహాప్రస్థానంలో జరిగాయి. మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి కూడా రంగారెడ్డి కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

రంగారెడ్డి మృతితో తెలంగాణ సాగు నీటి రంగంలో అనుభవం ఉన్న వ్యక్తిని కోల్పో యిందని వ్యాఖ్యానించారు. ఆయన లేనిలోటు నల్లగొండ, మహబూబ్‌నగర్ రైతాంగంపై పడుతుందని ఆయన అన్నారు.

# ప్రభాకర్‌రావు స్వదేశానికి రాకుండా బిఆర్ఎస్ నేతల బ్రేక్

### మా ప్రభుత్వానికి ఫోన్ ట్యాపింగ్ చేయాల్సిన అవసరం లేదు

### మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నెం శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ నేతలు పోలీసు అధికారి ప్రభాకర్‌రావును స్వదే శానికి రాకుండా అడ్డుకుంటున్నారని ఆయన తెలం గాణకు వచ్చి జరిగిన విషయాన్ని పోలీసులకు చెప్తేనే ఈ కేసుకు పురోగతి వస్తుందని మహ బూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నా రు. మంగళవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ పెట్టుబడులు పెట్టి విదేశాల నుంచి పరికరాలు తెప్పించు కున్నారని సొంత ఎమ్మెల్యేలపై కూడా నిఘా పెట్టినారని ఆయన ఆరోపించారు. ఫోన్‌ట్యాపింగ్‌లో కెసిఆర్ కుటుంబం బాగోతం ఒక్కొక్కటి బయటకు వస్తుందని ఆయన వివరించారు. తెల్లచొక్కాలు వేసుకున్న నాయకులకు ఖాకీ బట్టలు వేసుకున్న పోలీసుల నిబద్ధతకు పరీక్ష అని ఆయన అన్నారు. వేల మంది ఫోన్ ట్యాపింగ్ జరిగింది అని ఆయన అన్నారు. ఎప్పుడు అధికారంలో ఉండాలని ట్యాపింగ్ జరిపారు. డిజిపిని కలిసి కూడా నేను మొదట ఫిర్యాదు చేశాను. మా ప్రభుత్వంకు ఫోన్ ట్యాపింగ్ చేయాల్సిన అవసరంలేదని బిఆర్ఎస్ తన మంత్రులు ఎమ్మెల్యేల ఫోన్లపై కూడా నిఘా వుంచిందని అన్నారు.

**గువ్వల బాలరాజు ప్రోద్బలంతో నా ఫోన్ ట్యాపింగ్ :అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ**

మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రోద్బలంతోనే నా ఫోన్ ట్యాపింగ్ జరిగిం దని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీ కృష్ణ అన్నారు. ఆయనపై చర్యతీసుకోవాలని డిజిపికి డిఐజికి ఫిర్యాదు చేశామనని ఆయన తెలిపారు. పిసిసి అధ్యక్షుడిగా ఉన్న రేవంత్‌రెడ్డి ఫోన్‌ను కూడా ట్యాపింగ్ చేశారనిఅంతే కాదు ఆయన కుటుంబసభ్యుల ఫోన్లపై కూడా నిఘా వుంచారని ఆయన ఆరోపించారు. కెసిఆర్‌కు వ్యతిరేకంగా మాట్లాడిన అందరి ఫోన్లు ట్యాపింగ్ చేశారని అన్నారు. యాంటీ సోషల్ ఎలిమెంట్‌పై వాడాల్సిన ట్యాపింగ్ సోషల్ ఎలిమెంట్‌పై వాడారు అని ఆయన అన్నారు. ఫోన్‌ట్యాపింగ్‌లో 30 మంది పోలీసు అధికారుల పాత్రలో ఉందని ఆయన అన్నారు. వెంటనే విచారణ చేసిదోషులను శిక్షించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరుతా అని ఆయన అన్నారు.

**ప్రత్యేక శాసనసభ నిర్వహించి ట్యాపింగ్‌పై చర్చించాలి: టిపిసిసి ఉపాధ్యక్షుడు నిరంజన్**

ఫోన్‌ట్యాపింగ్ విషయంలో ప్రత్యేక శాసనసభ ఏర్పాటు చేసి చర్చించి చట్టవ్యతిరేకంగా పాలన సాగించిన బాధ్యులను అసెంబ్లీ నుంచి బహిష్కరించాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు నిరంజన్ డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాలన కోసం కాకుండా ఫోన్‌ట్యాపింగ్ మిషన్ తీసుకొచ్చి వ్యక్తిగత ప్రయోజనాల కోసం ప్రముఖ వ్యక్తుల గోప్యతకు భంగం కలిగించారని ఆయన ఆవేదనచెందారు. కెటిఆర్,హరీష్‌రావు సూచనల మేరకు ఫోన్‌ట్యాపింగ్ జరిగిందని మాజీ డిసిపివిచారణలో సంచలన విషయాలు తెలిపారని ఆయన తెలిపారు. ప్రతిపక్షనేతగా ఉన్న ఆనాటి టిపిసిసి రేవంత్‌రెడ్డి,ఆయన కుటుంబ ఫోన్‌లను కూడా ట్యాపింగ్ చేశారని ఆయన ఆరోపించారు.

## కీరవాణి, అందెశ్రీని విమర్శించే స్థాయి ఆర్ఎస్ ప్రవీణ్‌కు లేదు

### పెత్తందారుల చేతిలో ఆయన కీలుబొమ్మ: వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** అంతర్జాతీయ స్థాయిలో గొప్ప సంగీత దర్శకుడు కీరవాణి, సినిమా పాటల రచయిత అందెశ్రీని విమర్శించే స్థాయి నాగర్‌కర్నూల్ ఎంపి అభ్యర్థి బిఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు లేదని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పెత్తందారుల చేతిలో కీలు బొమ్మగా మారినారని ఏనుగు ఎక్కి ప్రగతి భవన్ వైపు పోదామన్న వ్యక్తి ఇప్పుడు కారుఎక్కి దొరలకు వూడిగం చేస్తున్నారని దుయ్య బటారు. స్వేరో అనే సంస్థను పెట్టి దొంగ లను పోషించాడని నాగరాజు విమర్శిం చారు. ఆర్ఎస్ ప్రవీణ్ మోసపూరిత మాటలు నమ్మొద్దని ఆయన అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓట్లు చీల్చడానికి బిఎస్పీలో చేరిండు అని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరోపించారు. దళితులకు న్యాయం జరగాలంటే అది కాంగ్రెస్‌కే సాధ్యం అని అన్నారు.

## మోడీ హయాంలో పెరిగిన దేశ ప్రతిష్ట

### మాజీ మంత్రి ఈటల

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడి హయాంలో భారతదేశ ప్రతిష్ట పెరిగిందని మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం వారణాసిలో ఈటల రాజేందర్ బృందం ఎన్నికల ప్రచారం నిర్వ హించింది. బిజెపిఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే రామారావు పటేల్, చాడా సురేష్‌రెడ్డి, దన్‌పాల్ సూర్యనారాయణ, తిరుపతియాదవ్, గంగాధర్‌గౌడ్‌తో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోనార్పూర్‌లో వారణాసి తెలుగు బ్రాహ్మణ సంఘం ప్రతినిధులతో సమావేశం అయ్యారు. వీరంతా ఎన్నో సంవత్సరాలుగా తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చి స్థిరపడ్డారు. మోడి మమ్మల్ని గెలిపిచేందుకు తెలంగాణాకు వచ్చారు, ఇప్పుడు మా అభ్యర్థన ఒక్కటే మోడికి ఓటు వేయాలన్నారు. మేము మీ అందరికి కలుసుకోవడం అదృష్టంగా ఉందని ఈటల రాజేందర్ వారితో పేర్కొన్నారు. మోడి హయాంలో భారతదేశ ప్రతిష్ట పెరిగిందని, ఆయన ప్రపంచంలోన అత్యంత శక్తివంతమైన నాయకుడిగా ఎదిగారన్నారు. మోడికి సంపూర్ణ మద్దతు తెలుపాలని కోరారు.

## కుంభకోణాలపై బిఆర్ఎస్, కాంగ్రెస్‌లవి దొంగాటలు

### బిజెపి అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ కుంభకోణాలు, నేరాల్లో మరో అతి పెద్దది ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం అని బిజెపి అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ అన్నారు. మంగళవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం దేశానికే మాయని మచ్చ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల కుటుంబం, వారి సన్నిహిత పోలీసు అధికారుల బృందం నడిపించిన ఈ వ్యవహారం దేశాన్ని కుదిపేస్తుందన్నారు. ప్రజాస్వామ్యాన్నే పరిహాస చేసే స్థాయిలో సెల్‌ఫోన్ ట్యాపింగ్‌లు చేయించడం చూస్తుంటే రాష్ట్రాన్ని, దేశం ఎంత ప్రమాదంలో పడు తుందో అర్థమ తోందన్నారు. ఇంటలిజెన్స్ మా జీ చీఫ్ టి.ప్రభా కర్‌రావు, భుజంగరావు, తిరుపతన్న వంటి పోలీసు ఆఫీసర్లతో ట్యాపింగ్ వ్యవహారాన్ని నడిపించి రాజీకయ స్వార్థం కోసం వాడుకుని వ్యక్తిగత స్వేచ్ఛను హరించి, దేశ భద్రతకు విఘాతం కలిగే వ్యవహరించే వారిని శిక్షించా ల్సింది పోయి, కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడే ప్రయత్నం చేస్తోందన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌లు అన్ని అప్పటి ప్రభుత్వ పెద్దల ఆదేశాలతోనే చేయిం చినట్లు ప్రభాకర్‌రావు అంగీకరించినట్లు తెలిసింద న్నారు. బిఆర్ఎస్ హయాంలో జరిగిన కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి, ధరణి కుంభకోణం, ఫోన్ ట్యాపింగ్ వంటి వ్యవహారాల్లో సూత్రదారులను కాపాడుతూ, కాంగ్రెస్ అధికారాన్ని కాపాడుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. నీకు నేను, నాకు నువ్వు అనే రీతిలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దొంగాటలు ఆడుతున్నాయన్నారు. గతంలో డ్రగ్స్, మియాపూర్ భూములు, టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీ కేసుల మాదిరిగానే ఫోన్ ట్యాపింగ్ కేసులు మూసివేసే కుట్ర జరుగుతుందన్నారు. ఫోన్ ట్యాపింగ్ దేశ భద్రతకు ముప్పు కలిగించేలా, అనేక మంది వ్యక్తుల వ్యక్తిగత స్వేచ్ఛను హరించేలా, కొందరి జీతాలను రోడ్డుపడేసేల వ్యవహరించిన కెసిఆర్ అండ్ కో టీమ్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## రాహుల్ ప్రధాని కాగానే చట్టాలు మార్చాలి

### ప్రజానమ్మకం కోల్పోతున్న చట్టాలు

### నయీమ్ దాచిన డబ్బులు ఏమయ్యాయి? : పిసిసి మాజీ అధ్యక్షుడు, మాజీ ఎంపి విహెచ్

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** బ్రిటిషు కాలంలో తెచ్చిన చట్టాలు రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి కాగానే మార్పు చేయాలని పిసిసి మాజీ అధ్యక్షుడు మాజీ ఎంపి వి.హనుమంత రావు అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ జ్యుడీషియల్ రిమాండ్‌ను 14రోజులకు మించి పెంచాలని ఢిల్లీ లిక్కర్ కేసులు పురోగతి లేవని వేగిరతం చేసి నిందితులను శిక్షించాలని ఆయనడిమాండ్ చేశారు. అదేవిధంగా ఫోన్ ట్యాపింగ్ కేసు దోషులను కూడా వెంటనే శిక్షలు పడాలని ఆయన కోరారు. ఇందిరాగాంధీ పంచిన భూములు ఇపుపడు దొండలచేతిలోకి పోయాయని ఆయన ఆవేదన చెందరారు.క్రిమినల్ నయిమ్ దాచిన డబ్బులు ఏమైనాయని ఆయన ప్రశ్నించారు. నయిమ్ డైరీ గల్లంతైందని ఆవేదన చెందరాఉ. చట్టాలు సమూలంగా మార్చితే ఇలాంటి లొసుగులు ఉండవని ప్రజలకు చట్టలపై నమ్మకం పోతుందని విహెచ్ బాష్యం చెప్పారు. నల్సార్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కొత్తగా మూడు చట్టాలు సూచించారని వాటిని స్వాగతిస్తామాని ఆయన అన్నారు. దోషులకు త్వరగా శిక్షపడుతుంది న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. పేద ఇంట్లో ఆడపిల్లలను తీసుకొని వెళ్ళి రేప్ చేసి చంపితే ఇప్పటి వరకు ఆ కుటుంబంకు న్యాయం జరగలేదని అన్నారు. నర్మాదా బచావో రైతులకోసం మేధాపాట్కార్ ఎంతో పోరాటం చేస్తే 23ఏళ్ళకు రైతులకు న్యాయం లభించిందని వి.హనుమంతరావు గుర్తుచేశారు. అందరికి ఉపయోగపడే చట్టాలు తేవడానికి ఎన్నో అడ్డంకులు ఉన్నాయని ఆయన అన్నారు.

## 260 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** నకిలీ పత్తి విత్తనాలను విక్రయించే ముఠా పట్టుపడింది. వారి నుండి 260 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో ఈదులగూడ చౌరస్తా వద్ద వాహనాల తనిఖీలో వీటిని పట్టుకున్నారు. వాటిని పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు నకిలీ పత్తి విత్తనాలుగా తేల్చారు. ఈ నేపథ్యంలో 260 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను ముఠా సభ్యుల నుండి స్వాధీనం చేసుకున్నారు. ప్రకాశం జిల్లా నుండి వాటిని కొనుగోఉ చేసి తీసుకొచ్చినట్లు ముఠ సభ్యులు విచారణలో వెల్లడించారు.

## ఇంజినీరింగ్ సీట్ల భర్తీలో అవకతవకలు జరగనీయొద్దు

### ఉన్నత విద్యామండలి చైర్మన్ లింబాద్రికి బిజెవైఎం అధ్యక్షుడు మహేందర్ వినతిపత్రం



మంగళవారం రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.లింబాద్రికి వినతిపత్రం అందజేస్తున్న రాష్ట్ర బిజెవైఎం అధ్యక్షుడు సేవెళ్ల మహేందర్ తదితరులు

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** ఇంజనీరింగ్ విద్యార్థుల సీట్ల భర్తీ విషయంలో ఎటువంటి అవకతవకలు జరగకుండా చూడాలని, డోనేషన్ల పేరు మీద విద్యార్థుల తల్లిదండ్రులపై అధికార భారం మోపుతూ ఫీజుల దోపిడీకి పాల్పడుతున్న కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బిజెవైఎం అధ్యక్షుడు సేవెళ్ల మహేందర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.లింబాద్రికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలు స్పాట్ అడ్మిషన్ జరిపే విషయంలో, విద్యార్థులు స్లైడింగ్ పద్ధతిలో గ్రూపులు మార్చుకునే విషయంలో పారదర్శకంగా జరిగేటట్లు చూడాలని కోరినట్లు తెలిపారు.

విచ్చలవిడిగా విద్యామీద వ్యాపారం చేస్తున్న టువంటి ఇంజినీరింగ్ కళాశాలలపై కట్టు దిట్టమైన చర్యలు చేపట్టి వాటిని నియంత్రిం చాలన్నారు. దీని ద్వారా పేద విద్యార్థులకు న్యాయం జరిగేటట్లు చూడాలన్నారు. దీంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోబోతున్న టువంటి తెలంగాణ విశ్వవిద్యాలయాల విసిలా నియామకం న్యాయ బద్ధంగా అర్హత కలిగిన వారికి ఇచ్చే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విసిల నియామకంపై సరైన నియమ, నిబంధనలు పాటించకపోతే బిజెవైఎం రాష్ట్ర శాఖ తరుపున అన్ని విశ్వవిద్యాలయాలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్‌యోగి, సంతోష్, సందీప్, చిత్తరంజన్, తరుణ్‌రెడ్డి, ప్రవీణ్, సుధీంద్రశర్మ, అరవింద్, గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

## సురవరం జీవితచరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి

### శాంతా బయోటెక్స్ సంస్థ వ్యవస్థాపకుడు కె.ఐ. వరప్రసాద్‌రెడ్డి



ఉదయవర్లుకు అవార్డును ప్రదానం చేస్తున్న వరప్రసాద్‌రెడ్డి

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 28, ప్రభాతవార్త:** తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని శాంతా బయోటెక్స్ సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ కె.ఐ. వరప్రసాద్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆయన పేరుమీద సాహిత్య అవార్డులను ప్రతి ఏడాది ప్రదానం చేయాలని, ఆయన రచనలు నేటి తరానికి, భవిష్యత్తు తరాలకు తెలియ జేయాలని చెప్పారు. సురవరం ప్రతాపరెడ్డి సాహిత్య వైజయంతి ట్రస్ట్ ఆధ్వర్యంలో సురవరం 128వ జయంతి సందర్భంగా మంగళవారం సాయంత్రం బషీర్‌బాగ్‌లో సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రముఖ పాత్రికేయులు తిరునగరి ఉడయవర్లుకు సురవరం ప్రతాపరెడ్డి సాహిత్య వైజయంతి సాహితీ పురస్కారాన్ని ప్రదానం చేశారు. అనంతరం వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ సురవరం పేరు మీది జర్నలిజంలో నిష్ణతులైన ఒకరికి అవార్డు ప్రదానం చేయడం మంచిదేనని, అలాగే సాహిత్య కారులకు కూడా అవార్డును ప్రదానం చేయాలని, ఇందుకు తనవంతు సహకారం అందిస్తానని ట్రస్ట్‌కు తెలియజేశారు. ఉడయవర్లు సురవరం ప్రతాపరెడ్డి అవార్డుకు అన్ని విధాల అర్హుడని చెప్పారు. సురవరం అన్ని రంగాలలో రాణించిన మహాపురుషుడని, అందరిని ప్రోత్సహించారని, గోల్కొండ పత్రికను విజయవంతంగా నడిపించారని, నాటి రాజుల కాలంలోనే తెలంగాణ గళం విప్పిన మహా యోధుడని, గొప్ప చరిత్రను సృష్టించారని ఆయన కొనియాడారు. ఈ సభకు అధ్యక్షత వహించిన ట్రస్ట్ అధ్యక్షుడు డా.ఏల్లూరి శివారెడ్డి మాట్లాడుతూ ప్రతాపరెడ్డి జర్నలిజంలో ఎవరికి భయపడలేదని, నిర్భయంగా వ్యాసాలు, కథనాలు రాశారని గుర్తు చేశారు. అవార్డు గ్రహీత ఉడయవర్లు మాట్లాడుతూ ప్రతాపరెడ్డి పేరు మీద తనకు అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉంద న్నారు. తెలుగు సాహిత్య లోకంలో సురవరంను మించిన వారు మరొకరు లేరన్నారు. ఈ సభలో టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్‌ఆలీ, ట్రస్ కార్యదర్శి సురవరం పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## సిఎం హామీ మేరకు ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల షెడ్యూల్ జారీ చేయాలి

### ప్రభుత్వానికి టిఎస్ యుటిఎఫ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ మేరకు ఉపాధ్యాయుల బద లీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని టీఎస్ యూటీఎఫ్ డిమాండ్ చేసింది. పార్లమెంట్ ఎన్నికలు, గ్రాడ్యుయేట్ ఉప ఎన్నిక ముగిసినందున ఎన్నిక కమిషన్ అనుమతితో ఎన్నికల ప్రవర్తనా నియమావళికి సడలింపు తీసుకుని ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల ప్రక్రియను ప్రారంభించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి డిమాండ్ చేశారు. ఈ నెల 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు యుఎస్‌పీసీ, జాక్టో ప్రతినిధులతో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం జరిపిన చర్చల్లో ఎన్నికల సంఘం అనుమతి తీసుకొని వంఎటనే షెడ్యూల్ విడుదల చేస్తామన్నారు. కానీ నేటి వరకు ఎన్నికల సంఘానికి ప్రభుత్వం నుంచి లేఖ పంపకపోవడం విచారకరమన్నారు. గత తొమ్మిదేళ్లుగా పదోన్నతులు, ఆరేళ్లుగా బదలీలు లేక ఉపాధ్యాయులకు విద్యార్థులకు తీరని నష్టం జరుగుతుందన్నారు.

ఉపాధ్యాయుల పదోన్న తులకు ఏర్పడిన న్యాయపరమైన ఆటం కాలన్నీ తొలగిపోయినందున గత అక్టోబర్‌లో అర్థాం తరంగా నిలిపివేసిన బదలీలు, పదోన్నతుల ప్రక్రియను విద్యా సంవత్సరం ప్రారంభం కంటే ముందే పునఃప్రారంభించాలని డిమాండ్ చేశారు. గత అక్టోబర్‌లో బదలీ అయిన స్కూల్ అసిస్టెంట్స్ అందరినీ రిలీవ్ చేసి నూతన పాఠశాలలకు పంపించాలని, గిరిజన సంక్షేమ పాఠశాలలు, గురుకులాల్లో ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులను కూడా వేసవి సెలవుల్లోనే పూర్తి చేయాలని జంగయ్య, చావ రవి డిమాండ్ చేశారు.

## సింగరేణిలో రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** గతంలో ఎన్నడూ లేని విధంగా 2023-24 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించింది. 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా నిర్దేశించుకున్న సింగరేణి 70.02 మిలియన్ టన్నుల వార్షిక లక్ష్యాన్ని నమోదు చేసింది. సింగరేణి అధికారవర్గాల సమాచారం ప్రకారం ఇది అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలో 67.13 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించగా, ఆ కాలానికి 2,222 కోట్ల రూపాయల మేర లాభాలను ఆర్జించింది.

## బిసి రిజర్వేషన్లను 42శాతానికి పెంచాలి

### మంత్రి సీతక్కకు ఎంపి ఆర్.కృష్ణయ్య వినతి



మంత్రి సీతక్కకు వినతిపత్రం ఇస్తున్న ఎంపి ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం కులగణన చేసి బిసి రిజర్వేషన్లను 20నుంచి 42శాతానికి పెంచాలని ఆతర్వాతే సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్కను జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లా డుతూ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే యోచనలో ఉన్నట్లు తెలుస్తుందని బిసి రిజర్వేషన్లు పెంచకుండా వాటిని నిర్వహిం చొద్దన్నారు. ఒకవైపు కులగణన చేస్తామని చెప్పి ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. ఒకవైపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ దేశవ్యాప్తంగా బహిరంగ సభల్లో ప్రతిరోజు కులగణన జరుపుతామని, దాని ప్రకారం విద్యా, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు పెంచి బడ్జెట్ కేటాయిస్తామని బిసి ఎజెండా ఎత్తుకుని బిసిల అభిమానం చూరగొంటుంటే ఇక్కడ బిసిలకు అన్యాయం చేయడం తగు న్యాయమా అని ప్రశ్నించారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలల్లో బిసిలకు 45శాతం ప్రాతినిథ్యం కల్పించారని జనరల్ స్థానాల్లో కూడా బిసిలకు జిల్లా పరిషత్ చైర్మన్, ఎంపిపి, చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు ఇస్తుంటే ఇక్కడ రిజర్వేషన్లు పెంచకుండా అన్యాయం చేయడం తగదన్నారు. కావున ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా 42శాతం రిజర్వేషన్లు పెంచిన తర్వాతే ఎన్నికలు జరపాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. మంత్రిని కలిసినవారిలో గుజ్జ కృష్ణ, రాజ్‌కుమార్, నిరంజన్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.7 వేల కోట్లకు చేరిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** సంక్షేమ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాల బకాయిలు రూ.7 వేల కోట్లకు చేరుకు న్నాయి. బకాయిల కోసం ఇప్పటికే కాలేజీ యాజ మాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా తీవ్రఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. విద్యా సంవత్సరం త్వరలో ప్రారంభమవుతున్న నేపథ్యంలో బకాయిలు వసూళ్ల కాలేజీ యామాన్యలు విద్యార్థులు, వారి తల్లిదండ్రులపై వత్తిడి తెస్తున్నాయి. పైచదువుల నిమిత్తం ప్రవేశానికి దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన సర్టిఫికెట్లు ఇచ్చేందుకు కాలేజీ యాజ మాన్యాలు నిరాకరిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. దీంతో పలువురు పేదవిద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారు. ఇంటర్, డిగ్రీ, పీజీ తదితర చదువుల నిమిత్తం ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు రీఇంబర్స్‌మెంట్, ఉపకార వేతనాలను చెల్లిస్తోం ది. బిఆర్ఎస్ ప్రభుత్వ హయం నుండి నాలుగే ళ్లుగా బకాయిలు పేరుకుపోయాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ.5,500 కోట్లతో ఉపకార వేతనాలు కలుపుకొని ఇప్పటి వరకూ మొత్తం 7 వేల కోట్ల రూపా యలకు బకాయిలు చేరుకున్నట్లు సంక్షేమ శాఖల అధికారులు లెక్కకడుతున్నారు.

## మూడోరోజు ఇంటర్ పరీక్షల్లో 27 మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు

### ప్రథమ సంవత్సరంలో 95 శాతం, ద్వితీయ సంవత్సరంలో 94 శాతం హాజరు

### 926 కేంద్రాల్లో కొనసాగుతున్న పరీక్షలు

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగుతున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల్లో మూడో రోజు భారీగా మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. మొదటి, ద్వితీయ సంవత్సరాల పరీక్షల్లో 27 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి.

శుక్రవారం నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీ క్షలు ప్రారం భమైన సంగతి తెలిసిందే. మం గళవారం జరి గిన ఇంటర్ పరీక్షల్లో మొదటి సంవత్సరంలో 18 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాగా.. ద్వితీయ సంవత్సరంలో 9 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదైనట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల కోసం 926 కేంద్రాలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకి 4,26,075 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు .. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలను నిర్వహిస్తున్నారు.

మంగళవారం ఇంటర్ మొదటి సంవత్సరం గణితం పేపర్-1ఎ, బోటనీ పేపర్-1, పొలిటికల్ సైన్స్ పేపర్-1 పరీక్షలు జరుగగా .. పరీక్షలకి 1,89,656 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 1,78,372 మంది హాజరయ్యారు. కరీంనగర్‌లో మూడు, ఖమ్మంలో 12, మెదక్ ఒకటి, నిజామాబాద్ ఒకటి, రంగారెడ్డి జిల్లాలో ఒకటి చొప్పున మొత్తం 18 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి.

ఇంటర్ సెకండియర్ గణితం పేపర్-2ఎ, బోటనీ పేపర్-2, పొలిటికల్ సైన్స్ పేపర్-2 పరీక్షలు జరుగగా .. పరీక్షలకి 68,871 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 64,682 మంది హాజరయ్యారు. మహబూబ్‌నగర్ జిల్లాలో మూడు, కామారెడ్డి జిల్లాలో 4, హైదరాబాద్ జిల్లాలో రెండు మొత్తం 9 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి.

29-5pg10.qxd:29-5pg10.qxd 01/01/01 6:51 AM Page 1





## టి 20 వరల్డ్ కప్‌కు కౌంట్‌డౌన్

### జూన్ 2 నుండి ప్రారంభం

### 20 జట్లు 55 మ్యాచ్‌లు

**ఢిల్లీ:** ప్రపంచంలోని అత్యంత ఖరీదైన టోర్నీలో ఒకటైన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024, సీజను 17 ముగిసింది. దాదాపు రెండు నెలల పాటు ఉర్రూతలూగించిన ఐపీఎల్ చరిత్రలో లేని రికార్డులను నమోదు చేసింది. ఇక మరోసారి ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ అభిమానులను అలరించేందుకు మరో మూడు రోజుల్లో జూన్ 2 నుండి ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 ప్రపంచ కప్ టోర్నీ ప్రారంభమవుతోంది. వీటికి అమెరికా, వెస్టిండీస్ ఆతిథ్య దేశాలుగా ఉన్నాయి. ఈ ఈవెంట్‌లో 20 జట్లు, 55 మ్యాచ్‌లు జరగనున్నాయి. రోజుకు రెండు చొప్పున ఉదయం 5 గంటలు, 6 గంటలకు, రాత్రి 8 గంటలు, 10.30 గంటలు ఇలా భిన్న సమయాల్లో మ్యాచ్‌లు జంగనున్నాయి. టీమిండియా మ్యాచ్‌లు మాత్రం రాత్రి 8 గంటలకు స్టాట్ అవుతాయి. ఈ టోర్నీలో ఆడే 20 జట్లను 4 గ్రూపులుగా విభజించారు. ఈ గ్రూపులోని ప్రతీ జట్టు ఇంకో జట్టుతో ఆడాల్సిందే. అలా ఆడి టాప్ 2లో నిలిచిన 4 గ్రూపుల్లోని జట్లన్నీ కలిపి సూపర్ 8గా మారతాయి. మళ్లీ వాటిని 2 గ్రూపులుగా విడగొట్టి మ్యాచ్‌లు నిర్వహిస్తారు. అక్కడ కూడా టాప్2 సాధించిన ఇరు జట్లలోని 4 టీంలు కిపి సెమీ ఫైనల్స్‌లో పాల్గొంటాయి. ఇక గ్రూప్ ఏలోభారత్, ఐర్లాండ్, కెనడా, పాకిస్థాన్, అమెరికా, గ్రూబ్ బీలో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్,నమీబియా, ఒమన్, స్కాట్లాండ్, గ్రూప్ సీలోఆఫ్ఘనిస్థాన్, న్యూజిలాండ్, పపువా న్యూ గినియా, ఉగాండా, వెస్టిండీస్, గ్రూప్ డీలో బంగ్లాదేశ్, నేపాల్, నెదర్లాండ్స్, దక్షిణాఫ్రికా, శ్రీలంక ఉన్నాయి. తొలిసారి ప్రపంచ కప్‌కు ఆతిథ్యం ఇస్తున్న అమెరికా గడ్డపై 16 మ్యాచ్‌లు నిర్వహిస్తారు.గ్రూప్‌ఏ మ్యాచ్‌లన్నింటినీ అమెరికాలో జరగనుండగా, నాకౌట్ మ్యాచ్‌లు మొత్తం వెస్టిండీస్‌లో జరుగుతున్నాయి.

# ఐపిఎల్, డబ్ల్యూపిఎల్ టైటిల్ టార్గెట్ 113





## రెంటిలోనూ 2 వికెట్ల తేడాయే

## భారత్ కెప్టెన్సీలోని జట్లే విజేతలు

## ఫైనల్ మ్యాచ్‌ల్లో ఇంట్రస్టింగ్ సీన్స్

**ఢిల్లీ:** భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు నేతృత్వంలోని ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ప్రపంచంలోనే అత్యంత కాస్ట్లీ లీగ్స్‌లో ఒకటిగా గుర్తింపు తెచ్చుకుంది. అటువంటి ఈ ఐపీఎల్ లీగ్-2024తో 17 సీజన్లను దిగ్విజయంగా కొనసాగించింది. ఇదే సమయంలో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) మరో ప్రతిష్టాత్మక మైన మహిళా ఇండియన్ ప్రీమియర్ లీగ్స్ (డబ్ల్యూఐపీఎల్)ను కూడా స్టార్ట్ చేసింది. ఈ మహిళా ప్రీమియర్ లీగ్ టోర్నీని 2023 నుండే బిసిసిఐ ప్రారంభించింది. ఈ డబ్ల్యూఐపీఎల్ లీగ్-2024, సీజను 2 ఇటీవలే విజయవంతంగా ముగిశాయి. అయితే ఈ ఏడాది జరిగిన ఈ రెండు ఐపీఎల్, డబ్ల్యూఐపీఎల్ టోర్నీ ఫైనల్స్‌లో వివిధ ప్రధాన అంశాల్లో ఒకేటే నమోదు కావడంతో ఇదెలా సాధ్యమనేది క్రికెట్ అభిమానుల్లో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. ఐపీఎల్-2024, డబ్ల్యూఐపీఎల్-2024 టోర్నీల్లో భారతీయులే కెప్టెన్సీగా వ్యవహరించిన జట్లే విజేతలుగా నిలవడం విశేషం. బిసిసిఐ ఐపీఎల్-2024 టోర్నీ మొత్తం అద్భుత ప్రదర్శనతో ఆద్యాంతం ఉర్రూతలూగించిన కోల్‌కతా నైట్ రైడర్స్ టైటిల్ సాధించిన విజేతగా నిలిచింది. అదే బిసిసిఐ మహిళా ఐపీఎల్-2024 టోర్నీలో ఈ సీజన్ చాంపియన్‌గా రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఉమెన్స్ జట్టు నిలిచింది. ఈ మహిళా ఐపీఎల్ టోర్నీ ఫైనల్స్‌లో ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్ల మధ్య ఉత్కంఠ పోరు కొనసాగింది. ఢిల్లీ జట్టుకు ఆస్ట్రేలియా ప్లేయర్ మెగ్ లానింగ్ కెప్టెన్సీగా, బెంగుళూరు టీమ్‌కు భారత్ స్టార్ ప్లేయర్ స్మృతి మంధాన నాయకత్వం వహించింది. అలాగే ఐపీఎల్ ఫైనల్స్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్‌కు ఆస్ట్రేలియా స్టార్ ప్లేయర్ పాట్ కమిన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్‌ను భారత్ ప్లేయర్ శ్రేయస్ అయ్యర్ నడిపించాడు. ఇక డబ్ల్యూఐపీఎల్‌లో టాస్ గెలిచిన ఢిల్లీ క్యాపిటల్స్, ఐపీఎల్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్లు మొదట బ్యాటింగ్ చేశాయి. మొదట బ్యాటింగ్ చేసిన ఢిల్లీ జట్టు 18.3 ఓవర్లలో ఆల్ ఔట్‌తో 113 పరుగులుతోను, హైదరాబాద్ జట్టు కూడా 113 పరుగులతో ఒకే విధంగా లక్ష్యాన్ని ప్రత్యర్థి జట్లు ముందుంచడం గమనార్హం. అలాగే డబ్ల్యూఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్ నిర్దేశించిన లక్ష్యాన్ని రాయల్స్ ఛాలెంజర్స్ బెంగుళూరు కేవలం 2 వికెట్లు కోల్పోయి 113 పరుగుల లక్ష్యాన్ని ఛేదించగా, సరిగ్గా ఇదే తరహాలో ఇప్పుడు ఐపీఎల్‌లోనూ కోల్‌కతా నైట్ రైడర్స్ కూడా 2 వికెట్లు కోల్పోయి ప్రత్యర్థి సన్ రైజర్స్ హైదరాబాద్ నిర్దేశించిన 113 లక్ష్యాన్ని ఛేదించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఇక ఈ 2024 ఉమెన్స్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఫైనల్స్‌లో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును ఆస్ట్రేలియా ప్లేయర్ సోఫీ ఫెలినెక్స్ దక్కించుకోగా, మెన్స్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఫైనల్స్‌లోనూ ఆస్ట్రేలియా ఆటగాడు మిచే స్టార్క్ ఈ అవార్డును అందుకోవడం ఇవన్నీ అంశాలూ రెండు లీగ్‌ల్లోనూ ఒకే విధంగా ఉంటం యాధ్రాచ్ఛికంగా జరిగిందా లేక కావాలని చేశారనే చర్చ సాగుతోంది.

## టి 20 వరల్డ్ కప్ నుండి విండీస్ స్టార్ ప్లేయర్ ఔట్

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్17వ సీజను ముగిసింది. కోల్‌కతా నైట్ రైడర్స్ ముచ్చటగా మూడోసారి ఛాంపియన్‌గా నిలిచింది. దీంతో క్రికెట్ అభిమానుల అందరి దృష్టి మరో మూడు రోజుల్లో ప్రారంభం కాబోయే ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 వరల్డ్ కప్‌పైనే ఉంది. జూన్ 2 నుండి ఈ మెగా క్రికెట్ టోర్నీ మొదలు కానున్నాయి. ఇందులో మొత్తం 20 జట్లు ప్రపంచ కప్ కోసం పోటీ పడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో వరల్డ్ కప్ టోర్నీ ఆతిథ్య వెస్టిండీస్‌కు కోలుకోలేని దెబ్బ తగిలింది. టీ 20 ప్రపంచ కప్ ప్రారంభానికి ముందే భారీ



షాక్ తగలడం విండీస్ జట్టును డిఫెన్సులో పడేసింది. విండీస్‌కు చెందిన వెటరన్ ఆల్ రౌండర్ జాసన్ హోల్డర్ గాయం కారణంగా టోర్నీకి దూరమయ్యాడు. ఈ మేరకు ఒక పత్రికా ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. జాసన్ హోల్డర స్థానంలో ఒబెడ్ మకోయ్‌ను జట్టులోకి తీసుకుంది. కాగా ప్రపంచ కప్‌లో వెస్టిండీస్ గ్రూప్ సి లో ఉంది. దీంతో పాటు, న్యూజిలాండ్, ఆఫ్ఘనిస్థాన్, పపువా న్యూ గినియా, ఉగాండా జట్లు కూడా ఈ గ్రూప్‌లోనే ఉన్నాయి. జూన్ 2న పపువా న్యూ గినియాతో విండీస్ తన తొలి మ్యాచ్ ఆడనుంది.

ఆట



## దక్షిణాఫ్రికాను ఊడ్చేసిన వెస్టిండీస్

### జన్సన్ ఛార్లెస్ ఊచకోత

**ఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో స్వదేశంలో జరిగిన టీ 20 సిరీస్‌ను వెస్టిండీస్ క్వీన్ స్వీప్ చేసింది. వెస్టిండీస్‌లో జరిగిన ఈ మూడు మ్యాచ్‌ల సిరీస్ ఆఖరి మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు 8 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాను చిత్తుగా ఓడించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 163 పరుగులు చేయగా, వెస్టిండీస్ జట్టు 13.5 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఓపెనర్ జాన్సన్ ఛార్లెస్ 26 బంతు 69 పరుగులు, 9 ఫోర్లు, 5 సిక్స్‌లతో మెరుపు ఇన్నింగ్స్ ఆడి విండీస్‌ను విజయ తీరాల వైపు నడిపించాడు. కెప్టెన్ బ్రాండన్ కింగ్ 28 బంతుల్లో 44 పరుగులు, 2 ఫోర్లు, 4 సిక్సులు, కైల్ మేయర్స్ 23 బంతుల్లో 36 పరుగులతో నాటౌట్‌గా 4 సిక్సర్లు చేసి ఆకట్టుకున్నారు. దక్షిణాఫ్రికా ప్లేయర్లలో కోయెట్జీ, పీటర్‌కు తలో వికెట్ దక్కింది. దీనికి ముందు ఒబెద్ మెక్‌కాయ్ (4-0-39-63), షమార్ జోసఫ్ (4-0-26-2) ధాటికి దక్షిణాఫ్రికా బ్యాటింగ్ లైనప్ అల్లాడిపోయింది. దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌లో కెప్టెన్ డస్సెన్ 51 పరుగులు, వియాన్ ముల్డర్ 36 పరుగులతో మాత్రమే రాణించారు. ఈ సిరీస్‌లో తొలి రెండు టీ 20 మ్యాచ్‌లను వెస్టిండీసే గెలిచింది. తొలి మ్యాచ్‌లో 28 పరుగుల తేడాతోను, రెండో టీ 20లో 16 పరుగులతో వెస్టిండీ జయకేతనం ఎగురవేసింది. చరిత్రలో విండీస్ టీ 20 సిరీస్‌లో దక్షిణాఫ్రికాను క్లీన్ స్వీప్ చేయడం ఇదే తొలిసారి కావడం విశేషం.

## నేటి నుండి సింగపూర్ బ్యాడ్మింటన్ సూపర్ టోర్నీలో సింధు



**ఢిల్లీ:** బ్యాడ్మింటన్ సూపర్ టోర్నీ టైటిల్ కోసం రెండేళ్లుగా ఎదురు చూస్తున్న డబుల్ ఒలింపియన్ పివీ సింధు తనకు అచ్చొచ్చిన సింగపూర్ ఓపెన్‌లో మరోసారి అదృష్టాన్ని పరీక్షించుకోనుంది. పారిస్ ఒలింపిక్స్‌కు ముందు సి:ఉకు ఈ టోర్నీ చాలా కీలకం. కొలి రౌండ్‌లో భాగంగా బుధవారం ఆమె డానిష్ షట్లర్ లినెతో పోటీ పడనుంది. మహిళల విభాగంలో సింధుతో పాటు, ఆకర్షి కశ్యప్, డబుల్స్‌లో అశ్విని-తనీషా బరిలో ఉన్నారు. పురుషుల సింగిల్స్ విభాగంలో లక్ష్యసేన్, ప్రణయ్, కిడాంబి శ్రీకాంత్ సత్తా చాటాలని భావిస్తున్నారు. పురుషుల డబుల్స్‌లో స్టార్ షట్లర్లు సాత్విక్-చిరాగ్ స్వల్ప విరామం తర్వాత మళ్లీ కోర్టులోకి అడుగుపెట్టనున్నారు. ఇటీవలే థాయ్‌లాండ్ ఓపెన్ గెలిచి తిరిగి ప్రపంచ నంబర్ వన్ స్థానం దక్కించుకున్న భారత ద్వయం ఇక్కడా మెరిసేందుకు సిద్ధమయ్యారు. విశ్వ క్రీడలకు సన్నద్ధమవుతున్న భారత్ షట్లర్లకు సింగపూర్ ఓపెన్ మంచి సన్నాహకంగా మారనుంది.

# పాన్, ఆధార్ అనుసంధానం..31 లాస్ట్‌డేట్

**న్యూఢిల్లీ, మే 28:** పాన్ కార్డు ఉన్న ప్రతి వ్యక్తీ ఆదాయపుపన్ను చట్టం-1961 ప్రకారం ఆధార్‌తో అనుసంధానం చేయాలి. ఇప్పటికే దీనికి సంబంధించిన గడువు ముగిసింది. చేయని వారి పాన్ ఇప్పటికే నిరుపయోగంగా మారి ఉంటుంది. అలాంటి వారు రూ.1000 అపరాధ రుసుముతో అనుసంధానం పూర్తి చేసుకోవచ్చు. దీన్ని 2024 మే 31లోపు పూర్తి చేయాలని తాజాగా ఆదాయ పన్ను విభాగం పన్ను చెల్లింపు దారులను అప్రమత్తం చేసింది. లేనిపక్షంలో 2024 మార్చి 31కి ముందు చేసిన లావాదేవీలపై అధిక రేటు వద్ద పన్ను కోత/పన్ను చెల్లింపులు ఉంటాయని స్పష్టంచేసింది. టిడిఎస్, టిసిఎస్ చెల్లింపులు ఎగవేసినట్లుగా కొంతమంది పన్ను చెల్లింపుదారులు నోటీసులు అందుకున్నారని గుర్తుచేసింది. దీనికి పాన్ నిరుపయోగంగా మారడమే కారణమని తెలిపింది. అధిక రేటు వద్ద పన్ను కోత, చెల్లింపు చేయకపోవడం వల్ల నోటీసులు అందాయని స్పష్టం చేసింది. అలాంటి వారందరికీ మే 31 వరకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపింది. ఆ లోపు పాన్ యాక్టివేట్ అయినవారిపై ఎలాంటి అదనపు భారం ఉండదని వెల్లడించింది. ఆధారంతో పాన్ అనుసంధానం చేసుకోవాలని సిబిడిటి ఎప్పటి నుంచో చెబుతోంది. దీంతో చాలా మంది ఇప్పటికే ఈ ప్రక్రియను పూర్తి చేశారు. కొందరికి తాము అనుసంధానం చేసింది లేనిదీ గుర్తు లేదు. ఒకవేళ ఆ సందేహం ఉంటే ఆదాయపు పన్ను శాఖ వెబ్‌సైట్‌లోకి వెళ్లి తనిఖీ చేసుకోవచ్చు. ఇన్‌కమ్ టాక్స్ వెబ్‌సైట్‌లో 'లింక్ ఆధార్ స్టేటస్'పై క్లిక్ చేసి తెలుసుకోవచ్చు. ఇది వరకు అనుసంధానం చేసి ఉంటే లింక్ అయినట్లు సందేశం కనిపిస్తుంది. లేకుంటే ఫైన్ చెల్లించి ఆధార్-పాన్ అనుసంధానం పూర్తిచేయాలి. ఆదాయపు పన్ను శాఖ వెబ్‌సైట్‌లోకి ఎంటర్ కావాలి. అందులో 'ఈ-పే టాక్స్'పై క్లిక్ చేయాలి. అక్కడ పాన్ నంబర్‌ను రెండు సార్లు ధ్రువీకరించుకోవాలి. దిగువన ఫోన్‌నంబర్ ఎంటర్‌చేయాలి.




తర్వాతి పేజీలో మీ ఫోన్‌కు వచ్చే ఒటిపిని ఎంటర్ చేయాలి. వెరిఫికేషన్ పూర్తయ్యాక మీకు వేర్వేరు పేమెంట్ ఆప్షన్స్ కనిపిస్తాయి. అందులో ఒకటి ఎంచుకోవాలి. తర్వాతి ప్రక్రియలో అసెస్‌మెంట్ ఇయర్‌ను ఎంచుకోవాలి. తర్వాత అదర్ రిసిప్ట్స్ ఎంచుకోవాలి. ఈ ప్రక్రియ పూర్తయ్యాక పేమెంట్ గేట్‌వేకు వెళుతుంది.అక్కడ చెల్లింపు పూర్తిచేయాలి. పేమెంట్ పూర్తయ్యాక సంబంధిత వివరాలను డౌన్‌లోడ్ చేసుకుని పెట్టుకోవాలి. ఈ ప్రక్రియ పూర్తి చేశాక 4-5 రోజుల సమయం పడుతుంది.

## రూ.1,323 కోట్లు కోరుతున్న కళానిధిమారన్

**ముంబై, మే 28:** స్పైస్‌జెట్ సంస్థ నుంచి రూ.1,323 కోట్లు పరిహారం కోరనున్నట్లు ఆ సంస్థ మాజీ ప్రమోటర్ కళానిధి మారన్ తెలిపారు. ఇటీవల మారన్ నుంచి రూ.450 కోట్లు పరిహారం కోరతామని స్పైస్‌జెట్ వెల్లడించిన నేపథ్యంలో మారన్, ఆయన కంపెనీ కెఎఎల్ ఎయిర్‌వేస్ ఈ మేరకు ప్రకటన వెల్లడించారు. స్పైస్‌జెట్‌కు గతంలో ప్రమోటర్‌గా వ్యవహరించిన కళానిధి మారన్ సంస్థలో తన 58.46 శాతం వాటాను ప్రస్తుత ప్రమోటర్ అజయ్‌సింగ్‌కు బదిలీ చేశారు. ఈ ఒప్పందంలో భాగంగా తనకు రావాల్సిన వారంట్స్, షేర్లు జారీ చేయలేదని మారన్ ఆరోపించారు. ఈ వ్యవహారం కోర్టుకెళ్లింది. దీనిపై మధ్యవర్తిత్వ కోర్టు, ఢిల్లీ సింగిల్ బెంచ్ తీర్పులను అనుసరించిన స్పైస్‌జెట్, మారన్, ఆయనకు చెందిన కెఎఎల్ ఎయిర్‌వేస్‌కు రూ.580 కోట్లు అసలు, రూ.150 కోట్లు వడ్డీ చొప్పున రూ.730 కోట్లు చెల్లించింది. స్పైస్‌జెట్, కంపెనీ ప్రస్తుత ప్రమోటరు అజయ్‌సింగ్ మారన్‌కు రూ.580 కోట్లను వడ్డీతో పాటు చెల్లించాలని గతంలో జారీ చేసిన ఆదేశాలను సమర్థించిన ఏకసభ్య ధర్మాసనం ఉత్తర్వులను హైకోర్టు డివిజన్ బెంచ్ మే 17న ఢిల్లీ హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం పక్కనపెట్టింది. దాంతో కళానిధి మారన్, ఆయన సంస్థ కెఎఎల్ ఎయిర్‌వేస్‌కు చెల్లించిన రూ.730 కోట్ల మొత్తం నుంచి రూ.450 కోట్లు రీఫండ్ ఇవ్వాలని కోరనున్నట్లు స్పైస్‌జెట్ తెలిపింది. దాంతో మారన్ ఢిల్లీ హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేయనున్నట్లు తెలిపారు. ఎఫ్‌టిఐ కన్సల్టింగ్ ఎల్ఎల్‌పి నిర్ణయించిన రూ.1323కోట్ల నష్టాన్ని సైతం స్పైస్‌జెట్ నుంచి కోరనున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు ఉత్తర్వులు కూడా తమకుఅనుకూలంగా ఉన్నాయని తెలిపారు.



## హెల్త్ ఇన్సూరెన్స్‌లోకి ఎల్ఐసి..

**న్యూఢిల్లీ, మే 28:** జీవిత బీమాలో అగ్రగామి సంస్థగావెలుగొందుతున్న ఎల్ఐసి, ఆరోగ్య బీమా రంగంలోకి అడుగుపెట్టాలని చూస్తోంది. ఇందులో భాగంగా కొనుగోళ్లపై దృష్టిసారించింది. ఎల్ఐసి నాలుగవ త్రైమాసిక ఫలితాల వెల్లడి సందర్భంగా కంపెనీ చైర్మన్ సిద్ధార్థ్ మొహంతీ ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని పంచుకున్నారు. పార్లమెంటరీ కమిటీ ప్రతిపాదించిన కాంపోజిట్ లైసెన్స్‌ను అనుసరించి రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు తెలిపారు. కొత్త ప్రభుత్వంలో కాంపోజిట్ లైసెన్స్ లభించే అవకాశం ఉందని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్ రంగం పట్ల ఆసక్తిగా ఉన్నట్లు చెప్పారు. అయితే సాధారణ బీమాలో తమకు పెద్దగా అనుభవం లేదని, అందుకే ఇన్ ఆర్గానిక్‌గా ఎదగాలని భావిస్తున్నామన్నారు. ఇందుకోసం ఈ రంగంలో ఉన్న కంపెనీలను కొనుగోలు చేయాలని యోచిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం జీవిత బీమా కంపెనీలకు హెల్త్ ఇన్సూరెన్స్ ప్రయోజనాలను అందించడానికి వీల్లేదు. అయితే ఈ యేడాది ఫిబ్రవరిలో పార్లమెంటరీ కమిటీ కొన్ని కీలక ప్రతిపాదనలు చేసింది. ఇన్సూరెన్స్ ప్రొవైడర్లకు కాంపోజిట్ లైసెన్స్‌ను మంజూరు చేయాలని ప్రభుత్వానికి సూచించింది. దీనివల్ల ఆయా సంస్థలకు ఖర్చులు తగ్గడంతో పాటు ఆయా సంస్థలపై నియంత్రణపరమైన భారాలు తగ్గుతాయని సూచించింది. ఇందుకోసం బీమా చట్టానికి సవరణలు చేయాల్సి ఉంటుంది. అదే జరిగితే బీమా రంగంలోకి ఎల్ఐసి ఎంట్రీ సుగమం అవుతుంది. ఒకవేళ ఎల్ఐసి ఈ సెక్టార్‌లోకి ప్రవేశిస్తే బీమా కవరేజీ విస్తృతి పెరుగుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.




## ఐనాక్స్ విండ్ లోయర్ సర్క్యూట్ ..

**ముంబై, మే 28:** ఐనాక్స్ విండ్ లిమిటెడ్ షేర్లు మంగళవారం భారీగా తగ్గాయి. లోయర్ సర్క్యూట్‌లో లాక్ అయ్యాయి. గత రెండు రోజులు పెరిగిన స్టాక్ మంగళవారం పడిపోయింది. కంపెనీలోని 6.03 కోట్ల షేర్లు లేదా 6శాతం వాటా రెండు ట్రేడ్‌లలో సగటు ధర రూ.150 చొప్పున చేతులు మారాయి. దీంతోనే స్టాక్ పై ప్రెషర్ కనిపించింది. ఐనాక్స్ విండ్ ప్రమోటర్ ఓపెన్ మార్కెట్ కార్యకలాపాల ద్వారా కంపెనీలో 5శాతం వరకు వాటాను అమ్మాలని భావిస్తున్నారు. బిఎస్ఇ డేటా ప్రకారం, ప్రమోటర్ మార్చి 2024 నాటికి హెవీ ఎలక్ట్రికల్ పరికరాల కంపెనీలో 38.43 శాతం వాటాను కలిగి ఉన్నారు. మార్చి 2024 నాటికి అన్ని వాటాదారుల వద్ద ఉన్న కంపెనీ మొత్తం షేర్ల సంఖ్య 32.59 కోట్లు. కానీ కంపెనీ మే 24, 2024న 3:1 నిష్పత్తిలో బోనస్ షేర్లను జారీ చేసింది. దీంతో మొత్తం షేర్ల సంఖ్య 97.78 కోట్లకు చేరుకుంది. ఐనాక్స్ విండ్ షేర్లు 9.99శాతం పడిపోయి ఎస్ఎస్ఇలో ఒక్కొక్కటి రూ.147.75 దిగువ సర్క్యూట్‌కు చేరాయి. గత 12 నెలల్లో ఈ స్టాక్ 340శాతం పెరగ్గా, జనవరి నుంచి 18శాతం పెరిగింది. కంపెనీని ట్రాక్ చేస్తున్న నలుగురు విశ్లేషకులు స్టాక్‌కు కొనుగోలు రేటింగ్‌ను ఇచ్చారు.




## వాణిజ్యం

## అదానీ కంపెనీల్లో పెరిగిన ఎల్ఐసి పెట్టుబడులు..

**ముంబై, మే 28:** బీమా దిగ్గజం ఎల్ఐసి 2023-24 ఆర్థిక సంవత్సరంలో అదానీ గ్రూప్ కంపెనీలలో తన పెట్టుబడుల విలువలో 59శాతం పెరుగుదలను చూసింది. స్టాక్ ఎక్స్ఛేంజ్ డేటా ప్రకారం ఏడు అదానీ గ్రూప్ కంపెనీలలో ఎల్ఐసి పెట్టుబడి విలువ మార్చి 31, 2023 నాటికి రూ.38,471 కోట్లనుంచి మార్చి 31, 2024 నాటికి రూ.61,210 కోట్లకు పెరిగింది. గత సంవత్సరం హిండెన్‌బర్గ్ నివేదిక తర్వాత అదానీ స్టాక్‌లు భారీగా పడిపోయాయి. అయినప్పటికీ అదానీ గ్రూప్‌లో పెట్టుబడి పెట్టాలనే బీమా దిగ్గజం నిర్ణయంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. రాజకీయ ఒత్తిళ్లను ఎదుర్కొంటూ, ఎల్ఐసి వ్యూహాత్మకంగా గ్రూప్‌లోని రెండు ఫ్లాగ్‌షిప్ కంపెనీలైన అదానీ పోర్ట్స్ అండ్ సెజ్, అదానీ ఎంటర్‌ప్రైజెస్‌లకు ఎక్స్‌పోజర్‌ను తగ్గించుకుంది. ఆ పేర్లు ఒకటి 83శాతం మరొకటి 68.4శాతం పెరిగాయి. పెట్టుబడులు తగ్గించినప్పటికీ, ఎల్ఐసి పెట్టుబడులు 2024లో 59శాతం పెరిగాయి. దేశీయ ఇన్వెస్టర్ ఒత్తిడిని ఎదుర్కొన్న సమయంలో విదేశీ ఇన్వెస్టర్లు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోకుండా సమయాన్ని వృథా చేయలేదు. ఖతార్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ, అబుదాబికి చెందిన ఐహెచ్‌సి, ఫ్రెంచ్ దిగ్గజం టోటల్ ఎనర్జీస్ యుఎస్ ఆధారిత జిక్యూజి ఇన్వెస్ట్‌మెంట్ వంటి భారీ సంస్థలు అదానీ స్టాక్‌లలోకి దాదాపు రూ.45వేల కోట్లు కుమ్మరించాయి. అదానీ ఎంటర్‌ప్రైజ్ లిమిటెడ్‌లో ఎల్ఐసి పెట్టుబడి విలువ మార్చి31, 2023 నాటికి రూ.8,495.31 కోట్ల నుంచి యేడాది తర్వాత రూ.14,305.53 కోట్లకు చేరుకుంది. మార్చి 31, 2024 నాటికి అదానీ పోర్ట్స్, సెజ్‌లలో రూ.12,450.09కోట్లనుంచి రూ.22,776.89 కోట్లకు పెరిగింది. అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్‌లో ఎల్ఐసి పెట్టుబడి ఒక సంవత్సరంలో రెట్టింపు కంటే ఎక్కువగా రూ.3.937.62 కోట్లకు పెరిగింది. బీమా సంస్థ అదానీ టోటల్ గ్యాస్ లిమిటెడ్, అంబుజాసిమెంట్స్, ఎసిసిలలో పెట్టుబడులు పెట్టింది.



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 28:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిసాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 220పాయింట్లు క్షీణించి 75,170పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 44 పాయింట్లు నష్టపోయి 22,888 పాయింట్ల వద్ద నిలిచింది. ఏసియన్ పెయింట్స్, విప్రో, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, హిందుస్థాన్‌యూనిలీవర్, బజాజ్ ఫిన్ సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఎల్అండ్‌టి, టైటాన్, సన్‌ఫార్మా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. నెస్లే ఇండియా, బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్, టిసిఎస్, ఐసిఐసిఐ బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్, ఎస్‌బిఐఎన్, యాక్సిస్ బ్యాంకు, ఇన్ఫోసిస్, ఐటిసి, మారుతి సుజుకి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, రిలయన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా మోటార్స్, భారతీఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, పవర్ గ్రిడ్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఎన్ఎస్ఇ నిఫ్టీలో ఏసియన్ పెయింట్స్, ఎస్‌బిఐ లైఫ్, దివీస్ ల్యాబ్స్, గ్రాసియం, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, హీరో మోటోకార్ప్, డాక్టర్ రెడ్డీస్, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్, ఎల్అండ్‌టి లాభాల్లో ముగిసాయి. ఎఫ్ఎంసిజి, హెల్త్ కేర్‌రంగాలు లాభాల్లో ముగిసాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.5శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ ఒకశాతం చొప్పున క్షీణించాయి. క్రితం ముగింపుతోపోలిస్తే మంగళవారం డాలరుతోమారకంలో రూపాయి విలువ స్వల్పంగా పెరిగింది. స్టేనరీ కంపెనీ జనవరి-మార్చి త్రైమాసికం పనితీరును ఉల్లాసంగా నివేదించిన తర్వాత మే 28న డిఒఎం ఎస్ ఇండస్ట్రీస్ షేర్లు 10శాతానికిపైగా పెరిగాయి. మే 28న ఒక్కో షేరుకు రూ.2,035 వద్ద ఆల్-టైమ్ గరిష్టానికి చేరుకున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14